RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక









## స్పేస్ కాంటెస్ట్ వరుసగా 14 వ సారి వరల్డ్ ఛాంపియన్ గా శ్రీ చైతన్య విద్యాసంస్థలు




హైదరాబాద్, మాదాపూర్ :: (నేటి శుభోదయ): లీవ్ ఇన్ హెల్దీ స్పేస్ కాంటెస్టులో మాదాపూర్ శ్రీ చైతన్య ఐ.పీ.ఎల్ బ్రాంచ్ అంతర్జాతీయ మొదటి బహుమతి మరియు రెండో బహుమతి గెలుచుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శిరీష మాట్లాడుతూ.. ఐఐటి, జేఈఈ, నీట్ మాత్రమే కాదు. పోటీ ఏదైనా, పరీక్ష ఏదైనా శ్రీ చైతన్యనే నెంబర్ వన్. అని మరోసారి నిరూపించింది. ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను మరియు ప్రిన్సిపాల్ ను శ్రీ చైతన్య స్కూల్స్ డైరెక్టర్ సీమా, చైతన్య స్కూల్స్ జి.ఎం నాగేంద్ర, ఆల్ ఇండియా అకాడమిక్ కోఆర్డినేటర్ సతీష్, హైదరాబాద్ అకాడమిక్ కోఆర్డినేటర్ సురేష్ ,ఎజి.ఎం శివరామకృష్ణ, ఆర్.ఐ పద్మజ, అకాడమిక్ కోఆర్డినేటర్స్ మురళీకృష్ణ మరియు వెంకట శివ అభినందించారు.

## మున్సిపల్ మాజీ చైర్మన్ నరసింహ గౌడ్ సాక్షిగా అభివృద్ధి పనులు చేస్తాను. లేకపోతే నేను నరసింహ గౌడ్ కుమారుణ్ణి కాను సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్



సదాశివపేట ఫిబ్రవరి 3 నేటి శుభోదయ ప్రతినిధి : ఎనిమిదో వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్ జోరుగా ఇంటింటి ప్రచారం ఎనిమిదో వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూపది ఏళ్లలో జరగని అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోపే చేసి చూపిందని ఎనిమిదో వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్అభ్యర్థి సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్ అన్నారు మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఎనిమిదో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత పది ఏళ్లలో జరగని అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల లోపే చేసి చూపిందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్ ఓటర్లను ప్రజలను కోరారు. ప్రచారంలో భాగంగా 8వ వార్డులో పర్యటిస్తుండగా మహిళలు, యువకులు, భారీ సంఖ్యలో సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్ వెంట ప్రచారంలో పాల్గొన్నారు. 8వ వార్డులో నన్ను గెలిపిస్తే ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు వార్డులో రోడ్లు వేయిస్తాను . ఎన్నికలు ముగిసిన తర్వాత కొత్తగా ఇల్లు కట్టుకునే వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే బాధ్యత మాదని అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో వార్డు ప్రజలు, స్థానికులు గెలిపించాలని సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్ కోరారు. ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించి ఎన్నికలలో గెలిపిస్తే సదాశివపేట మున్సిపల్ పరిధిలోనే ఎనిమిదో వార్డును బాధ్యతగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు యువకులు, పట్టణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల చేతికి 'బీ-ఫామ్'.. ప్రచారానికి 'శ్రీకారం'

### ఏదులాపురం మున్సిపల్ పోరులో 'హస్తం' దూకుడు

### బీ-ఫామ్‌లు అందజేసి, అభ్యర్థులకు దిశానిర్దేశం చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం, ఏదులాపురం, నేటి శుభోదయ ::: ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల సమరంలో కాంగ్రెస్ పార్టీ కీలక ఘట్టాన్ని పూర్తి చేసింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంగళవారం అభ్యర్థుల చేతికి బీ-ఫామ్ లు అందజేశారు. దీంతో మున్సిపల్ కోటపై 'హస్తం' జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రచార పర్వం ఊపందుకుంది.

### గెలుపే లక్ష్యంగా గడప గడపకూ

బీ-ఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు వెంటనే ఎన్నికల అధికారులకు నామినేషన్లు సమర్పించాలని మంత్రి సూచించారు. "అధికారికంగా బీ-ఫామ్‌లు అందాయి. ప్రభుత్వ ప్రజారంజక పాలనను, అమలు చేస్తున్న గ్యారంటీలను వివరించి ఓటర్ల ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు.

### క్లీన్ స్వీపే టార్గెట్

వార్డుల వారీగా కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, ప్రత్యర్థుల వ్యూహాలను చిత్తు చేయాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. ఏదులాపురంలోని అన్ని వార్డుల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంత్రి చేతుల మీదుగా బీ-ఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు రెట్టింపు ఉత్సాహంతో ప్రచార క్షేత్రంలోకి అడుగుపెట్టారు.

## ఎస్సీ స్టడీ సర్కిల్ లో ఉచిత శిక్షణ కు దరఖాస్తులు గడువు పొడిగింపు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉమ్మడి ఖమ్మం(కొత్తగూడెం) జిల్లాలోని డిగ్రీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, దివ్యాంగుల నిరుద్యోగులకు తెలంగాణ షెడ్యూల్డ్ కులాల ఆధ్యాయన కేంద్రం ద్వారా 5 నెలలు పాటు వివిధ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల తో పాటు, ఆర్.ఆర్.బి, బ్యాంకింగ్ మరియు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకొనుటకు 30.01.2026 నుంచి 22.02.2026 వరకు గడువు పొడగించారు. పూర్తి వివరాలకు http://tsstudycircle.co.in/ వెబ్ సైట్ సంప్రదించగలరు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 3 లక్షల వరకు ఉన్నటువంటి వారు ఆన్ లైన్ లో మాత్రమే దరఖాస్తు చేసుకోవలయును. అర్హులైన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ క్యాస్ట్ స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారిచే ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఖమ్మం జిల్లా కేంద్ర లో గల స్టడీ సర్కిల్ లో నిష్ణాతులైన అధ్యాపకులచే తరగతులు నిర్వహించబడుతాయి. శిక్షణ కాలమలో ఉచిత భోజన, వసతితో పాటు కాస్మోటిక్ ఛార్జీలు, మరియు బుక్ ఫండ్ ఇవ్వబడుతుంది. దరఖాస్తులు కేవలం ఆన్ లైన్ లో మాత్రమే స్వీకరించబడతాయి ఈ సదవకాశాన్ని ఖమ్మం జిల్లా అభ్యర్థులు వినియోగించుకోవాలి అని షెడ్యూల్డ్ కులాల అధ్యయన కేంద్రం ఖమ్మం జిల్లా సంచాలకులు డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు తెలిపారు. వివరాలకు 9866726277 7981988667 ను సంప్రదించండి అని తెలిపారు.

## మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన గణపారపు వీరయ్య



ఖమ్మం,ఏదులాపురం, నేటి శుభోదయ ::: 27వ వార్డులో నివాసం ఉంటున్న సీపీఐ సీనియర్ నాయకులు గణపారపు వీరయ్య ఇంటికి మంగళవారం ఉదయం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెళ్లారు. ఈ సందర్భంగా గణపారపు వీరయ్య, మధుతో పాటు మరో 20 మంది సీపీఐ నాయకులకు మంత్రి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ చేరికలకు మరింత ప్రాధాన్యత చేకూరింది.

## జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్‌లో 17 పతకాలతో రికార్డు

### క్రీడాకారుల అద్భుత ప్రదర్శనపై జిల్లా క్రీడా అధికారి, అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్ హర్షం

### కోచ్ సాంబమూర్తి క్రమశిక్షణతో కూడిన శిక్షణే ఈ విజయానికి మూలం

# ఖమ్మం క్రీడాకారుల ఘనత




ఖమ్మం, నేటి శుభోదయ ::: హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం వేదికగా ఈ నెల 1 , 2వ తేదీలలో జరిగిన కుంచెట్టి ఖేలక్షేత్ర ఆల్ ఇండియా ఇంటర్ స్కూల్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌లో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం క్రీడాకారులు 17 పతకాలు సాధించి సరికొత్త రికార్డు సృష్టించారు. ఈ ఘన విజయంపై జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్ స్పందిస్తూ క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఖమ్మం జిల్లా నుండి వెళ్ళిన క్రీడాకారులు జాతీయ స్థాయి వేదికపై అత్యుత్తమ ప్రతిభ కనబరచడం గర్వకారణమని ఆయన అన్నారు. క్రీడాకారులను విజేతలుగా తీర్చిదిద్దడంలో కోచ్ సాంబమూర్తి చూపిస్తున్న నిరంతర కృషి,



అంకితభావం అభినందనీయమని, అసోసియేషన్ తరపున క్రీడాకారులకు ఎల్లప్పుడూ పూర్తి సహకారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం జిల్లా క్రీడా అధికారి టి. సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్టేడియం కోచ్ సాంబమూర్తి శిక్షణలో క్రీడాకారులు జాతీయ స్థాయిలో మెరుస్తున్నారని, ఇదే ఉత్సాహంతో అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు.

### విజేతల వివరాలు

జూనియర్ విభాగంలో బాలుర సింగిల్స్‌లో ఎస్.కె. సాహెల్ ఫజల్, బాలికల సింగిల్స్‌లో బొంతు సాయిశివాణి బంగారు పతకాలు సాధించారు. బాలికల డబుల్స్‌లో జి. సిరి, సాయి శివాని, బాలసాని హార్విక లక్ష్మి, బాలసాని తన్మైశ్రీ బంగారు, వెండి పతకాలు సాధించారు. జూనియర్ బాలుర డబుల్స్: ఎస్.కె. ఫజల్, ఈ. హరి, జి. చార్విక్, ఏ. ఉజ్వల్, కోటగిరి హితేష్, ఈలప్రోలు తరుణ్లు బంగారు, వెండి, కాంస్య పతకాలు గెలుచుకున్నారు. సీనియర్ విభాగం: బాలుర సింగిల్స్‌లో పరిటాల జ్వలిత్ వెండి పతకం, స్థితప్రజ్ఞన్ కాంస్య పతకం సాధించారు. డబుల్స్‌లో పిట్టల మోహిత్ కృష్ణ, పరిటాల జ్వలిత్, ఎం. రణధీర్ రెడ్డి, స్థితప్రజ్ఞాన్ వెండి, కాంస్య పతకాలు సాధించారు. సీనియర్ బాలికల డబుల్స్‌లో గద్దల సిరి, బొంతు సాయి శివాని బంగారు పతకాలు సాధించారు.

సబ్-జూనియర్ విభాగం: ఆనం యశ్వంత్, పి. జాయ్ ఇమ్మానుయేల్ కాంస్య పతకాలు సాధించగా, జూనియర్ బాలికల సింగిల్స్‌లో బాలసాని హార్విక లక్ష్మి కాంస్య పతకం పొందింది.

### అభినందనలు తెలిపిన ప్రముఖులు:

జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కొండా శ్రీధర్, డాక్టర్ కురపాటి ప్రదీప్, బిక్కసాని జస్వంత్, డాక్టర్ జంగాల సునీల్ కుమార్, కోటగిరి ప్రవీణ్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పుట్టా శంకర్, క్రిస్టఫర్ బాబు క్రీడాకారులను అభినందించారు. అసోసియేషన్ సభ్యులు పరిటాల చలపతిరావు, షేక్ మజార్, రెడ్డి సాయి శివ, గద్దల రామారావు, ఆనం రాజేష్, ఇలప్రోలు లాలయ్య, క్రీడాకారుల తల్లిదండ్రులు విజేతలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# అప్పుడు అరాచకం, ఇప్పుడు ఆరాటం

### నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత నాదే

### గత పాలకుల నిర్లక్ష్యంపై మంత్రి పొంగులేటి నిప్పులు

### ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హామీల వర్షం



ఏదులాపురం, నేటి శుభోదయ ::: "అధికారంలో ఉన్న పదేళ్లు నిరుపేదల ఇళ్ల స్థలాల గురించి పట్టించుకోకుండా అరాచకంగా



వ్యవహరించిన వారు, నేడు ఎన్నికలు రాగానే ఓట్ల కోసం ఆరాటపడుతున్నారు" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పార్టీ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 7, 8, 9, 12, 13 వార్డుల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార రోడ్ షోలో ఆయన పాల్గొని విపక్షాల తీరుపై నిప్పులు చెరిగారు. గత పాలకులు పేదల సొంతింటి కలను నిర్లక్ష్యం చేశారని, ఆనాడు అర్హులైన వారికి స్థలాలు ఇవ్వకుండా వంచించారని ఆయన మండిపడ్డారు.

### సొంతింటి కలను నెరవేరుస్తాం

ఈ సందర్భంగా జరిగిన సభల్లో మంత్రి పొంగులేటి ప్రజలకు కీలక భరోసా ఇచ్చారు. ఇళ్ల స్థలాలు ఇచ్చే మంత్రిని కూడా నేనేనని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అర్హులైన ప్రతి నిరుపేదకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, వాటిలో ఇందిరమ్మ ఇళ్లు కూడా కట్టించి ఇచ్చే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, ఏప్రిల్ నుంచి వరుస విడతల్లో ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు నిర్మించి ఇచ్చే వరకు విశ్రమించనని హామీ ఇచ్చారు.

### సంక్షేమ పథకాలతో పేదల చెంతకు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇప్పటికే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం వంటి పథకాలతో పేదలకు అండగా నిలుస్తోందని మంత్రి వివరించారు. ఏదులాపురం మున్సిపాలిటీని ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని, వార్డుల్లో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, డ్రైన్ల పనులను వేసవి లోపే పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. తనను అసెంబ్లీ ఎన్నికల్లో దీవించినట్టే, ఏదులాపురం మున్సిపాలిటీ బరిలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిందిగా కోరారు.

## బిఆర్ఎస్ పై విశ్వాసంతో పార్టీలో చేరికలు -మెతుకు ఆనంద్



నేటి శుభోదయ వికారాబాద్ 03 ఫిబ్రవరి : మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వికారాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం వికారాబాద్ పట్టణంలోని రాజీవ్ గృహకల్ప (20వ వార్డు) ప్రాంతానికి చెందిన కృష్ణ రెడ్డి (కిట్టు), ముజ్జు, పాషా, మిర్బాజ్ ఖాన్, అఫ్రోజ్, నదీమ్, రహీం, రఫీ, సోహైల్, భాను, చరణ్, అఫ్జర్ ఖాన్, ముస్తఫా, జైలాబ్ తదితరులతో కలిసి సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో అధికారికంగా చేరారు.



వీరందరూ వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో పార్టీలో చేరగా, ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ప్రజలకు విశ్వాసం పెరుగుతుండటమే ఈ చేరికలకు కారణమని పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించే దిశగా కొత్తగా చేరిన వారంతా కష్టపడి పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కొత్తగా పార్టీలో చేరిన వారిని అభినందించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని విజయపథంలో నడిపేందుకు నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### టీ ఎస్ యు టి ఎఫ్ పిలుపు.



ఏన్కూర్ ,( నేటి శుభోదయ):: ఈనెల 5 న ఢిల్లీలో నిర్వహించే పార్లమెంట్ మార్చ్ ను జయప్రదం చేయాలని టి.ఎస్ యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి డి.ఎస్.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. టీ.ఎస్ యు. టి.ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మూల పోచారం నందు మండల అధ్యక్షులు బి.రామ్ చంద్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వర రావు మాట్లాడుతూ.... సీనియర్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత (టెట్) నుంచి మినహాయింపు ఇవ్వాలని, సి పి ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని, జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, కాంట్రాక్ట్ తాత్కాలిక ఉపాధ్యాయులకు కనీస వేతనం అమలు చేయాలని, పాఠశాలల విలీనాన్ని నిలిపివేయాలని, ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని,ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 5న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే పార్లమెంట్ మార్చ్ కు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎం. పుల్లయ్య,మండల ఉపాధ్యక్షులు శ్రీదేవి,జర్పుల పుల్లయ్య,కోశాధికారి నరసింహారావు, హెచ్ఎం జి. నాగరాజు, బి.రవి, శ్యామల, సింగ్యా, రమేష్, పి. శ్రీనివాస్, ఎం.చందర్రావు, సుస్మిత, ఉషశ్రీ, వెంకటరమణ, జె. నాగేశ్వరరావు, శ్యాం కుమార్, హర్యానాయక్ తదితరులు పాల్గొన్నారు .

## లంక లక్ష్మీకాంత్ రెడ్డి సేవే లక్ష్యం అభివృద్ధే మార్గం

నేటి శుభోదయ వికారాబాద్ 03 ఫిబ్రవరి : 22వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా లంక లక్ష్మీకాంత్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. తాను ఈ ప్రాంతానికి చెందిన లోకల్ వ్యక్తినని,ఇక్కడే పెరిగినవాడిగా ప్రజల కష్టాలు, అవసరాలు తనకు బాగా తెలుసని ఆయన చెబుతున్నారు. ప్రజలకు న్యాయం జరగాలన్నదే తన ప్రధాన లక్ష్యమని, అదే ఆలోచనతో రాజకీయాల్లోకి వచ్చినట్టు స్పష్టం చేస్తున్నారు. తన తాత పేరుతో ఏర్పాటు చేసిన ట్రస్టు ద్వారా ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తూ వచ్చామని తెలిపారు. ముఖ్యంగా పేదల సంక్షేమం, అవసరమైన వారికి సహాయం చేయడమే తమ కుటుంబానికి ఉన్న సంప్రదాయమని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్ సౌకర్యం, మహాలక్ష్మీ పథకం, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాలపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని అన్నారు. ఈ పథకాలు నిజంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు




ఎంతో ఉపశమనం కలిగిస్తున్నాయని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు సేవ చేయాలంటే లోకల్ -- నాన్ లోకల్ అనే తేడా ఉండదని, సేవ చేయాలనే మనసు, నిజాయితీ ఉంటే చాలని అన్నారు. తనకు పదవి కంటే ప్రజల నమ్మకం ముఖ్యం అని, వార్డు అభివృద్ధే తన బాధ్యతగా భావిస్తున్నట్టు తెలిపారు. 22వ వార్డులో స్మశానవాటిక సమస్య చాలాకాలంగా పెండింగ్‌లో ఉందని, తనకు అవకాశం ఇస్తే ఆ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే తన తొలి ప్రాధాన్యత అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలు గమనించాలని, ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను వినియోగించుకుని తమ జీవితాలను మెరుగుపర్చుకోవాలని కోరారు. సేవే లక్ష్యంగా, అభివృద్ధే దిశగా ముందుకు సాగుతున్నానని,



ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధిస్తాననే నమ్మకాన్ని లంక లక్ష్మీకాంత్ రెడ్డి వ్యక్తం చేశారు.

RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం
ప్రతి క్షణం – ప్రజల కోసం
తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 301, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 04 - ఫిబ్రవరి - 2027 , వెల రూ.5/-

## భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై విపక్షాల ఫైర్




- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై తీవ్ర విమర్శలు
- భారత సార్వభౌమాధికారంపై ప్రశ్నలు లేవనెత్తిన విపక్షాలు
- ట్రంప్ ప్రకటనల వెనుక దాగివున్న అజెండా ఉందని ఆరోపణ
- రైతులు, ఇంధన భద్రతపై ప్రభావం చూపుతుందని ఆందోళన

## వాట్సాప్ కు సుప్రీంకోర్టు సీరియస్ వార్నింగ్




- వ్యక్తిగత గోప్యత విషయంలో ఆటలొద్దు.. రాజ్యాంగాన్ని ఫాలో కావాల్సిందే
- రూల్స్ అమలు చేయకుంటే దేశంలో నుంచి వెళ్లిపోండి
- మెటాకు హెచ్చరికలు జారీ చేసిన అత్యున్నత న్యాయస్థానం

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం.. వ్యవసాయ ఉత్పత్తులపై కేంద్రం క్లారిటీ




- రైతుల ప్రయోజనాల విషయంలో రాజీ లేదన్న కేంద్ర ప్రభుత్వం
- అమెరికా వ్యవసాయ, పాడి ఉత్పత్తులపై సుంకాలు తగ్గించేందుకు ససేమిరా
- వెనెజువెలా చమురు కొనుగోలు చేస్తామన్న కేంద్రం

## హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుంది: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి


- వికసిత్ భారత్ 2047 కోసం పెట్టిన బడ్జెట్ అన్న కిషన్ రెడ్డి
- ఉచిత పథకాల కోసమే బడ్జెట్ అన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం
- ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందన్న కిషన్ రెడ్డి



హైదరాబాద్: హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మిగతా.. 4లో

# ‘ట్రయాంగిల్ డైమండ్’

- హైస్పీడ్‌తో నడిచే రైళ్లు హైదరాబాద్ నుంచి రాకపోకలు
- మహానగర కీర్తికిరీటంలో మరో కలికితురాయిగా ‘ట్రయాంగిల్ డైమండ్’
- సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి ప్రాజెక్టు పూర్తయ్యేందుకు మరో ఏడాది పట్టనుంది
- ఎయిర్‌పోర్టు తరహాలోనే హైస్పీడ్ రైల్వే టెర్మినల్ నిర్మించనున్నట్లు రైల్వే అధికారులు వెల్లడి
- ఈ డైమండ్ ట్రయాంగిల్ కారిడార్‌లు దక్షిణాది రాష్ట్రాల మధ్య మరింత సమన్వయానికి దోహదం



హైదరాబాద్: నేలపై విమానాలు దూసుకెళు_న్నాయా.. అనుకునేంత హైస్పీడ్‌తో నడిచే రైళ్లు హైదరాబాద్‌నుంచి రాకపోకలు సాగించనున్నాయి. వేగం గంటకు సుమారు 350 కి.మీ. ఉండనుంది. మహానగర కీర్తికిరీటంలో మరో కలికితురాయిగా ‘ట్రయాంగిల్ డైమండ్’ వచ్చి చేరనుంది. నగరం నుంచి చెన్నై, బెంగళూర్, పుణెలకు హైస్పీడ్ రైల్ కనెక్టివిటీ అందుబాటులోకి రానుంది. ఈ మూడు కారిడార్‌లను కలిపేవిధంగా దక్షిణ మధ్య రైల్వే భారీ టెర్మినల్‌ను నిర్మించనుంది. రాష్ట్ర ప్రభుత్వం స్థలమిస్తే శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలోగానీ, ఫ్యూచర్ సిటీలోగానీ టెర్మినల్ రూపుదాల్చనుంది. పుణె నుంచి ముంబై వరకు కూడా హైస్పీడ్ కారిడార్ విస్తరించనున్న దృష్ట్యా హైదరాబాద్ నుంచి పుణె మీదుగా ముంబైకి రాకపోకలకు అవకాశం లభించనుంది. ఈ డైమండ్ ట్రయాంగిల్ కారిడార్‌లు దక్షిణాది రాష్ట్రాల మధ్య మరింత సమన్వయానికి దోహదం చేస్తాయి. ఫలితంగా విద్య, వైద్య, పర్యాటక రంగాల్లో అభివృద్ధికి అవకాశం లభిస్తుంది.

ఎయిర్‌పోర్టును తలపించేలా..

ఎయిర్‌పోర్టు తరహాలోనే హైస్పీడ్ రైల్వే టెర్మినల్ నిర్మించనున్నట్లు రైల్వే అధికారులు చెబుతున్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను కూడా విమానాశ్రయం తరహాలోనే పునరాభివృద్ధి చేస్తున్న సంగతి తెలిసిందే. అంతకంటే అత్యాధునిక సాంకేతిక హంగులతో హైస్పీడ్ రైల్ టెర్మినల్ నిర్మించనున్నారు. దీనికోసం ఎన్ని వందల ఎకరాల భూమి అవసరమవుతుందనే అంశంతోపాటు విధివిధానాలపై త్వరలో కసరత్తు చేపట్టే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అంతర్జాతీయ విమానాశ్రయానికి హైస్పీడ్ రైల్వే టెర్మినల్ అందుబాటులో ఉంటే మిగతా.. 4లో

## నరేంద్ర మోదీపై ట్రంప్ ఒత్తిడి ఉంది వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ

- వాణిజ్య ఒప్పందంపై అమెరికాతో రాజీపడ్డారన్న రాహుల్ గాంధీ
- నెలలుగా నిలిచిపోయిన ఒప్పందం అకస్మాత్తుగా ఎలా ఖరారైందని ప్రశ్న






## బాబు ఆటవిక పాలన.. గుంటూరుకు వైఎస్ జగన్

తాడేపల్లి:వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేడు ఫిబ్రవరి 04, బుధవారం గుంటూరులో పర్యటించనున్నారు.

మిగతా.. 4లో


## ‘మీ చిలుక పలుకులు చూసి యువతరం ఛీ కొడుతోంది’



- తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది
- తెలంగాణలో “రిక్రూట్ మెంట్ జీరో”గా మారిపోయింది
- 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ? జాబ్ క్యాలెండర్ కు పాతర

హైదరాబాద్: మరో గ్యారెంటీ నుంచి సీఎం రేవంత్ రెడ్డి నిసిగ్గుగా ముఖం చాటేసిందని, దీనిపై తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందన్నారు బీఆర్ఎస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలిస్తామని మిగతా.. 4లో

## తనపై కేసు పెట్టిన తర్వాత విడదల రజని స్పందన




- చంద్రబాబుకు బుద్ధిని ఇవ్వాలని పూజ చేసేందుకు వెళితే తమపై కేసు పెట్టారన్న రజని
- పత్తిపాటి పుల్లారావు తమపై దాడి చేయించారని ఆరోపణ
- చట్టాలను చంద్రబాబు చేతిలోకి తీసుకున్నారని మండిపాటు మిగతా.. 4లో

# నెయ్యి కల్తీపై ఏపీ కేబినెట్ సీరియస్..

### మంత్రుల ప్రెస్ మీట్...

- శ్రీవారి నెయ్యి కల్తీపై కేబినెట్ సుదీర్ఘ సమీక్ష
- సీబీఐ నివేదికలోని అంశాలపై మూడున్నర గంటల చర్చ
- గత ప్రభుత్వ హయాంలో భారీ అక్రమాలు జరిగాయన్న మంత్రులు
- దోషులపై చర్యలకు ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు నిర్ణయం
- తిరుమల పవిత్రతను కాపాడటమే లక్ష్యమని స్పష్టం చేసిన ప్రభుత్వం




అమరావతి: కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదం తయారీలో నెయ్యి కల్తీ వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర కేబినెట్ తీవ్రంగా స్పందించింది. మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఇతర అజెండా అంశాలను పక్కనపెట్టి, కేవలం ఈ అంశంపైనే సుమారు మూడున్నర గంటల పాటు సుదీర్ఘంగా చర్చించింది. కోట్లాది మంది హిందువుల మనోభావాలతో ముడిపడిన ఈ వ్యవహారంలో దోషులు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని, తిరుమల పవిత్రతను కాపాడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని కేబినెట్ అభిప్రాయపడింది. సీబీఐ సిట్ ఇచ్చిన నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టేందుకు ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని కీలక నిర్ణయం తీసుకుంది. సమావేశం అనంతరం మంత్రులు మిగతా.. 4లో

## శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి .. విచారణ కమిషన్‌కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్



- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ కీలక నిర్ణయం
- సిట్ నివేదిక, ఛార్జ్‌షీట్‌లో తేడాలు ఉన్నట్టు గుర్తింపు
- అసలు వాస్తవాలు తేల్చి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశం

అమరావతి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనపై లోతైన దర్యాప్తు జరిపి, అసలు వాస్తవాలను వెలికితీసేందుకు ప్రత్యేక విచారణ కమిషన్‌ను మిగతా.. 4లో

## లోక్‌సభలో తీవ్ర ఉద్రిక్తత... 8 మంది కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్



- బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు వేటు వేసిన ఇన్చార్జి స్పీకర్
- ఛైర్ వైపు కాగితాలు విసిరి, సభకు అంతరాయం కలిగించారని ఆగ్రహం
- చైనా సరిహద్దు వివాదంపై చర్చకు పట్టుబట్టిన రాహుల్ గాంధీ మిగతా.. 4లో

## భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై విపక్షాల ఫైర్

ఢిల్లీ: భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. దేశ సార్వభౌమాధికారం, ప్రభుత్వ పారదర్శకత, రైతుల ప్రయోజనాలు, ఇంధన భద్రత వంటి అంశాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. భారత ప్రభుత్వం బదులుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటనలు చేయడంపై కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఈ ఒప్పందం వల్ల అమెరికాకే ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని వారు ఆరోపించారు. ఈ ఒప్పందంపై సంతోషించాల్సింది ఏమీ లేదని కాంగ్రెస్ ఎంపీ సుఖ్‌దేవ్ భగత్ అన్నారు. ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడుతూ, "గతంలో 3-4 శాతంగా ఉన్న టారిఫ్‌ను ఇప్పుడు 18 శాతానికి తగ్గించామని సంబరపడటం ఆశ్చర్యంగా ఉంది. మన దేశానికి సంబంధించిన వాణిజ్య ఒప్పందాల గురించి ట్రంప్ చెప్పడమేంటి? మనం ఇంకా సార్వభౌమ దేశం కాదా? ఏ దేశం నుంచి చమురు కొనాలి, ఎవరితో వ్యాపారం చేయాలో అమెరికా నిర్ణయిస్తుందా? ప్రధాని బదులు ట్రంప్ నుంచి ఇలాంటి కీలక సమాచారం రావడం దేశానికి మంచి సంకేతం కాదు" అని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా తన ప్రయోజనాలు లేకుండా ఏ ఒప్పందమూ చేసుకోదని, దీని వెనుక కచ్చితంగా రహస్య ఎజెండా ఉందని సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్ గోపాల్ యాదవ్ ఆరోపించారు. "అమెరికా చాలా తెలివైన వ్యాపారి. ఆయుధాల కొనుగోలు లేదా కొన్ని మార్గాల నుంచి చమురు కొనవద్దనే ఒత్తిడి వంటివి దీని వెనుక ఉండొచ్చు. వారు బహిరంగంగా ఒప్పుకోరు కానీ, కచ్చితంగా ఏదో దాగి ఉంది" అని ఆయన అన్నారు. మరో కాంగ్రెస్ ఎంపీ జేబీ మాథర్ మాట్లాడుతూ, "వాణిజ్య ఒప్పందం అయినా, మరో ప్రకటనైనా అన్నీ ట్రంపే చేస్తున్నారు. భారత్ అమెరికాకు లొంగిపోయిందా? ఈ ఒప్పందం చుట్టూ ఎన్నో అనుమానాలు అలుముకున్నాయి. వ్యవసాయ ఒప్పందాలు, రైతుల హక్కుల సంగతేంటి? రష్యా నుంచి కాకుండా వెనిజులా, అమెరికా నుంచి చమురు కొనాలనే ఒత్తిడి నిజమేనా? వీటన్నింటిపై స్పష్టత రావాలి. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున ప్రభుత్వం సభలో దీనిపై చర్చకు సిద్ధపడాలి" అని డిమాండ్ చేశారు. రష్యాతో భారత్‌కు ఉన్న దీర్ఘకాల సంబంధాలను దెబ్బతీసేలా అమెరికా ఒత్తిడి చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ ఉజ్వల్ రామన్ సింగ్ ఆరోపించారు. తక్కువ ధరకు వస్తున్న రష్యా చమురును కాదని, ఎక్కువ ధరకు వెనిజులా నుంచి కొనాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఫోన్ సంభాషణ తర్వాత సోమవారం ఈ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా భారత వస్తువులపై అమెరికా సుంకాలను 18 శాతానికి తగ్గించగా, అమెరికా ఉత్పత్తులపై భారత్ కొన్ని వాణిజ్య అడ్డంకులను సడలించింది. ఈ ఒప్పందంతో భారత ఎగుమతులకు ప్రోత్సాహం లభిస్తుందని ప్రభుత్వం చెబుతుండగా, దీనిపై పార్లమెంటులో పూర్తి వివరాలతో కూడిన ప్రకటన చేయాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి.

## వాట్సాప్ కు సుప్రీంకోర్టు సీరియస్ వార్నింగ్

ఢిల్లీ: భారత పౌరుల వ్యక్తిగత గోప్యత విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడబోమని దేశ అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. దేశంలో వ్యాపారం చేయాలంటే భారత రాజ్యాంగాన్ని గౌరవించాల్సిందేనని, రాజ్యాంగ విలువలను, నిబంధనలను పాటించి తీరాలని స్పష్టం చేసింది. రాజ్యాంగ నిబంధనలను పాటించకుంటే దేశం విడిచి వెళ్లాల్సిందేనని వాట్సాప్ మాతృసంస్థ మెటాకు సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఈ మేరకు ఈ రోజు జరిగిన విచారణలో వాట్సాప్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వ్యక్తిగత గోప్యత ఉల్లంఘనల విషయంలో వాట్సాప్ తీరుపై అత్యున్నత న్యాయస్థానం ఫైర్ అయింది. వాట్సాప్ యూజర్ల వివరాలను, డేటాను మెటాతో పంచుకునేందుకు వీల్లేదని స్పష్టం చేసింది. డేటా షేరింగ్, మార్కెట్ ఆధిపత్యానికి సంబంధించి గత నెలలో ఎన్సీఎల్టీ ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ వాట్సాప్, మెటా, కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా సహా పలువురు దాఖలు చేసిన అప్పీళ్లపై సుప్రీం విచారణ జరిపింది. ఈ సందర్భంగా వాట్సాప్ పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సీరియస్ వ్యాఖ్యలు చేశారు. 'మీరు మా దేశ పౌరుల గోప్యతతో ఆడుకోలేరు. మా డేటాలో ఒక్క అంకెను కూడా పంచుకోవడానికి మేము అనుమతించబోము' అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అమెరికా సంస్థ మెటాకు తేల్చిచెప్పారు. భారత చట్టాలను పాటించలేకపోతే దేశం వదిలి వెళ్లాలని సూచించారు. డేటా షేరింగ్ ఉండదని హామీ ఇవ్వాలని, లేదంటే ఈ కేసును కొట్టేస్తామని హెచ్చరించారు. చాట్ ట్రెండ్‌ల ఆధారంగా ప్రకటనలతో సహా వినియోగదారు డేటా ప్రవర్తన, వాణిజ్య దోపిడీ వినియోగదారుల హక్కులను ఉల్లంఘిస్తుందని కోర్టు తెలిపింది. వైద్యులతో ప్రైవేట్ చాట్‌ల తర్వాత వినియోగదారులు ఔషధాల కోసం ప్రకటనలను అందుకున్న సందర్భాలను కూడా గుర్తుచేసింది. ఇది డేటా మానిటైజేషన్ పరిధిలోకి వస్తుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం.. వ్యవసాయ ఉత్పత్తులపై కేంద్రం క్లారిటీ

ఢిల్లీ: అమెరికాతో వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో, రైతుల ప్రయోజనం అంశంపై భారత ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. రైతుల ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందం జరిగిందని, అమెరికా ఉత్పత్తులను భారీగా కొనేందుకు భారత్ కట్టుబడి ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ట్రంప్ పోస్టు నేపథ్యంలో విపక్షాల నుంచి విమర్శలు వచ్చాయి. దీంతో కేంద్రం స్పందించింది. అమెరికా మన దేశానికి ఎగుమతి చేసే వ్యవసాయ, పాడి ఉత్పత్తులపై సుంకాలను తగ్గించేందుకు మొదటి నుంచి అంగీకరించడం లేదని స్పష్టం చేసింది. వాణిజ్య ఒప్పందం నేపథ్యంలోనూ అదే విషయాన్ని స్పష్టం చేశామని పేర్కొంది. వెనెజువెలా చమురు కొనుగోలు అంశం పరిశీలనలో ఉందని తెలిపింది. ఆంక్షలు అమల్లో ఉన్నప్పుడు మనం వెనెజువెలా నుంచి చమురు కొనుగోలు చేయలేదని, ఇప్పుడు వాటిని ఎత్తివేశారని పేర్కొన్నారు. చమురు కొనుగోలు చేస్తామన్నారు. అమెరికా నుంచి వచ్చే వ్యవసాయ ఉత్పత్తులు చాలా తక్కువకు వస్తాయి. వాటిపై సుంకాలు తగ్గిస్తే మన దేశంలో రైతులపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇంతకాలం వాణిజ్య చర్చల ప్రతిష్టంభనకు ఇది ప్రధాన కారణం. మన రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి వాణిజ్యం ఒప్పందం కోసం కేంద్రం ఆసక్తి చూపలేదు. ఇప్పుడు వాణిజ్య ఒప్పందం కుదరడంతో వస్తున్న విమర్శలకు కేంద్రం స్పష్టతనిచ్చింది.

## బాబు ఆటవిక పాలన.. గుంటూరుకు వైఎస్ జగన్

తాడేపల్లి:వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేడు ఫిబ్రవరి 04, బుధవారం గుంటూరులో పర్యటించనున్నారు. టీడీపీ గూండాల చేతిలో దాడితో భయభ్రాంతులకు గురైన సీనియర్‌నేత, మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చనున్నారు. టీడీపీ గూండాలు అంబటి నివాసంపై దాడి చేసి.. ఆయన్ని, కుటుంబ సభ్యులను హత్య చేయాలని ప్రయత్నించిన సంగతి తెలిసిందే. గుంటూరులో ఇటీవల రాజకీయ ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. తిరుపతి లడ్డూ ప్రచార నేపథ్యంలో టీడీపీ దుష్ప్రచారానికి దిగడం.. దానిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన అంబటి రాంబాబుపై కర్రలతో దాడికి యత్నం.. ఆ క్రమంలో చోటుచేసుకున్న వాగ్వాదాలు.. చివరకు అంబటి ఇంటిపై టీడీపీ గూండాలు దాడికి ప్రయత్నించడం తెలిసిందే. ఆ సమయంలో అంబటితో వైఎస్ జగన్ మాట్లాడారు కూడా. అయితే.. ఆ తర్వాతే అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. రాత్రిపూట పోలీసులు ఆయన్ని అరెస్ట్ చేయగా.. సీఎంను దుర్భాషలాడారన్న కేసులో మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించడంతో రాజమహేంద్రవరం జైలుకు తరలించారు. అయితే.. ఈ సంఘటనతో చంద్రబాబు ప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. అంబటి, ఆయన కుటుంబ సభ్యులపై జరిగిందని దాడి కాదని.. హత్యాయత్నమేనన్న అభిప్రాయం వ్యక్తమైంది. అదే సమయంలో మరో మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిపైనా పెట్రోల్ బాంబ్ దాడి జరిగింది. ఈ పరిణామాల నేపథ్యంలో బాధిత కుటుంబాలకు పరామర్శించి ధైర్యం చెప్పాలని వైఎస్ జగన్ నిర్ణయించుకున్నారు. బుధవారం అంబటి రాంబాబు నివాసానికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించనున్నారు. దాడి జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి.. కుటుంబ సభ్యుల నుంచి వివరాలు అడిగి తెలుసుకోనున్నారు. అలాగే.. శుక్రవారం జోగి రమేష్ కుటుంబాన్ని కలిసి పరామర్శించనున్నారు. అంబటి, జోగితో పాటు టీడీపీ రౌడీ మూకల చేతుల్లో దాడులకు గురైన పార్టీ నేతలు విడదల రజిని, బొల్లా బ్రహ్మనాయుడులతో వైఎస్ జగన్ ఇప్పటికే ఫోన్‌లో మాట్లాడి.. ధైర్యం చెప్పిన సంగతి తెలిసిందే.

## 'మీ చిలుక పలుకులు చూసి యువతరం ఛీ కొడుతోంది'

హైదరాబాద్: మరో గ్యారెంటీ నుంచి సీఎం రేవంత్ రెడ్డి నిసిగ్గుగా ముఖం చాటేసిందని, దీనిపై తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందన్నారు బీఆర్ఎస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలిస్తామని అడ్డదారిలో గద్దెనెక్కిన రేవంత్.. తీరా అది ఐదేళ్ల హామీ అని, పీసీసీ చీఫ్‌తో సీఎం పలికిస్తున్న చిలుక పలుకులు చూసి యువతరం ఛీ కొడుతోందని ట్వీట్ చేశారు కేటీఆర్. 'తొలి సంవత్సరమే రెండు లక్షల నియామకాలు చేపట్టకపోతే ప్రభుత్వాన్ని దించేయండని ఢిల్లీ నుంచి వచ్చి మరీ చెప్పిపోయిన ప్రియాంక మాట అమలై ఉంటే.. ఈ దగాకోరు సర్కారు కుప్పకూలి ఇప్పటికే ఏడాది పూర్తయ్యేది. కేసీఆర్హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలిచ్చి ఫోటోలకు ఫోజు కొట్టిన సీఎం.. ఆ తరువాత మొత్తానికే చేతులెత్తేయడంతోనే తెలంగాణలో "రిక్రూట్ మెంట్ జీరో"గా మారిపోయింది. అప్పటికే లక్షా 65 వేల ఉద్యోగాలను భర్తీచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై పనిగట్టుకుని రేవంత్ చల్లిన బురద అంతా అబద్ధాలతో అందలం ఎక్కడానికేనని అందరికీ అర్థమైపోయింది. పట్టుమని పదివేల కొత్త ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్లు ఇవ్వని చేతకాని దద్దమ్మ పాలన చూసి నిరుద్యోగులే కాదు, వారి తల్లిదండ్రులు కూడా దుమ్మెత్తి పోస్తున్నారు. జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి, వరుస కుంభకోణాలతో రేవంత్ సర్కారు జేబులు నింపుకుంటున్న తీరును నిత్యం తెలంగాణ సమాజం గమనిస్తూనే ఉంది. రెండు లక్షల ఉద్యోగాల హామీపై నాలుక మడతేసినంత మాత్రాన నాలుగు కోట్ల ప్రజలు ఊరుకుంటారని, ముఖ్యమంత్రి చేసిన మోసాన్ని మరిచిపోతారని అనుకుంటే అది పొరపాటే. తెలంగాణ నిరుద్యోగులను నమ్మించి నయవంచన చేసినందుకు ముఖ్యమంత్రి ముక్కునేలకు రాసి క్షమాపణలు చెప్పినా, పొర్లుదండాలు పెట్టినా క్షమించే ప్రసక్తే లేదు. మేధావుల ముసుగు వేసుకుని మాయమాటలతో మభ్యపెట్టిన గొంతులన్నీ గత రెండేళ్లనుంచి మూగబోయినంత మాత్రాన మీరు చేసిన పాపం ఊరికేపోదు.మెగా డీఎస్సీ పేరిట దగా, నిరుద్యోగ భృతి పేరిట చేసిన ద్రోహానికి గుణపాఠం చెప్పేందుకు ఆదిలాబాద్ నుంచి అశోక్ నగర్ చౌరస్తా వరకూ ప్రతి నిరుద్యోగి సిద్ధంగా ఉన్నాడు. ఇప్పటికే మూడు దఫాలుగా రైతుబంధు ఎగ్గొట్టి 70 లక్షల మంది అన్నదాతల పొట్టకొట్టారు. కేసీఆర్ గారి పాలనలో ఆత్మగౌరవంతో బతికిన రైతన్నను మళ్లీ అప్పులపాలు చేసి తీరని ద్రోహం చేశారు.

కేటీఆర్ : 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ? జాబ్ క్యాలెండర్ కు పాతర

సీఎం సీటుపై కూర్చున్న మరుక్షణంలోనే ప్రతి మహిళకు రూ. 2500 ఇస్తానని చెప్పిన మాటకు రెండేళ్లయినా ఒక్కరికీ దిక్కులేకపోవడంతో ఆడబిడ్డలు కోపంతో రగిలిపోతున్నారు. ఆరు గ్యారెంటీలన్నీ అక్షరాలా గారడీలేనని, 420 హామీలన్నీ నయవంచన మాత్రమేనని తన నిజస్వరూపాన్ని బయటపెట్టిన రేవంత్ సర్కారుకు నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయం. చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ యువత సంఘటిత శక్తిలో ఉన్న బలం ఏంటో, వారు బిగించే పిడికిళ్లు కాంగ్రెస్ పునాదులను ఎలా పెకిలిస్తాయో త్వరలోనే చూస్తాం' అని కేటీఆర్ తెలిపారు.

## తనపై కేసు పెట్టిన తర్వాత విడదల రజని స్పందన

అమరావతి: మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు విడదల రజనిపై పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. కేసు నమోదైన తర్వాత రజని మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తిరుమల లడ్డూలో కల్తీ జరగలేదని... ఆ విషయంలో క్షమాపణ చెప్పాలని వైసీపీ అడుగుతున్నందున చంద్రబాబు హింసను రాజేస్తున్నారని మండిపడ్డారు. అంబటి రాంబాబు, జోగి రమేశ్ పై ఒక ప్లాన్ ప్రకారమే దాడి చేస్తున్నారని విమర్శించారు. అంబటి రాంబాబు ఇంటి మీదకు మళ్లీ వస్తాం... మళ్లీ కొడతామని ఎమ్మెల్యే మాధవి అంటున్నారని రజని మండిపడ్డారు. అసలు మీ పార్టీలో మీ పరిస్థితి ఏమిటో చూసుకోవాలని అన్నారు. అంబటి రాంబాబుకు సినిమా చూపిస్తామని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వార్నింగ్ ఇస్తున్నారని... రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎక్కడకు వెళుతోందని ప్రశ్నించారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలవలేదని సీబీఐ చెప్పిందని తెలిపారు. చంద్రబాబుకు మంచి బుద్ధి ఇవ్వాలని పూజలు చేసేందుకు వెళితే... తనపై, తన అనుచరులపై ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు దాడి చేయించారని రజని ఆరోపించారు. తమపై దాడి చేసి, తమపైనే కేసులు పెట్టించారని దుయ్యబట్టారు. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ... చట్టాలను చంద్రబాబు చేతిలోకి తీసుకున్నారని విమర్శించారు. వైసీపీ నేతల ఇళ్లపై దాడి చేస్తున్నారని... మహిళలపై కూడా దాడులకు తెగబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ మహిళ అయిన తనపై అనేక సార్లు దాడులు చేశారని రజని మండిపడ్డారు. మాజీ మంత్రి అయిన తన పరిస్థితి ఇలా ఉంటే... సామాన్య మహిళల పరిస్థితి ఏమిటని అన్నారు.

## లోక్‌సభలో తీవ్ర ఉద్రిక్తత... 8 మంది కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్

ఢిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో మంగళవారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సభలో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి, నిరసన పేరుతో కాగితాలను చింపి స్పీకర్ ఛైర్ వైపు విసిరారన్న కారణంతో 8 మంది కాంగ్రెస్ ఎంపీలను లోక్‌సభ నుంచి సస్పెండ్ చేశారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు ఈ సస్పెన్షన్ అమల్లో ఉంటుందని స్పీకర్ ప్యానెల్ ఆఫ్ ఛైర్ పర్సన్స్ లో ఒకరైన దిలీప్ సైకియా ప్రకటించారు. సస్పెన్షన్ వేటు పడిన వారిలో అమరీందర్ సింగ్ రాజా వారింగ్, మాణికం ఠాగూర్, గురుజీత్ సింగ్ ఆజులా, హిబి ఈడెన్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రశాంత్ యాదవరావు పడోలే, ఎస్.వెంకటేశన్, డీన్ కురియకోస్ ఉన్నారు. "ప్రతిపక్షాలకు తమ గళం వినిపించే హక్కు ఉంది, కానీ నిరసన పేరుతో సభను పూర్తిగా స్తంభింపజేయడం, ప్రొసీడింగ్స్ జరగకుండా అడ్డుకోవడం పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధం" అని దిలీప్ సైకియా వ్యాఖ్యానించారు. అంతకుముందు, సరిహద్దుల్లో చైనా ఆక్రమణల అంశంపై చర్చించాలంటూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పట్టుబట్టారు. మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే రాసిన పుస్తకానికి సంబంధించిన ఓ మ్యాగజైన్ కథనాన్ని రాహుల్ ప్రస్తావించారు. అయితే, ధృవీకరించని వార్తా కథనాలను సభలో చదవకూడదని సైకియా అభ్యంతరం తెలపడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా రాహుల్ స్పందిస్తూ.. "మాట్లాడటానికి నాకు ఎవరి అనుమతి అవసరం లేదు. నేను ప్రతిపక్ష నాయకుడిని.. నాకు పర్మిషన్ అనే పదం వాడటం సరికాదు" అని మండిపడ్డారు. తూర్పు లడఖ్‌లో ఘర్షణల వల్ల భారత సైనికులు ప్రాణాలు కోల్పోయారని, దీనిపై ప్రధాని స్పందన ఏమిటని రాహుల్ ప్రశ్నించారు. ఈ సమయంలోనే అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం జరిగింది. విపక్ష సభ్యులు వెల్ లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గందరగోళం మధ్యే సస్పెన్షన్ తీర్మానాన్ని ఆమోదించిన అనంతరం సభను మంగళవారానికి వాయిదా వేశారు. టీడీపీ ఎంపీ జి.ఎం. హరీశ్ బాలయోగి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై మాట్లాడేందుకు ప్రయత్నించినప్పటికీ, సభలో నిరసనల హోరు తగ్గకపోవడంతో ప్రసంగం కొనసాగలేదు.

## నరేంద్ర మోదీపై ట్రంప్ ఒత్తిడి ఉంది వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. దేశాన్ని ట్రంప్‌కు తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. వాణిజ్య ఒప్పందం విషయంలో అమెరికాతో రాజీపడ్డారని అన్నారు. ఆయన పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడుతూ, ట్రంప్ ఒత్తిడి కారణంగా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేశారని, అంతా అయ్యాక ఇప్పుడు తన ప్రతిష్ఠ మసకబారుతుందేమోనని మోదీ ఆందోళన చెందుతున్నారని అన్నారు. కొన్ని నెలలుగా నిలిచిపోయిన వాణిజ్య ఒప్పందంపై నిన్న రాత్రి సంతకం చేశారని, అకస్మాత్తుగా ఇది ఎలా ఖరారైందని ఆయన ప్రశ్నించారు. ఆయనపై తీవ్ర ఒత్తిడి ఉండటం వల్లే ఒప్పందం కుదిరిందని అన్నారు. ఎప్ స్టీన్ ఫైల్స్, అమెరికాలో వ్యాపారవేత్త అదానీపై కేసు వంటి వ్యవహారాలు దీనికి కారణమని ఆరోపించారు. ఎప్ స్టీన్ ఫైళ్లలో బయటికి రాని విషయాలు ఇంకా ఎన్నో ఉన్నాయని అన్నారు. రైతుల కష్టాన్ని, దేశాన్ని అమ్మేశారని మండిపడ్డారు. అంతకుముందు భారత ఆర్మీ మాజీ చీఫ్ నరవణే రాసిన ఆత్మకథలోని అంశాలపై లోక్‌సభలో రెండో రోజూ గందరగోళం కొనసాగింది. ప్రభుత్వం తనను సభలో మాట్లాడనివ్వలేదని రాహుల్ ఆరోపించారు. చరిత్రలో మొదటిసారి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేందుకు ఒక ప్రతిపక్ష నేతకు అనుమతి ఇవ్వలేదని మండిపడ్డారు.

## శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి .. విచారణ కమిషన్‌కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

ఈ ఘటనపై లోతైన దర్యాప్తు జరిపి, అసలు వాస్తవాలను వెలికితీసేందుకు ప్రత్యేక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మంగళవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన అమరావతిలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానించారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ సమర్పించిన నివేదిక, కోర్టులో దాఖలు చేసిన ఛార్జ్‌షీట్, ప్రభుత్వానికి అందిన సమాచారం మధ్య తీవ్రమైన తేడాలు ఉన్నట్టు కేబినెట్ గుర్తించింది. సిట్ విచారణలో వెలుగు చూసిన కొన్ని కీలక అంశాలను ఛార్జ్‌షీట్‌లో ఎందుకు చేర్చలేదనే విషయంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ మూడు అంశాల మధ్య ఉన్న వ్యత్యాసాలను పరిశీలించి, అసలు సూత్రధారులను, వాస్తవాలను నిగ్గు తేల్చేందుకే విచారణ కమిషన్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ కమిషన్ ద్వారా తిరుమల లడ్డూ పవిత్రతపై భక్తుల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయడంతో పాటు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. విచారణ కమిషన్ నివేదిక అందిన తర్వాత తదుపరి చర్యలు ఉంటాయని కేబినెట్ తెలిపింది.

## నెయ్యి కల్తీపై ఏపీ కేబినెట్ సీరియస్..

కొలుసు పార్థసారథి, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ మీడియా సమావేశంలో కేబినెట్ చర్చల వివరాలను వెల్లడించారు. ఈ అంశంపై రాజకీయ ప్రయోజనాలు ఆశించడం లేదని, కేవలం భక్తుల మనోభావాలను గౌరవిస్తూ, శ్రీవారి క్షేత్ర పవిత్రతను పునరుద్ధరించడమే తమ లక్ష్యమని మంత్రులు స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహా మంత్రులందరూ ఈ అంశంపై తమ అభిప్రాయాలను నిర్మొహమాటంగా వెల్లడించారని తెలిపారు.

కొలుసు పార్థసారథి ఏమన్నారంటే..

మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ, "కోట్లాది మంది హిందువులు ఆరాధించే ఏడుకొండలవాని సన్నిధిలో జరిగిన ఈ మహాపాపం గురించి సీబీఐ ఇచ్చిన నివేదికపై కేబినెట్ సుదీర్ఘంగా చర్చించింది. హిందువుల మనోభావాలను, తిరుమల పవిత్రతను కాపాడటానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై మంత్రులందరూ అభిప్రాయాలు తెలిపారు. సీబీఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసినప్పటికీ, కోర్టు ఇంకా కాగ్నిజెన్స్ లోకి తీసుకోలేదు. అయితే, గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ తప్పిదాలను సరిదిద్దేందుకు, బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది," అని అన్నారు.

పయ్యావుల కేశవ్ వివరణ..

ఈ వ్యవహారంలోని సాంకేతిక, చట్టపరమైన అంశాలను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు. "సీబీఐ నుంచి ప్రభుత్వానికి 11 పేజీల నివేదిక అందింది. ఇందులో గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఉద్దేశపూర్వక తప్పిదాలను స్పష్టంగా పేర్కొన్నారు. ఎన్‌డీబీ-సీఏఎల్ఎఫ్ ఇచ్చిన ల్యాబ్ రిపోర్ట్ ప్రకారం నెయ్యిలో సోయాబీన్, ఫిష్ ఆయిల్, బీఫ్ టాలో (జంతు కొవ్వు), లార్డ్ వంటివి ఉండే అవకాశం ఉందని (సస్పెక్టెడ్ అడల్టరెంట్స్) తేలింది. ఈ నివేదిక ఆధారంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆనాడు ఆరోపణలు చేశారు" అని కేశవ్ తెలిపారు. "2022లోనే సీఎఫ్‌టీఆర్ఐ రిపోర్టులో కల్తీ జరిగిందని తేలినా, నాటి టీటీడీ అధికారులు, పాలకమండలి ఛైర్మన్ దానిని తొక్కిపెట్టారు. గతంలో చంద్రబాబు హయాంలో నెయ్యి కొనుగోలుకు కఠిన నిబంధనలు పెట్టారు. కానీ, వైసీపీ ప్రభుత్వం వచ్చాక కేవలం ఐదు నెలల్లోనే ఆ నిబంధనలను ఉద్దేశపూర్వకంగా సడలించారు. పాలు సేకరించే సామర్థ్యం లేని సంస్థలకు, టర్నోవర్ తగ్గించి, అనుభవం లేని సంస్థలకు టెండర్లు కట్టబెట్టారు. బోలే బాబా వంటి సంస్థలకు టెండర్ దక్కించుకోవడానికి వైవీ సుబ్బారెడ్డి పీఏ ప్రయత్నించినట్లు కూడా ఆరోపణలున్నాయి. ఫేక్ డాక్యుమెంట్లతో టెండర్లలో పాల్గొన్నా అధికారులు అడ్డుకోలేదు. ఈ తప్పులన్నింటికీ నాటి ఈవో అనిల్ కుమార్ సింఘాల్, ఏఈవో ధర్మారెడ్డి, సీఏవో బాలాజీ బాధ్యులని సీబీఐ నివేదికలో పేర్కొంది. వారిపై చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది," అని పయ్యావుల కేశవ్ వివరించారు.

నాదెండ్ల మనోహర్ స్పందన..

మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, ఈ అంశంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తామని చెప్పారు. "కేబినెట్ సమావేశానికి అడ్వకేట్ జనరల్‌ను కూడా ఆహ్వానించి న్యాయపరమైన సలహాలు తీసుకున్నాం. భక్తుల మనోభావాలతో ఆడుకున్న వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. 2022లో కల్తీ రిపోర్ట్ వచ్చాక, గత ప్రభుత్వం ఒక్కసారి కూడా నెయ్యి శాంపిల్స్‌ను టెస్టుకు పంపలేదు. ఎందుకంటే అందులో అసలు నెయ్యే లేదు. కానీ, మా కూటమి ప్రభుత్వం వచ్చాక 12 నుంచి 15 సార్లు నాణ్యతా పరీక్షలు చేయించాం. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నదే మా ప్రభుత్వ ఉద్దేశం" అని స్పష్టం చేశారు.

మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, వైసీపీ నాయకత్వం హిందూ ధర్మం మూలాలనే దెబ్బతీసే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. "కల్తీ జరిగిందని వైసీపీ నేతలే ఒప్పుకుంటున్నారు. అంటే, శ్రీవారి ప్రసాదంలో కల్తీని సమర్థిస్తున్నారా? అసలు పాలు లేకుండా నెయ్యి ఎలా తయారు చేస్తారు? రూ.250 కోట్ల అవినీతి కోసం కోట్లాది మంది భక్తుల విశ్వాసాలను దెబ్బతీశారు. గతంలో తిరుమలలో ఏడు కొండలకు బదులు రెండే ఉన్నారని వాదించడం, అన్యమత ప్రచారాన్ని ప్రోత్సహించడం, డిక్లరేషన్ ఇవ్వకుండా దర్శనాలు చేయడం వంటి చర్యలతో ఆలయ పవిత్రతను మంటగలిపారు. ఈ బోలే బాబా డైరీని దొడ్డిదారిన తెచ్చిన అలీబాబా ఎవరో, దాని వెనకున్న 40 దొంగలు ఎవరో ప్రజలకు తెలియాలి," అని సత్యకుమార్ యాదవ్ ఘాటుగా విమర్శించారు.

## 'ట్రయాంగిల్ డైమండ్'

హైస్పీడ్ రైల్వే టెర్మినల్ అందుబాటులో ఉంటే ప్రయాణికులకు రెండు రకాల ప్రయాణ సదుపాయాలు సమాంతరంగా లభించే అవకాశం ఉంటుంది.

రెండున్నర గంటల్లో ముంబైకి..

కారిడార్‌ల సామర్థ్యం గరిష్టంగా 350 కి.మీ. వరకు ఉన్నప్పటికీ హాల్టింగ్ స్టేషన్‌లు, మలుపులు, తదితర సాంకేతిక అవసరాల దృష్ట్యా రైళ్ల వేగం కొంతవరకు తగ్గనుంది. ఇప్పుడు హైదరాబాద్ నుంచి చెన్నైకి 12 నుంచి 13 గంటల సమయం పడుతుండగా హైస్పీడ్ రైల్‌లో 2.55 గంటల్లో చేరుకోవచ్చు. బెంగళూరుకు 2 గంటలు, పుణెకు 1.55 గంటల్లో చేరుకొనే అవకాశం ఉంటుంది. హైదరాబాద్ నుంచి పుణె మీదుగా ముంబైకి హైస్పీడ్ రైలులో రెండున్నర గంటల్లో చేరుకోవచ్చని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి బెంగళూరుకు ప్రతిరోజు 5 వేల మంది రాకపోకలు సాగిస్తున్నారు. చెన్నై, ముంబైకి కూడా రోజుకు సుమారు 2,500 నుంచి 3 వేలకుపైగా మంది రాకపోకలు సాగిస్తున్నట్లు అంచనా. బస్సులు, విమానాలు, సొంత వాహనాల్లో వెళ్లేవారిని కలిపితే ఈ సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. ప్రస్తుతం రైళ్లు, విమానాల్లో ఎక్కువగా ప్రయాణించేవారు భవిష్యత్తులో హైస్పీడ్ రైళ్లను ఎంపిక చేసుకొనే అవకాశం ఉంటుంది.

పునరాభివృద్ధికి మరో ఏడాది...

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి ప్రాజెక్టు పూర్తయ్యేందుకు మరో ఏడాది పట్టనుంది. వచ్చే మార్చి నాటికి స్టేషన్ పదో నెంబర్ వైపు పనులు పూర్తవుతాయని, ఒకటో నెంబర్ వైపు పూర్తి చేసేందుకు మరింత సమయం పడుతుందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సుమారు రూ.750 కోట్లతో సికింద్రాబాద్ స్టేషన్ పునరాభివృద్ధి పనులు చేట్టిన సంగతి తెలిసిందే. నగరంలో ఎంఎంటీఎస్ సర్వీసులను త్వరలోనే క్రమబద్ధీకరించనున్నట్లు జీఎం పేర్కొన్నారు. ప్రయాణికులకు పారదర్శకమైన సదుపాయం లభించేవిధంగా చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు.

## హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుంది

ఆయన మాట్లాడుతూ, 2026-27 బడ్జెట్ ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్-2047 కోసం తీసుకువచ్చిన బడ్జెట్ అన్నారు. ఉచితాలు ప్రవేశపెట్టడం కోసమే బడ్జెట్ అన్నట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందని అన్నారు. వీబీ జీ రామ్ జీ ద్వారా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేశారని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేయడం సరికాదని అన్నారు. ఈ పథకానికి బడ్జెట్‌లో 9 శాతం నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 4.30 లక్షల ఇళ్లు కేటాయించామని, మేడారం జాతరకు కేంద్రం రూ.3.70 కోట్లు కేటాయించిందని అన్నారు. నైనీ బొగ్గు బొగ్గు గనుల వ్యవహారంలో తెలంగాణ మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దగా వల్లే సింగరేణి భ్రష్టు పట్టిందని ఆరోపించారు. సింగరేణిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా కేసీఆర్ మార్చుకున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ తన ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చుకుందని విమర్శించారు.

## భారత్-అమెరికా ట్రేడ్ డీల్ పై సీఎం చంద్రబాబు స్పందన

**భారత్, అమెరికా మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం**

**ప్రధాని మోదీకి అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు**

**18 శాతానికి సుంకాల తగ్గింపు గొప్ప నిర్ణయమన్న ముఖ్యమంత్రి**

**ఒప్పందంతో దేశ ఎగుమతులకు భారీ ఊతం లభిస్తుందని వ్యాఖ్య**

**ఏపీలోని యువత, రైతులకు మేలు జరుగుతుందని ఆశాభావం**

అమరావతి: భారత్, అమెరికా మధ్య కుదిరిన కీలక వాణిజ్య ఒప్పందంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది ఒక చారిత్రక మైలురాయి అని అభివర్ణిస్తూ, ఈ ఒప్పందాన్ని ఖరారు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన అభినందనలు తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా సుంకాలను 18 శాతానికి తగ్గించడం ఒక దూరదృష్టితో కూడిన చర్య అని చంద్రబాబు కొనియాడారు. ఈ నిర్ణయం ప్రపంచంలోని రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని, ప్రపంచ ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ ఆర్థిక శక్తిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటోందని చంద్రబాబు ప్రశంసించారు. ఈ ఒప్పందం వల్ల దేశ ఎగుమతి సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని, తద్వారా యువతకు, రైతులకు అపారమైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని యువత, రైతులకు కూడా ఇది ఎంతో మేలు చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## 2029లో రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం: అనిల్ కుమార్ యాదవ్

**రాష్ట్రంలో ఆటవిక పాలనకు తెరలేపారన్న అనిల్ యాదవ్**

**మరో మూడేళ్లు ఆటవిక పాలన భరిస్తామని వ్యాఖ్య**

**సీఎం, డిప్యూటీ సీఎం ఫ్రస్ట్రేషన్ లో ఉన్నారన్న అనిల్**

అమరావతి: వైసీపీ నేతలపై దాడులకు పాల్పడుతూ కూటమి నేతలు ఆటవిక పాలనకు తెరలేపారని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. ఏపీని రావణకాష్ఠంగా మార్చారని మండిపడ్డారు. మరో మూడేళ్ల పాటు ఆటవిక పాలనను భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. 2029లో రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని అన్నారు. కాపు, బీసీ నేతలపై దాడులకు పాల్పడుతున్నారని అనిల్ విమర్శించారు. తిరుమల లడ్డూ గురించి దుష్ప్రచారం చేసి అడ్డంగా దొరికేశారని... దాన్నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు వైసీపీ నేతలపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫ్రస్ట్రేషన్ లో ఉన్నారని ఎద్దేవా చేశారు. కూటమి నేతలకు దమ్ముంటే పోలీసు వ్యవస్థను పక్కన పెట్టి సవాలు విసరాలని ఛాలెంజ్ చేశారు.

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం... ప్రధాని మోదీకి సన్మానం

**వాణిజ్య ఒప్పందం కోసం మోదీ చేసిన కృషికి గాను సన్మానం**

ఢిల్లీ: భారత్‌తో ట్రేడ్ డీల్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓకే చెప్పిన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఎన్డీయే ఎంపీలు సన్మానం చేశారు. ఈ ఒప్పందం కోసం మోదీ చేసిన కృషికి గాను వారు సన్మానం చేశారు. ఈ సన్మానం సమయంలో ఎంపీలు 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' అంటూ నినాదాలు చేశారు. పార్లమెంటు ప్రాంగణంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల పార్లమెంటరీ పార్టీ భేటీ జరిగింది. ఈ భేటీ నేపథ్యంలో మొదట మోదీని సన్మానించారు. అనంతరం పార్లమెంటులో ప్రతిపక్షాల విమర్శలపై స్పందనలు, పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రధాని మోదీ ఎంపీలకు దిశానిర్దేశనం చేశారు. కాగా, భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందానికి ఇరు దేశాలు అంగీకరించిన విషయం తెలిసిందే. భారత్‌పై ప్రతీకార సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నామని ట్రంప్ వెల్లడించారు. ట్రంప్ ప్రకటనతో ఇప్పటిదాకా భారత్ ఉత్పత్తులపై 50 శాతం సుంకం ఉండగా ఇప్పుడు అది 18 శాతానికి తగ్గుతుంది. ఈ 50 శాతంలో రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు 25 శాతం అదనపు సుంకం కూడా ఉంది. ఇప్పుడు అదనపు సుంకాలను తొలగిస్తున్నట్లు అమెరికా తెలిపింది.

## మద్యం దుకాణాలపై నిరంతర నిఘా ఉంచాలి

అమరావతి: ఏపీలో పలుచోట్ల వైన్ షాపుల్లో ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఆరోపణలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. అధిక ధరలకు మద్యం అమ్మడం నిబంధనలకు విరుద్ధమని ఆయన అన్నారు. కాకినాడ జిల్లాతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరకు మద్యం విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు తనకు అందాయని చెప్పారు. ఇలాంటి అమ్మకాల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని పవన్ చెప్పారు. ఎంఆర్పీ ధరలకే మద్యం విక్రయించాలని... ఒక్క రూపాయి ఎక్కువ తీసుకున్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలను దోచుకుంటామంటే చూస్తూ ఊరుకోబోమని వార్నింగ్ ఇచ్చారు. మద్యం దుకాణాలపై నిరంతర నిఘా ఉంచాలని... అధిక ధరలకు మద్యం విక్రయించే దుకాణదారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధింత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మద్యం విక్రయాల్లో ఎలాంటి అక్రమాలకు తావు ఉండటానికి వీల్లేదని అన్నారు. ప్రజల ప్రయోజనాలే కూటమి ప్రభుత్వానికి ప్రధానమని చెప్పారు.

## తెలంగాణ జాతిపితవు నువ్వెలా అవుతావు?..

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ ఎదుర్కొన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్‌లో జరిగిన రావి నారాయణరెడ్డి జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్న ఆయన కేసీఆర్‌ను 'తెలంగాణ జాతిపిత' అని పిలుచుకోవడంపై ఘాటుగా స్పందించారు. "దేశం కోసం ప్రాణాలర్పించిన మహాత్మా గాంధీని జాతిపిత అంటాం. పదవుల కోసం ఆస్తులు కూడబెట్టుకున్న మీరు తెలంగాణ జాతిపిత ఎలా అవుతారు?" అని రేవంత్ ప్రశ్నించారు. పోలీసు నోటీసులు ఇస్తే అది తెలంగాణ సమాజానికే అవమానం అన్నట్లుగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా ప్రజాస్వామ్యంలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని అంబేద్కర్ చెప్పిన మాటలను ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో ప్రొఫెసర్ కోదండరాం లాంటి వారిని తలుపులు బద్దలు కొట్టి అరెస్ట్ చేసిన విషయాన్ని సీఎం ప్రస్తావించారు. "మేము మీ ఇంటి తలుపులు బద్దలు కొట్టలేదు కదా? గౌరవంగా నోటీసులు ఇచ్చి విచారణకు రమ్మన్నాం. మధ్యయుగ చక్రవర్తుల్లా తాము అనుభవించే కష్టాన్ని రాజ్యం కష్టంగా చిత్రీకరించే ప్రయత్నం చేయకండి.. ఆ రాజుల కాలం ఎప్పుడో పోయింది" అని ఎద్దేవా చేశారు. వేల కోట్ల ఆస్తులు సంపాదించుకున్న వారు ఉద్యమకారులు అని పిలుచుకోవడం సిగ్గుచేటన్నారు. దేశంలో 'వన్ నేషన్, వన్ పార్టీ' దిశగా ప్రధాని మోదీ అడుగులు వేస్తున్నారని రేవంత్ ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాలరాసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కమ్యూనిస్టు నేతలకు ఆయన పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డికి రావి నారాయణరెడ్డి అవార్డు అందజేయడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## డి.సి.సి బ్యాంక్ నూతన మేనేజర్ కు సన్మానం




దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ–: దమ్మపేట మండల కేంద్రంలో నూతనంగా డి.సి.సి బ్యాంక్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన రూపవతిని స్థానిక ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దమ్మపేట మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లిఖర్జునరావు, మాజీ కోపరేటివ్ డైరెక్టర్ మరియు మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు చిన్న శెట్టి సత్యనారాయణ, చిన్న శెట్టి గోపవరపు వంశీ, దారా పాపారావు కలిసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రూపవతి తన సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచుతూ బ్యాంక్ అభివృద్ధికి కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు డి.సి.సి బ్యాంక్ సేవలు మరింత సమర్థవంతంగా అందించాలని ఆకాంక్షించారు. రూపవతి తనపై చూపిన అభినందనలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తానని తెలిపారు.

## కాంగ్రెస్ అభ్యర్థులకు బి-ఫామ్‌లు అందజేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 03 నేటి శుభోదయ: నిజామాబాద్ నగర కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి బి-ఫామ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమం నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా వివరించి,పార్టీ అభ్యర్థులందరూ సమిష్టిగా పనిచేసి విజయం సాధించాలని సూచించారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ



ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ తరపున 1వ డివిజన్ -- అగ్గు భోజన్న,3వ డివిజన్ -- సంధ్యారాణి,4వ డివిజన్ -- తరుణ్,5వ డివిజన్ -- ఈగ రమేష్,13వ డివిజన్ -- హరి చంద్ నాయక్,18వ డివిజన్ -- హనుమండ్లుకు బి-ఫామ్‌లు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగా రెడ్డి,పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్,డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాగా రెడ్డి,సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదప్రజలను ఆదుకునేందుకు సి ఎం ఆర్ ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం

### పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్



పోరంకి, ఫిబ్రవరి 3 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) నియోజకవర్గంలో పేద బడుగు వర్గాల ప్రజలు,హస్పిటల్ వెళ్ళి నగదు చెల్లించలేని పేదవారికి అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎంఆర్ ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం చేయడం ద్వారా ఆయా వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. మంగళవారం పోరంకి తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 36మందికి రు. 25లక్షల 16వేల 848ల చెక్కులను పంపిణి చేసిన అనంతరం మాట్లాడారు. గడచిన 18 నెల కాలం లో 1330 మందికి 12 కోట్ల 25 లక్షలు 45 వేల రూపాయల మేర పేదవారికి సీఎంఆర్ ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం చేయడం సంతోషంగా భావిసున్నాననీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్ రావురాష్ట్ర గౌడ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పితా గోపీచంద్ రాష్ట్ర రజకు కార్పొరేషన్ డైరెక్టర్ తాతపూడి గణేష్ రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ తాడిశెట్టి వీరాస్వామి పెనమలూరు మండల పార్టీ అధ్యక్షులు కోయ ఆనంద్ క్లస్టర్ ఇంచార్జ్ మార్పుడి ధన కోటేశ్వరరావు ఎంసీ చైర్మన్ అన్య ధనయ్య బిసి సెల్ అధ్యక్షులు సంగేపు రంగారావు క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల రామ్ కుమార్ మహిళా అధ్యక్షురాలు మేడసాని రత్నకుమారి కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తూట్ ఫైనాన్స్ కస్టమర్ సర్వీస్ లలో అలసత్వం వినియోగదారుల అసహనం..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..: శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆదర్శ్ నగర్ బ్రాంచ్ ముతూట్ ఫైనాన్స్ లో కస్టమర్ సర్వీస్ పై ఖాతాదారులు తీవ్ర ఆగ్రహం చెందుతున్నారు. వాళ్ల యొక్క బంగారం విడిపించడానికి డబ్బులు తీసుకుని వచ్చాక కూడా ఈరోజు రేపు అని వాయిదాలు వేస్తూ తీవ్ర ఇబ్బందులకి గురి చేస్తున్నారు. దీన్ని బట్టి కస్టమర్ లకి అనుమానం ఇంతకు ఆ బ్రాంచ్ లో బంగారం ఉందా లేదా అని ఆ యొక్క బ్రాంచ్ మేనేజర్ మీద అనుమానం వ్యక్తం చేస్తూ ఆందోళన చెందుతున్నారు.ఖాతా ఓపెన్ చేసేటప్పుడు పది నిమిషాలలో బంగారం పెట్టుకొని డబ్బులు ఇస్తున్నారు. అదే బంగారం విడిపించుకోవడానికి రెండు మూడు రోజులు టైం తీసుకుంటున్నారు అని వినియోగ దారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.




# చదువును ఆయుధంగా మల్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## విద్యార్థి దశలో కష్టపడితే... జీవితమంతా సుఖ సంతోషాలే బీసీ వసతి గృహ విద్యార్థులకు 'ప్రేరణ' కల్పించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 03 నేటి శుభోదయ : విద్యార్థి దశలో ఏకాగ్రతతో ఇష్టపడి చదువుకుంటే, జీవితమంతా సంతోషమయంగా ఉంటుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.విద్యను ఆయుధంగా మల్చుకుని,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హితవు పలికారు.ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని,



విద్యార్థులకు మంగళవారం జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతంలో గల మున్నూరు కాపు కళ్యాణ మండపంలో ప్రేరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్,విద్యార్థులకు పదవ తరగతి వార్షిక పరీక్షల సన్నద్ధతపై దిశా నిర్దేశం చేశారు.ఉన్నత చదువు చదివి జీవితంలో స్థిరపడేందుకు పదవ తరగతి మొదటి మెట్టు అని అన్నారు.ఆరంభంలోనే తప్పటడుగు వేస్తే అది భవిష్యత్తును దెబ్బతీస్తుందని,దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రణాళికాబద్ధంగా వార్షిక పరీక్షలకు అన్ని విధాలా సంసిద్ధులు కావాలని సూచించారు.ఇదివరకటితో పోలిస్తే ప్రస్తుతం వసతి గృహాల్లో అనేక వసతులు అందుబాటులోకి వచ్చాయని,ప్రభుత్వం కూడా పేద విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని అనేక విధాలుగా తోడ్పాటును అందిస్తోందన్నారు.ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలన్నారు.వార్షిక పరీక్షలు సమీపించినందున చదువు పైనే దృష్టిని కేంద్రీకరించాలని,ఇతర వ్యాపకాల వైపు దృష్టి పెడితే విలువైన సమయాన్ని కోల్పోతారని అన్నారు.చదువు కష్టంగా అనిపించిన ప్రతీసారి తల్లితండ్రులు పడే కష్టాన్ని గుర్తు చేసుకుని మరింత కసి,పట్టుదలతో చదవాలని హితబోధ చేశారు.పాఠాలను బట్టీ పట్టకుండా విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటే అది జీవితాంతం పనికి వస్తుందని ఉద్బోధించారు.ముఖ్యంగా బాలికలు మరింత పట్టుదలతో రాణించాలని,తల్లితండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శిస్తూ జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు.ప్రైవేట్ స్కూల్స్ తో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన అందించేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని,ప్రభుత్వ బడుల్లో చదివే వారు ఏ విషయంలోనూ వెనుకబడి ఉండరని విద్యార్థుల్లో కలెక్టర్ ఆత్మవిశ్వాసం కల్పించారు.చక్కగా చదువుకుని అందరూ 10 గ్రేడ్ పాయింట్స్ సాధించాలని,జిల్లా ప్రతిష్టను ఇనుమడింపజేయాలన్నారు. పది పరీక్షల్లో ప్రతిభను చాటితే బిగ్ స్క్రీన్ పై టి.20 వరల్డ్ కప్ లైవ్ మ్యాచ్ చూసేలా ఏర్పాట్లు చేయిస్తానని విద్యార్థులకు కలెక్టర్ హామీ ఇచ్చారు.పరీక్షలు సమీపించిన ప్రస్తుత తరుణంలో సమయం ఏమాత్రం వృధా కాకుండా విద్యార్థులకు పునఃశ్చరణ జరిపించాలని ఉపాధ్యాయులకు,సంక్షేమ వసతి గృహాల నిర్వాహకులకు కలెక్టర్ సూచించారు.చక్కటి వాతావరణంలో విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకునేందుకు వీలుగా అనువైన వాతావరణం ఉండేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ,బీసీ సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య,స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకన్న,వసతి గృహాల నిర్వాహకులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీలో " పైసా వసూల్ " రాజాలు

### అత్తాపూర్ సర్కిల్లో శానిటేషన్ వర్కర్ అక్రమ వసూళ్ల దందా

### నెల మామూళ్లు ఇస్తే ఓకే..

### లేదంటే బండిలో సామాగ్రి వేసుడే

### చెప్పినట్టు వినకుంటే ఫుట్పాత్ వ్యాపారులకు భారీగా జరిమాణాలు విధించుడే

### గతంలో ఫుట్ పాత్ వ్యాపారీ వద్ద బలవంతపు వసూళ్లకు దిగితే దాడి చేసినా తీరు మార్చుకోని ఈ శానిటేషన్ వర్కర్

### డైరీ ఫార్మ్ చౌరస్తా సమీపంలో పండ్ల వ్యాపారి అడిగినన్ని డబ్బులు ఇవ్వలేదని ఆదివారం సామాగ్రిని స్వాధీనం చేసుకున్న శానిటేషన్ వర్కర్ సురేష్

### మాతో కలిసి ఉంటేనే నీ వ్యాపారం లేదంటే నీ వ్యాపారం సాగదికా అంటూ వ్యాపారికి వార్నింగ్

### ప్రతి నెల 5000 వేల లంచం ఇస్తుండే.. ఈ నెల వ్యాపారం లేక ఇవ్వలేక పోయానని ఆవేదన వ్యక్తం చేసిన చిరు వ్యాపారీ

### పొట్టకూటి కోసం పుటపాట్ వ్యాపారం చేసే నాకు న్యాయం చేయాలని వేడుకోలు.




రాజేంద్రనగర్,ఫిబ్రవరి03(నేటి శుభోదయ):జిహెచ్ఎంసి అత్తాపూర్ సర్కిల్లో ఎన్ పోర్స్ మెంట్ వాహనం లో పనిచేసే ఓ శానిటేషన్ వర్కర్ ఫుట్ పాత్ వ్యాపారుల వద్ద బలవంతపు వసుళ్లకు పాల్పడుతున్నాడు.తాను అడిగినన్ని డబ్బులు ఇవ్వకుంటే భారీ మొత్తంలో జరిమానాలు విధించడం లేదంటే ఆ వ్యాపారుల వద్ద నుంచి సామాగ్రిని స్వాధీనం చేసుకోవడం ఆయన విధిగా భావిస్తున్నట్లు ఆరోపణలున్నాయి.గతంలో ఈ వసూల్ రాయుడు చింతల్ మెట్ కు వెళ్లే దారిలో ఓ ఫుట్పాత్ వ్యాపారి వద్ద అక్రమ వసూళ్లకు దిగితే ఆ వ్యాపారి ఇతనిపై దాడి చేశాడు.అయినా ఆ వసూల్ రాయుడు తీరు మార్చుకోకపోగా ఆదివారం డైరీ ఫార్మ్ చౌరస్తా సమీపంలో ఓ ఫుట్పాత్ వ్యాపారి నెలవారి మాముళ్లు (డబ్బులు)ఇవ్వలేదని ఆ వ్యాపారీ వద్ద సామాగ్రిని స్వాధీనం చేసుకోన్నాడు.రోడ్లపై అక్రమంగా వ్యాపారాలు చేసే వారికి ముందస్తుగా హెచ్చరికలు జారీ చేయాలి లేదంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం నోటీసులు ఇచ్చి హెచ్చరించాలి.అయినా ఆయా వ్యాపారులు చెబితే వినకుంటే వ్యాపారన్ని బట్టి జరిమానాలు విధించాల్సి ఉంటుంది.అలాంటివేమి చేయకుండా ఇతడు మీ వ్యాపారాలు సాగాలంటే మాకు నెలవారి మామూలు ఇచ్చుకోవాల్సిందే.లేదంటే భారీ ఎత్తున జరిమానాలు విధిస్తాం..ఇంకా ఎక్కువ చేస్తే మీ వ్యాపారాలు సాగవు అంటూ నెలవారి మాముళ్లు ఇవ్వని చిరు వ్యాపారుల సామాగ్రిని(జీహెచ్ ఎంసీ కార్యాలయంకు తరలించడం) స్వాధీనం చేసుకోవడం నిత్యం అయన విధిగా మారిందనే ఆరోపణలున్నాయి.అత్తాపూర్ సర్కిల్ పరిధిలో వందలాదిమంది ఫుట్పాత్ వ్యాపారం కొనసాగిస్తున్నారు.కొందరు చిరు వ్యాపారులు రోడ్లను సైతం ఆక్రమించి వ్యాపారం చేస్తుండటంతో ఇతనికి తోడు మరికొందరు శానిటేషన్ సూపర్వైజర్లు,జవాన్లు సహకరిస్తుండటంతో ఈ అక్రమ వసుళ్ల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లుతొందనే విమర్శలున్నాయి.చాలామంది చిరు వ్యాపారులు ఇతని ఆగడాలకు భయపడి ఎంతో కొంత ఇచ్చుకొని తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది.ఇదే అదునుగా భావించిన అతను ఫుట్పాత్ వ్యాపారుల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతూ రెండు చేతుల సంపాదిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఆయన విధి శానిటేషన్ వర్కర్..చేసేదీ పైసా వసూల్ దందా.! జిహెచ్ఎంసి అత్తాపూర్ సర్కిల్లో శానిటేషన్ కార్మికుడిగా విధులు నిర్వహించాల్సిన సురేష్ ఇన్ ఫోర్స్ మెంట్ వాహనంలో విధులు నిర్వహిస్తున్నాడు.ప్రతి రోజు ఇతనితో పాటు మరో జావాన్,ఆ వాహనం డ్రైవర్ ఉంటారు.వీరు సర్కిల్ పరిధిలోని అక్రమ హోర్డింగ్స్, బ్యానర్స్,ఫ్లెక్సీలను ఎప్పటికప్పుడు తొలగించడంతోపాటు ఫుట్ పాత్ పై వ్యాపారాలు కొనసాగించే వారికి ఆయా వ్యాపార సముదాయాలను బట్టి ఆన్లైన్లో జరిమానాలు విధించాల్సి ఉంటుంది.అయితే సురేష్ మాత్రం చిరు వ్యాపారుల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడటం, జరిమానాలు విధించడం,అతడు చెప్పినట్టు వినకుంటే ఆయా వ్యాపారుల వద్ద సామాగ్రిని స్వాధీనం చేసుకోవడమే పనిగా పెట్టుకొని విధులు నిర్వహిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వ్యాపార సముదాయాల నుంచి నెలవారి మామూళ్లు..లేదంటే తోలాగించుడే అన్నట్లుగా ఎన్ పోర్స్ మెంట్ వాహనం పై పనిచేసే సురేష్ వ్యవహార శైలి కొనసాగుతుందనే విమర్శలున్నాయి. పైసలివ్వనందుకే సామాగ్రి తీసుకెళ్లాడు..న్యాయం చేయండి సారూ. రాజేంద్ర నగర్ డైరీ ఫార్మ్ సమీపంలోని సర్వీస్ రోడ్డులో చిరువ్యాపారం చేసుకొని జీవనం సాగించే ఓ వ్యాపారీ నెలవారి (ఐదు వేలు)మామూళ్లు ఇవ్వకపోవడంతో ఆదివారం సామాగ్రిని తీసుకెళ్లాడు.మాతో కలిసుంటే నీ వ్యాపారం కొనసాగుతుంది లేదంటే నీ వ్యాపారాన్ని చేసుకోనివ్వను అని సోమవారం సైతం వార్నింగ్ ఇచ్చాడాని బాదితుడు షఫీ ఆవేదన వ్యక్తం చేశాడు.ప్రతినెల ఐదు వేలు సురేష్,మరో వ్యక్తి తీసుకెళ్ళేవారు.ఈ నెల వ్యాపారం సక్రమంగా జరుగకపోవడం ఈనెల ఐదువేలు ఇవ్వలేక పోవడంతో సామాగ్రిని తీసుకెళ్లాడని ఆవేదన వ్యక్తం చేశారు.విచారించి చర్యలు తీసుకొంటాము.జీ హెచ్ ఎం సీ అత్తా పూర్ సర్కిల్ లో ఎన్ పోర్స్ మెంట్ వాహనం పై పనిచేసే శానిటేషన్ వర్కర్ సురేష్ పై వచ్చిన ఆరోపణలపై పూర్తిస్థాయిలో విచారించి చర్యలు తీసుకుంటామని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

### – రాష్ట్ర హౌసింగ్ సెక్రెటరీ మరియు ఎం.డీ వీ.పీ.గౌతమ్

సంగారెడ్డి, ఫిబ్రవరి 03 నేటి శుభోదయ ప్రతినిధి : ఇందిరమ్మ గృహ లబ్ధిదారులందరూ నిర్దేశిత గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత పటిష్టం చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ కార్యదర్శి, మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ కార్యదర్శి మరియు మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ మంగళవారం జిల్లాలోని సదాశివపేట, కోహిర్ , జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లోనీ గ్రామాలలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను కలిసి ఇసుక సరఫరా, బిల్లుల చెల్లింపులు, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ దశలను బట్టి వెంటదివెంట బిల్లులు చెల్లిస్తున్నామని, ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రగతిపై హౌసింగ్ అధికారులు, ఎంపీడీవోలు, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల క్షేత్రస్థాయి పరిస్థితిని మండలాల వారీగా హౌసింగ్ ఎం.డీకి వివరించారు. జిల్లాకు 12,479 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, వాటిలో 8081 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, అందులో 6549 ఇండ్లు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని తెలిపారు. లబ్ధిదారులకు నిర్మాణ దశల వారీగా బిల్లులు వెంటవెంటనే మంజూరు చేస్తున్నామని, ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు ఆర్థిక స్థోమత లేని లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు రుణం అందిస్తూ నిర్మాణ పనులు చేపట్టేలా ప్రోత్సహిస్తున్నామని కలెక్టర్




తెలిపారు. ఇప్పటికే 1930 మంది లబ్ధిదారులకు రూ.21 కోట్ల మేర రుణాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డీ వీ.పీ.గౌతమ్ మాట్లాడుతూ, ఇందిరమ్మ లబ్ధిదారులందరూ తప్పనిసరిగా ఇల్లు కట్టుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ కమిటీల సహకారం తీసుకుని అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణం చేపట్టేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరగాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులకు ఎలాంటి నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. జిల్లాలో అనేక మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ల పురోగతి సంతృప్తికరంగా ఉందని, అయితే కొన్ని మండలాల్లో నిర్మాణాలు మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రౌండ్ కాని ఇళ్లను వెంటనే గ్రౌండ్ చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో సుమారు 4,000 ఇండ్లు రూఫ్ లెవెల్‌లో ఉన్నాయని, వాటిని మార్చి 31లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందుకు ఏఈలు, ఎంపీడీవోలు సమన్వయంతో పనిచేయాలన్నారు. మోడల్ హౌస్‌లు పూర్తికాని ప్రాంతాల్లో ఎంపీడీవో కార్యాలయాల్లో హౌసింగ్ ఏఈలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎంపీడీవోలు ఇందిరమ్మ ఇళ్లను సూపర్ చెక్ చేయాలని, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి నిర్మాణానికి సంబంధించిన అన్ని అంశాల్లో సరైన సలహాలు, సూచనలు ఇస్తూ మోటివేట్ చేయాలని సూచించారు. న్యూ టెక్నాలజీ ద్వారా తక్కువ ఖర్చుతో నిర్మించిన ఇళ్లను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సర్పంచులు, లబ్ధిదారులకు చూపించి అపోహలను తొలగించాలని తెలిపారు. అదేవిధంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కాలనీలకు సంబంధించిన అన్ని ఎంబిలు రికార్డు చేసి, లబ్ధిదారులకు స్వాధీనం చేయని ఇండ్లన్నింటిని హౌసింగ్ శాఖకు స్వాధీనం చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ ఏజెన్సీలకు ఆదేశించారు. రెండు నెలల్లోగా ఫైనల్ స్టేజీలో ఉన్న అన్ని ఇండ్లు పూర్తిచేసి, లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో హౌసింగ్ జిల్లా పీడీ చలపతిరావు, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ డీఈలు, ఈఈలు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ను దోచుకోలేదు..

- ప్రజల సొమ్ము దాచుకోలేదు..!
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- రెండేళ్లు ఎంతో కష్టపడి పనిచేశా
- ప్రజలు మన వైపే.. చేసిన అభివృద్ధి వాళ్లకు చెప్పండి..
- వార్డు అభ్యర్థులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిశా నిర్దేశం..
- ప్రతి ఓటరును కలవండి.. వాళ్లకు గౌరవం ఇవ్వండి..
- ఒకరికొకరు సహకరించుకోండి: ఎమ్మెల్యే
- అభ్యర్థులకు బిఫారంల అందజేత..
- అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పిలుపు

(నేటి శుభోదయ): రెండేళ్ల పాలనలో షాద్ నగర్ ను దోచుకోలేదు..అవతలి పార్టీలలా ప్రజల సొమ్ము దాచుకోలేదు.. క్షణం విరామం లేకుండా పనిచేశాను.. కోట్ల రూపాయలు వెచ్చించి వార్డుల వారీగా అభివృద్ధి చేశాను.. నిర్భయంగా ప్రజల మధ్యకు వెళ్ళండి.. చేసిన పనులు చెప్పండి.. గౌరవంగా ఓటు అడగండి.. విశ్వాసంతో ముందడుగు వేసి గెలవండి.. ముందే చెబుతున్నాను అవినీతి అక్రమాలకు తావులేదు గెలిచిన వారు ఖచ్చితంగా అక్రమాలకు దూరంగా ఉండాలి ప్రజలకు పూర్తిగా సేవ చేయాలి.. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే సహించను అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మున్సిపల్ టికెట్ లభించిన అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. మున్సిపాలిటీ ఎన్నికలను పురస్కరించుకొని తన స్వగృహంలో మంగళవారం అభ్యర్థులకు బీఫారంలు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, సీనియర్ నేత తండ్ర కాశీనాథ్ రెడ్డి, తదితర పట్టణ ముఖ్య నాయకులతో కలిసి లాంఛనంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి సిఫార్సులు లేకుండా పారదర్శకంగా వార్డుల వారీగా సర్వే నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. దీనిని అర్థం చేసుకొని టికెట్ రానివారు కూడా పార్టీ కోసం పనిచేయాలని సూచించారు. అలాంటివారికి భవిష్యత్తులో అవకాశాలను కల్పిస్తానని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో పారదర్శకంగా పనిచేసిన సీనియర్ నేతలకు, యువ నాయకులకు ఆయన అభినందనలు తెలిపారు. దీనివల్ల ఒకరిద్దరు సీనియర్ నేతలకు అవకాశం ఇవ్వలేకపోయామని, కానీ వారు కూడా దీనిని అర్థం చేసుకున్నారని అన్నారు. రెండేళ్ల క్రితం ప్రతి కార్యకర్త సంకల్పంతో నన్ను గెలిపించారని, ఎన్నో ఒడిదుడుకులు తట్టుకుంటూ ముందుకు వెళ్లానని అన్నారు. అవకాశం రావడం పెద్ద విషయం కాదు కానీ విజయం సాధించడం.. విజయం సాధించాక ఆ పేరును నిలబెట్టుకోవడం కష్టమని అన్నారు. ప్రతి అభ్యర్థి కూడా తమ తమ వార్డుల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను కలుపుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఓటర్లను తప్పనిసరిగా కలవాలన్నారు. పెద్దవాళ్లను గౌరవిస్తూ వారి పాదాలకు నమస్కారం చేసిన తప్పులేదని తెలిపారు. తాను జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అలాగే చేశానని చెప్పారు. ఇక ప్రతి అభ్యర్థి తమ స్వార్థం మాత్రమే చూసుకోకుండా ఇతర వార్డుల్లో తెలిసిన వాళ్ళు ఉంటే ఆ వార్డుల్లో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయించే బాధ్యత తీసుకోవాలని సూచించారు . వార్డుల్లో ఉన్న సమస్యలు ప్రస్తావనకు వస్తే నిర్భయంగా హామీ ఇవ్వండి.. వాళ్లకు శంకరన్న పేరు చెప్పండి.. కచ్చితంగా ఆ పనిని చేసే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. గెలుపు కోసం బలంగా ప్రయత్నించడం.. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం.. నమ్మకంగా ముందుకు సాగడం.. ప్రతి ఒక్కరితో సత్సంబంధాలు కలిగి ఉండడమే విజయాన్ని ఇస్తుందని, లేదంటే ప్రజలు ఛీ కొట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ప్రజలు అంతా మన వైపే ఉన్నారు.. ఎందుకంటే ఈ గడిచిన రెండేళ్లలో ఎవరిని దోచుకోలేదు దాచుకోలేదు ఇబ్బందులు పెట్టలేదు దాడులు దౌర్జన్యాలు చేయలేదు.. ఒక సాదాసీదా మనిషిగా ఎమ్మెల్యేగా మీతో ఉన్నాను ఎంతోమంది పార్టీలో పతీతంగా తనతో సంబంధాలు ఏర్పరుచుకున్నారని అందరూ మెచ్చుకుంటున్నారని ఇలాంటి క్రమంలో అందరం కలిసికట్టుగా జతకట్టి పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

### చెన్నయ్య తో మాట్లాడండి..
### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

పార్టీలో సీనియర్ నాయకుడిగా ఎన్నో సేవలు చేసినప్పటికీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్యకు అవకాశం ఇవ్వలేకపోయామని, రిజర్వేషన్లు ఇతరత్రా వచ్చిన ఇబ్బందుల కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని వివరణ ఇచ్చారు. వార్డులలో అవకాశం పొందిన ప్రతి ఒక్కరు చెన్నయ్యను కలిసి ఎన్నికలలో ఆయన సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. టికెట్లు రాక నిరాశ పొందిన ప్రతి ఒక్కరితోనూ తాను మాట్లాడుతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. చేన్నయ్యకు భవిష్యత్తులో మంచి అవకాశం ఉంటుందని అది జరుగుతుందని అన్నారు.

### కేసీఆర్ ను చూసా.. ఇప్పుడు శంకర్ ని చూస్తున్నా..
### మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి

అప్పట్లో కేసీఆర్ ను చూశాను.. ఆయన హయాంలో ఏ కాంట్రాక్టర్ దగ్గర ఒక్క రూపాయి ఆశించేవాడు కాదు.. అధికారులు గానీ, నాయకులు గానీ ఆశిస్తే ఊరుకునే వాడు కాదు.. అలాంటి వ్యక్తిని మళ్లీ వీర్లపల్లి శంకర్ రూపంలో చూస్తున్నాను.. అంటూ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ప్రశంసించారు. మున్సిపాలిటీలో శంకర్ అధికారంలోకి వచ్చాక గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి జరిగిందని అన్నారు. రహదారులు ఇప్పుడు శంకర్ హయాంలో అందంగా తయారయ్యాయని చమత్కరించారు. నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ అత్యద్భుతంగా పనులు చేస్తున్నాడని అన్నారు. 1,350 కోట్లు




కేవలం రెండేళ్లలో తీసుకువచ్చి పనులు చేయడం సాధారణమైన విషయం కాదని అన్నారు. అభ్యర్థులు వార్డుల్లో విజయం కోసం ఎవరో ప్రశ్నిస్తారని భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన పనులను చెప్పి ఓటు అడగాలని అన్నారు. నాయకులుగా ఎదిగేవారికి నోటి దురుసు పనికిరాదని, మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. టికెట్ల కేటాయింపు పూర్తిస్థాయి విచారణ అనంతరమే జరిగిందని, ఎమ్మెల్యే పారదర్శకంగా చేశారని అన్నారు. మున్సిపల్ చైర్మన్ పీఠం సంబంధించి ఎవరికి మాట ఇవ్వలేదని, గెలిచిన అభ్యర్థులు ఎన్నుకున్న వ్యక్తికే ఇవ్వడం జరుగుతుంది కాబట్టి దానిపై అపోహలు, ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులే వారడులో అందరినీ గెలిపిస్తాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

### ఎవరేమన్నారంటే..?

కాంగ్రెస్ అధికారంలో ఉంది.. గెలిస్తే బోలెడన్ని నిధులు తెచ్చి పనులు చేస్తుంది.. బీఆర్ఎస్ అభ్యర్థులకు మురిగిపోతుంది.. ఈ విషయాన్ని అభ్యర్థులు ఓటర్లకు అర్థమయ్యేలా చెప్పాలి..

### శ్యాంసుందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి

పార్టీ టికెట్ల విషయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిష్పక్షపాతంగా వ్యవహరించారు.. ప్రజల మనసుల్లో ఉన్న అభ్యర్థులకే అవకాశం అందించారు. కాబట్టి దీనిని అర్థం చేసుకొని టికెట్ రాలేదని నిరాశ పడకుండా పార్టీకి సహకరించండి.

### రఘునాయక్, గిరిజన ఆదివాసి కోఆర్డినేటర్..

ప్రతి ఓటరును కలవండి.. ఇప్పటిదాకా ఏం చేశాం.. ఇంతకుముందు ఏం చేస్తాం అనేది స్పష్టంగా చెప్పండి.. కాంగ్రెస్ అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యం.. ఇది ఓటర్లకు తెలిసేలా చెప్పండి.

### మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

నేను చైర్మన్ పదవిని ఆశించాను.. కానీ రిజర్వేషన్ కారణంగా అవకాశాన్ని పొందలేకపోయాను.. అయినా నేను నిరాశ చెందలేదు.. ఎవరు నిరాశ చెందాల్సిన అవసరం లేదు.. భవిష్యత్తులో అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయి.. మన పని మనం చేసుకుంటూ ముందుకు వెళ్లాలి..

### చెంది తిరుపతిరెడ్డి, సీనియర్ నేత

ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల సహకారంతో అవకాశాన్ని అందిపుచ్చుకున్నాం.. కానీ వారు వార్డుల్లో ప్రచారానికి రావాలి.. మమ్ములను గెలిపించేందుకు తమ వంతు కృషి చేయాలి.. మమ్ములను గెలిపించే బాధ్యత కూడా వాళ్ళదే..

### వన్నాడ ప్రకాష్ గౌడ్

షాద్ నగర్ లో కౌన్సిలర్ కు పోటీ చేసే అభ్యర్థులు ఏ వార్డుకైనా వెళ్లి ధైర్యంగా ఓటు అడగవచ్చు. ఎందుకంటే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్ని వార్డుల్లోనూ అభివృద్ధి పనులు చేశారు. కాబట్టి విజయం మనదే..

### అగ్గనూరు విశ్వం, మాజీ మున్సిపల్ చైర్మన్

తెలంగాణలో ఎక్కడ కూడా మున్సిపల్ ఎన్నికలు ఇంత పారదర్శకంగా జరగలేదు.. ఒక్కొక్కరి మీద నాలుగు సార్లు సర్వేలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేశారు. కచ్చితంగా అందరూ గెలుస్తారని నమ్మకంతో ఉన్నాం.

### దామోదర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్

అభ్యర్థులు ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలి.. అప్పుడే ప్రజల్లో మన పట్ల విశ్వాసం ఉంటుంది. చేసే పనులే చెప్పండి.. నిజాయితీగా ఓట్లు అడగండి.. ఎమ్మెల్యే చేసిన మంచి పనులు మీకు శ్రీరామరక్ష.

### బాలరాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనుల్లో దూసుకుపోతుంది.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చాలా బాగా పనిచేస్తున్నారు.. కాబట్టి అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాను..

### అగ్గనూరు విశాల, మాజీ పట్టణ సర్పంచ్.. కెపి

---

## 25వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో

**పారిశుద్ధ కార్మికులకు సబ్బులు, పేస్టులు, కొబ్బరి నూనె, చేతి గ్లౌజులు , వృద్ధులకు నేత చీరలు పంపిణీ**




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ( కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ) జన్మదిన సందర్భంగా 25వ డివిజన్ బస్తి దవాఖాన లో స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు సబ్బులు, పేస్టులు, కొబ్బరి నూనె, చేతి గ్లౌజులు, వృద్ధులకు నేత చీరలు సుమారు వందమందికి పంపిణీ చేశారు . ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో నాయకులు జీడిమెట్ల వెంకన్న , భూమా సతీష్ , యాట మహేష్ , దేవరకొండ రమేష్ , నెల్లుట్ల ఏడుకొండలు , మృదులాకర్ శీను , పంది అనిత , చింతల రేణుక , రమేష్ తదితరులు పాల్గొన్నారు .

## ఈనెల 12 నదేశవ్యాప్త సమ్మె.

**సమ్మె నోటీసు ను అందజేసిన సి ఐ టి యు మండల కార్యదర్శి.**



ఏన్కూర్, (నేటి శుభోదయ):: ఈనెల 12 న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులంతా సమ్మె లో పాల్గొని విజయవంతం చేయాలని సి ఐ టి యు మండల కార్యదర్శి ఏర్పుల రాములు పిలుపునిచ్చారు. ఏన్కూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ బి.రాములకు సమ్మె నోటీసు ను అందజేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ...... దేశ ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులు కాలరాస్తున్నారని, నాలుగు లేబర్ కోడ్ ను తీసుకువచ్చిందని, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లు కంపెనీలకు వత్తాసు పలుకుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బడా వ్యాపారస్తుల బడ్జెట్ల ఉందని అన్నారు. కార్మికులంతా ఐక్యమై నాలుగు లేబర్ కోడ్ ల్ను రద్దు చేసే వరకు కార్మికులంతా సమ్మె లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో రజిత ,రజిని లక్ష్మీ ,నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



## స్వప్న సాగర్ దంపతుల నూతన గృహ ప్రవేశాన్ని ప్రారంభించిన తోట గోవిందమ్మ రామారావు

## ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్ వెంకటేశ్వర్ నగర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పేదవాడి సొంతింటి కళ ఇందిరమ్మ గృహ పథకంలో భాగంగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా



అర్హుడై లబ్ధి పొందిన స్వప్న సాగర్ దంపతులు వారి గృహప్రవేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ, రామారావు లను ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోట గోవిందమ్మ, రామారావు దంపతులు పాల్గొని నూతన గృహ ప్రవేశానికి ఏర్పాటు చేసిన రిబ్బను స్వప్న సాగర్ లతో కలిసి కట్ చేసి వారికి ప్రత్యేక శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసి వారినీ తమ కుటుంబ సభ్యులుగా సంబోధిస్తూ పుట్టింటి సాంప్రదాయంలో భాగంగా నూతన వస్త్రాలను, నగదు కానుకను అందించి ఆశీర్వదించారు. తదనంతరం నూతన గృహ లబ్ధిదారులు స్వప్న సాగర్ దంపతులు తల్లిదండ్రులతో సమానమైన తోట గోవిందమ్మ, రామారావు దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ కార్పొరేటర్ తోట రామారావు మాట్లాడుతూ ప్రతి పేదవాడు కూడు, గుడ్డ నీడనిచ్చే ఇల్లును కోరుకుంటారని దానితో ప్రతి పేదవాడి జీవిత ఆశయం



నెరవేరుతుందని తెలిపారు . దానిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఇందిరమ్మ గృహాల లో డివిజన్ నుంచి అనేకమంది పేదవారు ఉన్నప్పటికీ కొంతమందికే అవకాశం దక్కిందని ఇంకా అనేకమంది పేద కుటుంబాలు తమ సొంతింటి కలలను నెరవేర్చుకునే దిశలో ప్రభుత్వం అధికారులకు మొర పెట్టుకుంటున్నారని వివరించారు . ఈ విషయంపై ప్రభుత్వం తగు ఆలోచన చేసి విడతల వారిగా నైనా మిగిలి ఉన్న లబ్ధిదారులు కూడా ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించి పేదవాడి సొంతింటి కళను నెరవేర్చాలని మంత్రివర్యులను, అధికారులను కోరారు. ఈ నూతన గృహప్రవేశంలో డివిజన్ ఎక్స్ కౌన్సిల్ సభ్యులు వంగాల వెంకట్, డివిజన్ అధ్యక్షులు చేతి కృష్ణ, యువ నాయకులు తోట రమేష్ ,మైనారిటీ నాయకులు బాబా, డివిజన్ బాధ్యుడు కిషన్ నాయక్, వేల్పుల శీను, చింటూ, రియాజ్ నిరంజన్, కుసుపురి మహేష్, మధు, రవీందర్, లింగా రెడ్డి, ఆకుల సత్యం, రమణ,తోకల ప్రభాకర్ పాల్గొన్నారు.



---

## ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం పెరిగేలా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అమలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి**

**1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ పెంపుపై ప్రతిరోజు గంట సమయం కేటాయింపు**

**వైరా మండలం పాలడుగు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ అమలును తనిఖీ చేసి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం మెరుగుపర్చి, రీడింగ్ స్కిల్స్ పెంపొందేలాగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. వైరా మండలం పాలడుగు గ్రామంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో నిర్వహిస్తున్న ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను తిరుగుతూ విద్యా భోదనను పరిశీలించారు. మూడవ, నాలుగు తరగతి గదులలో విద్యార్థులను ప్రత్యేకంగా అందించిన రైమ్స్ ఎలావున్నాయి, అని అడిగారు. బోర్డు పై ఇంగ్లీషు అక్షరాలు, పదాలు, పద్యాలు వ్రాసి





వాటియొక్క ఉచ్చారణ, అర్థం చేసుకుంటూ, తిరిగి చెప్పగలుగుతున్నారా, ధ్వనులను బట్టి ఇంగ్లీష్ పదాలను గుర్తిస్తున్నారా అని అడిగి విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. ముందుగా పాఠశాల ఆవరణలోని కిచెన్ లో వండిన అన్నం, కూరలను కలెక్టర్ పరిశీలించారు. భోజనంలో నాణ్యతను తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు పోషకాహారం అందేలా చూడాలని సూచించారు. పాఠశాల పిల్లలతో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం మంచిగా ఉంటుందా, కోడిగుడ్డు మెనూ ప్రకారం పెడ్తుతున్నారా, కూరలు రుచిగా ఉంటున్నాయా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగ పడుతుందని, విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం



చేపట్టిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అమలుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టి బోధన అందించాలని సూచించారు. ప్రతి రోజు విద్యార్థి గంట సేపు చదివే సామర్థ్యంపై అభ్యాసన చేసేలా సాంకేతిక పరిజ్ఞానంతో ఒక బుక్ లెట్ తయారు చేయడం జరిగిందని అన్నారు. బుక్లెట్ లో ఉన్న అంశాలను తూ.చ. తప్పకుండా ఉపాధ్యాయులు ఫాలో అవుతూ పిల్లలు చదివే సామర్థ్యం పెంపొందేలా కృషి చేయాలని అన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ తయారు చేశామని, దీనిని యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేసినట్లు, ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు అప్ డేట్ మాత్రం చేయాలని అన్నారు. ఆంగ్ల అక్షరాలను ఫోనెటిక్ సౌండ్ తో సహా నేర్చేలా కోర్సు డిజైన్ చేశామని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెడితే ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పరిపూర్ణంగా అమలు చేయవచ్చని, ప్రతి విద్యార్థి కనీసం ఒక పేరాగ్రాఫ్ చదివి అర్థం చేసుకునే స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు పాఠశాల సమయాల్లోనే ప్రాథమిక తరగతి విద్యార్థులకు అమలు చేయాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా తల్లిదండ్రులతో సంప్రదింపులు జరిపి అవగాహన కల్పించాలన్నారు. మధ్యాహ్నం భోజనంలో సన్నబియ్యం వాడాలని, వంటకాల కోసం గ్యాస్ సిలిండర్ లను ఉపయోగించాలని, ప్రభుత్వ మెను ప్రకారం రోజువారి వంటకాలు ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంను కలెక్టర్ సందర్శించారు. చిన్న పిల్లలకు అందించే కోడిగుడ్డు, పోషక ఆహారం నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైరా తహసీల్దార్ సురేషు బాబు, మండల విద్యా అధికారి కె. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు దయాకర్ రావు, రమేష్, శ్రీదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ విశ్వవిద్యాలయ అభివృద్ధి పనులను పరిశీలించిన వైస్ ఛాన్సలర్ టి.యాదగిరిరావు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 03 నేటి శుభోదయ: విశ్వవిద్యాలయంలో నిర్మాణ దశలో ఉన్న బాలికల వసతిగృహాన్ని,ఇండోర్ షటిల్ కోర్ట్,బాస్కెట్ బాల్ కోర్టుల పనులను పరిశీలించారు.బిల్డింగ్ డివిజన్ ఇంజనీర్ బి.వినోద్ కుమార్ నుండి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నిర్మాణ దశలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,నాణ్యత విషయంలో రాజీ పడకూడదని వారికి సూచించారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను సందర్శించిన హౌసింగ్ ఎండి విపి గౌతమ్...



సదాశివపేట ఫిబ్రవరి 3 నేటి శుభోదయ ప్రతినిధి : ఆరూరు గ్రామపంచాయతీ పరిధిలో కోత గోడ టెక్నాలజీతో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను హౌసింగ్ ఎండి సందర్శించారు ఆరుర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించిన షేర్ వాల్ ఇండ్లు ప్రభుత్వం నిర్దేశించిన ఐదు లక్షలలోనే పూర్తిచేసి నిరుపేదలకు ఇల్లు నిర్మించ నిర్మించి ఇవ్వడం అవుతుంది...



ఇట్టి అవకాశాన్ని లబ్ధిదారులందరూ వినియోగించుకోవాలని వారు గ్రామ ప్రజలకు సూచించారు ఇట్టి కార్యక్రమన్ని ఉద్దేశించి గ్రామ ప్రథమ పౌరురాలు శ్రీ శ్రీమతి నాయికోటి లావణ్య-మధు, మాట్లాడుతూ హౌసింగ్ ఎండ్ ఆరుర్ రావటం చాలా సంతోషం... వారి సలహాలు సూచనలతో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం అని అన్నారు...పిడి చలపతిరావు, ఆర్డీవో జనర్దన్ గారు,ఎంపీడీవో ఎ లక్ష్మి, ఎం ర్ వో బాలరాజ్ సీడీసీ చైర్మన్ రాంరెడ్డి, ఐవ మాధవ రెడ్డి,ఖవ హౌసింగ్ రేష్మ, పంచాయతీ కార్యదర్శి మల్లేష్ గౌడ్, ఉప సర్పంచ్ విట్టల్ మాజీ సర్పంచ్ మధు, , గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## 17 18 వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థులు కామిల్ ఎండి లతీఫ్ వార్డులో సమావేశం



సదాశివపేట ఫిబ్రవరి 3 నేటి శుభోదయ ప్రతినిధి : సదాశివపేట లోని 17 18 వార్డులకు సంబంధించి ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎన్నికల అబ్జర్వర్ మటన్ బిక్షపతి, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు చింత సాయినాథ్ రావడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 17, 18 వ వార్డు అభ్యర్థులను గెలిపించి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు వీరిని గెలిపించి బహుమతిగా ఇవ్వాలన్నారు. వార్డు అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహకారంతోనే సాధ్యమవుతుందన్నారు. అభ్యర్థులు ఎండి లతీఫ్, కామెల్ మాట్లాడుతూ కౌన్సిలర్ లాగా మమ్మల్ని గెలిపించినట్లయితే 24 గంటలు అందుబాటులో ఉంటామని ప్రజాసేవ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు కోదూరు అంజయ్య, సలావుద్దీన్, నర్సింలు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## బాపునగర్ ఈద్గా ను సందర్శించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపునగర్ లోని ముస్లిం మైనారిటీలకు సంబంధించిన ఈద్గాను ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు పాల్గొని పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఈద్గా ఒకేసారి వేల సంఖ్యలో ప్రజలను ఏకం చేస్తుందని ఇది కుల, మత, ఆర్థిక వ్యత్యాసాలు లేకుండా అందరూ భుజం భుజం కలిపి ప్రార్థించేలా చేస్తూ.. సామాజిక సమానత్వాన్ని చాటే ఒక పవిత్రమైన ప్రదేశమని పేర్కొన్నారు. ఈద్గా ను కాపాడుకునే భాద్యత మనందరిపై ఉందని ఎవరు అపోహాలకు గురవద్దని ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సహకారంతో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అందులో భాగంగా తాను కార్పొరేటర్ గా గెలిచిన వెంటనే ముస్లిం సోదరుల కొరకు ఈద్గా ఆవరణలో స్టోన్ ఫ్లోరింగ్ వేయించానని, అది ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్నందున సీసీ ఫ్లోరింగ్ వేయిస్తానని హామీ ఇచ్చారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ఈద్గాను, కబురుస్తాన్ లలో పరిశుభ్రత పాటించాలని పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని సంబంధిత జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి ప్రత్యేక చొరవ తీసుకొని శుభ్రం చేసే కార్యక్రమం చేపట్టామని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలైన సీసీ రోడ్లు, స్ట్రీట్ లైట్స్, వాటర్ సప్లై తదితరాలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించానని, సాధ్యమైనంత త్వరగా పనులను ప్రారంభించి పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జాకీర్, ఇక్బాల్, రాజ్ కుమార్, ఆజాం, గఫర్, జావేద్, ఖాదర్ ఖాన్, అశోక్, షెబాజ్ యాబా, టిల్లు, తాహెర్, దస్తగిర్, అలీం, అజాజ్, షకీల్, రియాజ్, ముక్రం, షాకీర్, గౌస్, ఖలీం, మహేష్ చారీ, ముంతాజ్ బేగం స్థానిక ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్,సీ.పీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 03 నేటి శుభోదయ: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 6న నిజామాబాద్ జిల్లా పర్యటనకు హాజరు కానున్న నేపథ్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి,పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య జిల్లా అధికారులతో కలిసి మంగళవారం సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు.నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోని బైపాస్ రోడ్డుకు ఆనుకుని ఉన్న ప్రాంతాన్ని సీ.ఎం సభా స్థలిగా ఖరారు చేసిన నేపథ్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి,సీ.పీ సాయి చైతన్య క్షేత్రస్థాయిలో ఆ ప్రాంతాన్ని సందర్శించి ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు.సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.హెలిప్యాడ్,వేదిక తదితర వాటి ఏర్పాట్లను నిర్ణీత గడువు కంటే ముందుగానే పూర్తి చేయాలన్నారు.బహిరంగ సభకు వచ్చే వారు వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని పోలీసు అధికారులకు సూచించారు.



ముఖ్యమంత్రి భద్రతకు పకడ్బందీ బందోబస్తును ఏర్పాటు చేయాలని, సీ.ఎం పర్యటన నేపథ్యంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఆయా శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేయాలని హితవు పలికారు.ముందస్తుగానే ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు.వీరి వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ,అదనపు డీ.సీ.పీ బస్వారెడ్డి,డీఆర్డీఓ సాయాగౌడ్,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్,నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,ఆర్ అండ్ బీ ఎస్.ఈ సర్దార్ సింగ్,ట్రాన్స్కో ఎస్.ఈ రాజేశ్వర్,ఆర్టీసీ ఆర్.ఎం జ్యోత్స్న,డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు,డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ తదితరులు ఉన్నారు.

# పారిశ్రామిక ప్రాంతంలో సమ్మె విజయవంతం చేయండి

## నాలుగు లేబర్ కోడ్స్ లు రద్దయ్యే వరకు పోరాడండి:సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు



రాజేంద్రనగర్,ఫిబ్రవరి 3(నేటి శుభోదయ):నాలుగు లేబర్ కోడ్స్ లు రద్దయ్యే వరకు పోరాడండి అని సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్ కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఈ సమావేశం సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యాలయం కాటేదాన్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక



చట్టాలపై అవలంబిస్తున్న దానికి వెంటనే రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారిశ్రామిక ప్రాంతంలో పనిచేసే వేలాదిమంది కార్మికులు ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో పాల్గొని నాలుగు లేబర్ కోడ్లు రద్దయి వరకు పోరాడాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.సిఐటియు కాటేదాన్ కార్యాలయంలో జరిగిన కార్మికుల సమావేశానికి వారు ఇరువురు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షుడు రుద్రకుమార్ అధ్యక్షతన వహించారు.ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ..పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని ఉద్యోగ భద్రత లేదని ఆయన వాపోయారు.కార్మిక చట్టాలను అమలు చేయకుండా పరిశ్రమ యాజమాన్యాలు కార్మికులతో ఎక్కువ గంటలు పనిచేయించి మోసం చేస్తున్నదని ఆయన విమర్శించారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులు తెచ్చి కార్మిక వర్గానికి సమ్మె చేసే హక్కు సంఘం పెట్టుకునే హక్కు బీరసారాల హక్కు లేకుండా చేసిందని 29 కార్మిక చట్టాలను లేకుండా చేసిందని ఆయన నాలుగు లేబర్ కోడ్స్ రద్దయి వరకు ఈ పోరాటం కొనసాగుతుందని విద్యుత్ సవరణ చట్టం,వ్యవసాయ విత్తన చట్టం,రాంజీ చట్టం ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దుచేసి ప్రజలు ఉపయోగపడే విధంగా కార్మిక చట్టాలను పెరిగినధరల కనుగుణంగా మార్చి యధావిధిగా కొనసాగించాలన్నారు. అన్ని సంఘాల నాయకులు కార్మికులు ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో పాల్గొనాలని ఎం చంద్రమోహన్.పర్వతాలు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పిసికే భాస్కర్,బచ్చలకూర స్వామి,బిసి డబ్ల్యు నాయకురాలు కవిత, నరహరి,రాములు, నరేష్,ఇమ్రాన్,తిరుమలేష్. ప్రవీణ్,సచిన్, కార్మికులు పాల్గొన్నారు.ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్రకోశాధికారినర్సింహ్మారెడ్డి,ఏఐటీయూసీ నాయకులు జె.విజయానంద్, గౌడ్,ఆనంద్ గౌడ్,జి సత్యం, వాణి,కృష్ణ,సదనంద్ గౌడ్,రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంథని పట్టణ ప్రగతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్



మంథని, ఫిబ్రవరి-03 నేటి శుభోదయ: రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్,మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న చేతుల మీదుగా మంగళవారం క్యాంప్ కార్యాలయంలో మంథని మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ 13 వార్డులకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బీఫాం లను అందజేశారు.

### మంథని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు

మొదటి వార్డు - కుర్ర లింగయ్య రెండవ వార్డు - నూకల కమల్ మూడవ వార్డు - శ్రీపతి బానయ్య ,నాల్గవ వార్డు - మద్దికట్ల స్రవంతి - రమేష్ బాబు, ఐదవ వార్డు - ముస్కుల సయేందర్ రెడ్డి ఆరవ వార్డు - పోలు రజిత - శివ,ఏడవ వార్డు - జంబోజు శ్రీమతి - సమ్మయ్య, ఎనిమిదవ వార్డ్ - లైశెట్టి రజిత - రాజు, తొమ్మిదవ వార్డు - మారుపాక నిహారిక నాగరాజు,పదవ వార్డు - పెంటరి రాజు, పదకొండవ వార్డు - వోడ్నాల శ్రీనివాస్ పన్నెండవ వార్డు - వేముల లక్ష్మి - సమ్మయ్య, పదమూడవ వార్డు - ఎల్లెంకి వంశీ. నాయకులు మాట్లాడుతూ మంథని మున్సిపల్ ప్రజలందరూ ప్రియతమ నాయకులు రాష్ట్ర ఐటీ,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు బలపరిచిన అభ్యర్థుల కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు మీద ఓటు వేసి మంథని మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్, ఆయిలి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, కొట్టె రమేష్, నరెడ్ల ఓదెలు, తదితరులు ఉన్నారు.


## మణికొండ మున్సిపల్ కౌన్సిల్లో గడచిన ఐదు సంవత్సరాల్లో జరిగిన పలు అవకతవకల కారణంగా ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి...



రాజేంద్రనగర్,ఫిబ్రవరి3(నేటి శుభోదయ):మణికొండ మున్సిపల్ కౌన్సిల్లో గడచిన ఐదు సంవత్సరాల్లో జరిగిన పలు అవకతవకల కారణంగా ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడిన విషయాన్ని డైరెక్టర్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఏ.ఆర్ శ్రీనివాస్ ఐ.పీ.ఎస్ ని కలిసి వివరించి, ఆపై పలు అంశాలపై సమగ్ర విచారణ జరిపి సంబంధిత వారిపై చట్టరీత్యా చర్యలు చేపట్టాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది.ముఖ్యంగా నెమలి నగర్ లో ప్రభుత్వ నిధులతో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అక్కడ ఉన్న పలు ఇండ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వని కారణంగా ఆస్తి పన్ను రూపంలో ఖజానాకు భారీ గండి పెట్టడం జరిగింది.ఇక టీ.డీ.ఆర్లు,ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీ విషయంలో భారీగా జరిగిన అవకతవకలను,అట్లాగే ఇంజనీరింగ్ విభాగంలో జరిగిన భారీ కుంభకోణాలను,ఐదు కోట్ల అంచనాతో మున్సిపల్ ఆఫీస్ బిల్డింగ్ కి టెండర్లు పిలిచి బిల్డింగ్ పూర్తయ్యే సమయానికి 250 శాతం పెరిగి అనగా 18.50 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం,లక్ష్మీ నగర్ -అంజలి గార్డెన్స్ రోడ్డు నిర్మాణంలో జరిగిన అవకతవకలను ఇత్యాది విషయాలపై సమగ్ర దర్యాప్తు జరపాలని మణికొండ బిఆర్ఎస్ పార్టీ కోరడమైనది.కార్యక్రమంలో స్థానిక అధ్యక్షుడు సీతారం ధూళిపాళ,కుంభగల్ల ధనరాజ్,గుట్టమీద నరేందర్,బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి,అందె లక్ష్మణ్ రావు,గోరుకంటి విఠల్,భానుచందర్,జైరామ్,షేక్ ఆరిఫ్,సుమ నళిని,బాబురావు,సయ్యద్ రఫీక్,మంజుల,దేవి ప్రియా,బాలాజీ,వీరు సింగ్,ఎర్రోళ్ల నగేశ్,మొహమ్మద్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలయ ప్రథమ వార్షికోత్సవం

### గ్రామ సర్పంచ్ హేమలత శ్రీహరి. - ఉపసర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఫిబ్రవరి 3: ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని నెర్రపల్లి గ్రామం సర్పంచ్ హేమలత శ్రీహరి, ఉప సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, మాట్లాడుతూ మన ఊర్లో ఉన్న ఈ ఆలయాన్ని ముందు ముందు మనం ఎంతో అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. రాజరాజేశ్వరి ఆలయం అభివృద్ధి గ్రామ ప్రజలకు ఎంతో విలువైనదని అన్నారు అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ



ఉండాలని కోరుకున్నారు.ప్రత్యేక పూజలో పాల్గొన్న పాలకవర్గశీ అనంతరం ఆలయ కమిటీ సభ్యులు హాజరైనా పాలకవర్గానికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హేమలత శ్రీహరి, ఉప సర్పంచ్ వెలగ వేణుగోపాల్ రెడ్డి వార్డు మెంబెర్స్ మేకల పద్మ-జంగయ్య యాదవ్,గుడ్డేటి అరుణ్ కుమార్ యాదవ్ తో పాటు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్‌లో మారుతున్న రాజకీయ గాలి

### - కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



నారాయణఖేడ్ ఫిబ్రవరి 03 నేటి శుభోదయ ప్రతినిధి: మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఉమ్మడి జిల్లా:మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ కుమార్ షెట్కార్ ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.పట్టణంలోని 8వ వార్డు మన్సుర్పూర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు తుకరాం తో పాటు ఆయన అనుచరులు సుమారు 25 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతనంగా చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు దగ్గరగా ఉండే పాలన విధానాలు తమను ఆకర్షించాయని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా సమిష్టిగా పనిచేస్తామని, పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని నూతనంగా చేరిన నాయకులు, కార్యకర్తలు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కే. శ్రీనివాస్,రహీం, గౌస్ చిస్తీ, డ్యానియల్, మైపాల్, విట్టల్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ చేరికలతో నారాయణఖేడ్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరిందని అన్నారు.

## ఖేడ్ మున్సిపల్ ఎన్నికల్లో బరిలో 57 మంది



నారాయణఖేడ్ ఫిబ్రవరి 03 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ మున్సిపాలిటీ ఎన్నికల సహాయ అధికారి జే. జేగ్జీవన్ మంగళవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ, రెండవ సాధారణ మునిసిపల్ ఎన్నికలలో భాగంగా నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొత్తం 118 మంది అభ్యర్థుల నుండి 153 నామినేషన్లు స్వీకరించబడినట్లు వెల్లడించారు.నిర్దేశిత గడువు ముగిసేలోగా 61 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను స్వచ్ఛందంగా ఉపసంహరించుకున్నారని తెలిపారు. తద్వారా ప్రస్తుతం నారాయణఖేడ్ మున్సిపాలిటీలో జరిగే ఎన్నికల్లో 57 మంది అభ్యర్థులు బరిలో నిలిచారని వివరించారు.ఈ 57 మంది అభ్యర్థులలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వారు 50 మంది కాగా, మిగిలిన 7 మంది స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో ఉన్నారని చెప్పారు. రాజకీయ పార్టీ వారీగా అభ్యర్థుల వివరాలు ఈ విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ -- 15 మంది భారతీయ జనతా పార్టీ -- 15 మంది భారత రాష్ట్ర సమితి -- 15 మంది ఆల్ ఇండియా మజ్లిస్ ఇ ఇటెహాద్ ఉల్ ముస్లిమీన్ పార్టీ -- 3 మంది బహుజన్ సమాజ్ పార్టీ -- 1 వ్యక్తి భారత కమ్యూనిస్టు పార్టీ -- 1 వ్యక్తి స్వతంత్ర అభ్యర్థులు -- 7 మంది మొత్తం అభ్యర్థులు -- 57 మంది నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో జరగనున్న ఈ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల సహాయ అధికారి జే. జేగ్జీవన్ తెలిపారు.

## వెల్జాల్ లో విజయవంతమైన గ్రామసభ

### గ్రామంలోని సమస్యల పరిష్కారానికి తీర్మానం

### సర్పంచ్ వానరాశి రాములమ్మ



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో సర్పంచ్ వానరాశి రాములమ్మ అధ్యక్షతన గ్రామపంచాయతీ భవనంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ సిఎల్. శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు.గ్రామంలోని పలు సమస్యలపై యువకులు వివిధ సమస్యలు పాలకవర్గం దృష్టికి తీసుకురావడం జరిగింది.పారిశుద్ధ్యం,వీధిలైట్లప్రధానంగా మిషన్ భగీరథ త్రాగు నీరు గ్రామంలో అక్కడక్కడ రావడం లేదని, అలాగే గ్రామంలోనీ అంబేద్కర్ చౌరస్తా దగ్గర నూతన బస్టాండ్ నిర్మించాలని,ఖిలగుట్ట,గోవిందరాజుల గుట్ట కు రాళ్లు కొట్టకుండా ఆపాలని,గ్రామంలోని ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు అరులైన వారందరికీ అందే విధంగా చూడాలని గ్రామ సభలో తెలిపిన యువకులు.సర్పంచ్ వానరాశి రాములమ్మ కొడుకు వానరసి వెంకటేష్ సమస్యలపై స్పందిస్తూ గ్రామపంచాయతీ దృష్టికి వచ్చిన సమస్యలన్నిటికీ త్వరలోనే పరిష్కారం చేసి గ్రామ అభివృద్ధి చేయడం జరుగుతుందని, ప్రతి వార్డులో పాలకవర్గం సభ్యులందరూ పర్యవేక్షించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సలహాలు సూచనలు తెలియజేస్తూ గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యుడు ముజుబుర్ రహమాన్,కార్యదర్శి శరత్ కుమార్,ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి,వివిధ శాఖల అధికారులు,వార్డు సభ్యులు,కారోబార్ లు, వివిధ పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## వీధివీధిన తిరిగి సమస్యల గుర్తించిన షాద్ నగర్ విద్యుత్ డీ ఈ శ్యామ్ సుందర్ రెడ్డి,

### వెంకమ్మగూడెం సర్పంచ్ గొల్లపల్లి అశోక్ సహకారంతో



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి ఫిబ్రవరి 03 : నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో గ్రామ సర్పంచ్ గొల్లపల్లి అశోక్ సహకారంతో విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ విద్యుత్ డీఈ శ్యామ్ సుందర్ రెడ్డి, కొత్తూరు విద్యుత్ ఏడి రవీందర్ పాల్గొన్నారు. గ్రామంలోని వీధులు, కాలనీల్లో తిరుగుతూ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లు, స్తంభాల పరిస్థితిని పరిశీలించిన అధికారులు స్థానికుల నుంచి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తరచూ జరుగుతున్న విద్యుత్ అంతరాయాలు, లో వోల్టేజ్ సమస్యలు, కొత్త కనెక్షన్ల అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.గుర్తించిన లోపాలను త్వరితగతిన సరిచేసి ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ విషయంలో గ్రామస్తులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నందిగామ విద్యుత్ ఏఈ శ్రీధర్, వార్డు సభ్యులు గుండాల శ్రీనివాస్, గుండాల రవి, కారోబార్ సిద్ధూ, లైన్మెన్ రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గర్భిణీలు, రోగులకు పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ



గోకవరం-నేటిశుభోదయ.: విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రోగులకు పాలు రొట్టెలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ కంబాల శ్రీనివాసరావు చేపట్టిన ప్రజా సేవ కార్యక్రమాలు



నిరంతరాయంగా కొనసాగుతున్నాయని. ఇందులో ముఖ్యంగా రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ కార్యక్రమం ఒకటి. సుమారుగా రెండేళ్ల నుంచి గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గర్భిణీలు, అక్కడికి చికిత్స కోసం వచ్చే రోగులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రతి మంగళవారం పండ్లు, పాలు, రొట్టెలను కంబాల శ్రీనివాసరావు ఉచితంగా అందజేస్తున్నారన్నారుఈ మంగళవారం కూడా యధావిధిగా రామసేన సిబ్బంది వీరబాబు, సూర్య ప్రకాష్, గర్భిణీలు, రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను అందజేశారు. తన సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంటాయని, తన వద్దకు కష్టం అని వచ్చిన వారికి, లేదనకుండా సహాయం చేసి తిరిగి పంపిస్తున్నానని, కంబాల శ్రీనివాసరావు అన్నారన్నారు.


## బీఆర్ఎస్ కు బాయ్..బాయ్.. కాంగ్రెస్ కు జై..జై..

### బీఆర్ఎస్ ను వదిలి కాంగ్రెస్ లో చేరిన పలువురు నాయకులు, కార్యకర్తలు..

### యువనేత అందే మోహన్ ఆధ్వర్యంలో చేరిక..

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 03 : కాంగ్రెస్ పార్టీలో పనిచేసే కార్యకర్తలకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. 14వ వార్డు అభ్యర్థి అందెమోహన్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ ను వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కొండ యాదయ్య, చౌల రవి, అబ్బు, గొడుగు అంజి, భూషణ్ చిన్న, అవేజ్, సయ్యద్ పాషా, రొంపల్లి కృష్ణ, మంగ మల్లేష్, భూషణ్ శ్రీకాంత్, పద్మ రాము, రొయ్యల రాజు , పద్మ ప్రవీణ్, భూషణ్ రవి, గుండు మల్లేష్, రాజేందర్, చందు, బైరమోని శివ, వజ్ర, శ్రీశైలం, ప్రకాష్, భాను, వినోద్, వరుణ్ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకిశోరం అందేమోహన్ ఎన్నికల్లో విజృంభించాలని నవ యువ సింహం జూలు విదిల్చాలి అంటూ చలోక్తులు విసిరారు.

## ఈనెల 12 జరిగే సమ్మెను జయప్రదం చేయండి

### కార్మికుల రక్తం పీల్చేందుకే లేబర్ కోడ్లు

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజు




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి ఫిబ్రవరి 03 : మోడీ ప్రభుత్వం కార్మిక ద్రోహం చేస్తోంది .. శ్రమ దోపిడీకి చట్టబద్ధత కల్పించేందుకే మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజు తీవ్రస్థాయిలో విమర్శించారు. కార్మికుల ఉద్యోగ భద్రతను హరించి, యజమానుల ఇష్టారాజ్యానికి తలుపులు తెరవడమే లేబర్ కోడ్ల అసలు ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. ఈరోజు ఫరూక్ నగరం మండలం చించోడు గ్రామ ప్రాథమిక హెల్త్ సెంటర్ వైద్యాధికారి స్రవంతికి సమ్మెకు సంబంధించిన నోటీసును అందించారు ఈనెల 12వ తేదీన సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో లేబర్ కోడ్ల రద్దు కోసం ఈనెల 12 వ తేదీన నిర్వహించ తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని అట్టి కార్యక్రమానికి ఆశ వర్కర్లు సంసిద్ధం కావాలని వారు పేర్కొన్నారు కార్మికులు రక్తం కార్చి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో లేబర్ కోడ్లను తీసుకురావడం ద్వారా కార్మికులను నిర్బంధిత బానిసలుగా మార్చే కుట్ర దేశంలో జరుగుతోందని మండిపడ్డారు.లేబర్ కోడ్లు అమల్లోకి వస్తే ఉద్యోగ భద్రత పూర్తిగా లేకుండా పోతుందని, జీతాల పెంపు, పని గంటల పరిమితి, హక్కుల రక్షణ అన్నీ గాలికొదిలేసినట్లేనని అన్నారు. ఇవి ఆర్థిక నేరగాళ్లకు, పెద్ద కార్పొరేట్ సంస్థలకు లాభపడేలా రూపొందించారని, దీని వల్ల ప్రజల కొనుగోలు శక్తి తగ్గి దేశ ఆర్థిక వ్యవస్థే కుదేలవుతుందని హెచ్చరించారు.రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు వ్యాపారాల్లోకి దిగిన తర్వాతే కార్మిక వ్యతిరేక చట్టాలు పుట్టుకొస్తున్నాయని విమర్శించారు.లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసే వరకు కార్మిక ఉద్యమం ఆగదని, అవసరమైతే మరింత ఉధృతంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను కార్మికులంతా ఏకమై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కోట్లాది కార్మికులకు లేబర్ కోడ్లు శాపంగా మారుతున్నాయని అన్నారు. స్వాతంత్ర్య పోరాటానికి ముందు, తర్వాత సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడం అంటే స్వాతంత్ర్య సమరయోధులను అవమానపరచడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులంతా పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ యూనియన్ నాయకులు రమాదేవి జ్యోతి సరిత శారద రమాదేవి మాధవి పద్మ మంజుల తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్, ఎన్నికల చట్టాలపై పోలీసు అధికారులకు లీగల్ అవగాహన

### సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా

### మున్సిపాలిటీ ఎన్నికల భద్రతపై డీజీపీదృశ్య సమీక్ష

### రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి, ఐపీఎస్.




సంగారెడ్డి జిల్లా ఫిబ్రవరి 3 నేటి శుభోదయ ప్రతినిధి : ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో దృశ్య సమీక్ష సమావేశం



నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుండి జిల్లా అదనపు ఎస్పీ రఘునందన్ రావ్ జిల్లాలోని పోలీస్ అధికారులతో కలిసి దృశ్య సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికలను పూర్తిగా శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి పోలీసు అధికారి పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని డీజీపీ ఆదేశించారు.ఈ సమావేశంలో డీజీపీ మాట్లాడుతూ... నామినేషన్ దశ నుంచి పోలింగ్, కౌంటింగ్, ఫలితాల అనంతరం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. గత ఎన్నికల్లో నేరచరిత్ర కలిగిన వారు, రౌడీషీటర్లను సత్ ప్రవర్తన కోరుతూ ముందస్తుగా బైండోవర్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మండల, పోలీస్ స్టేషన్ వారీగా సమస్యాత్మక మరియు అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల రోజు మరియు కౌంటింగ్ రోజున ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. విజేత ర్యాలీలపై కూడా ముందస్తు నియంత్రణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎక్సైజ్ ఒ మున్సిపల్ ఎన్నికల చట్టాలపై లీగల్ రాష్ట్ర పోలీసు లీగల్ అడ్వైజర్ ఏపూరి రాములు చే పోలీసు అధికారులకు ఎక్సైజ్ చట్టాలు, మున్సిపల్ ఎన్నికల నిబంధనలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో అక్రమ మద్యం తయారీ, నిల్వ, రవాణా, అమ్మకాలకు సంబంధించిన నేరాలపై కఠినంగా వ్యవహరించాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు తావు లేకుండా చట్టపరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. చట్ట పరిధిలోనే సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం ద్వారా ఎన్నికల స్వచ్ఛతను కాపాడాల్సిన బాధ్యత పోలీసులదేనని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఎలెక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, సదా నాగరాజు, ఎలెక్షన్ సెల్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికే ఓటు వేయండి..!

### జనం చూపు.. కాంగ్రెస్ వైపు..

### ప్రగతి వెలుగుల్లో దూసుకుపోతున్న షాద్ నగర్..

### కోడ్ కూసే దాకా కొనసాగిన పనులు..

### పార్టీలకు అతీతంగా వార్డుల వారీగా అభివృద్ధి..

### ఆదర్శంగా మారబోతున్న షాద్ నగర్ మున్సిపాలిటీ..

### మున్సిపల్ పట్టణ ప్రజల మనోగతం

### కాంగ్రెస్ వైపే విజయ అవకాశాలు అధికం..?

### మున్సిపల్ ఎన్నికల జోష్ లో కాంగ్రెస్

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 3 : చరిత్ర ఎవడైనా చెప్పుకుంటారు.. కానీ మనం ముందు ఏం చేశాము.. భవిష్యత్తులో ఏం చేయబోతున్నాము.. చెప్పుకోగలిగేవాళ్లే అసలైన నాయకులు.. కాంగ్రెస్ పార్టీ గురించి చెప్పాలంటే స్వాతంత్ర పోరాటం నుంచి నేటిదాకా ఆ పార్టీకి ఎంతో చరిత్ర ఉంది.. కానీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పార్టీ చరిత్ర గురించి చెప్పుకొని ఓట్లు వేయించుకునే టైపు కాదు.. తన గురించి తాను చెప్తాడు.. ప్రజలతో చెప్పిస్తాడు.. అలా అందరూ చెప్పుకునేలా మున్సిపాలిటీనీ ఆదర్శవంతంగా తీర్చిదిద్ది ఎన్నికల కోడ్ ముందు రోజు దాకా అభివృద్ధి కార్యక్రమాలు చేసి మున్సిపాలిటీ ప్రజల్లో తనదైన ముద్ర వేసిన ఘనత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు దక్కుతోంది. దీనితో మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అవలీలగా విజయం సాధించి చైర్మన్ స్థానాన్ని అధిష్టిస్తుందని ఓ వైపు సర్వేలు చెబుతున్నాయి.. ఒక్కసారి వీర్లపల్లి శంకర్ అధికారంలోకి వచ్చాక గత రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఒక్కసారి పరిశీలిస్తే..

### వస్తూనే ప్రగతి మార్గం..

అధికారంలోకి వస్తూనే షాద్ నగర్ కు రాజమార్గంగా చెప్పబడే పాత జాతీయ రహదారిని పట్టణం నుంచి అన్నారం వరకు బాగు చేసి దానిని బైపాస్ కు లింక్ చేసి తన పనితనాన్ని చాటాడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. అక్కడి నుంచి మొదలైన ప్రగతి కార్యక్రమాలు ఒక్కొక్కటిగా ముందుకు సాగాయి. యువకులు క్రీడలు ఆడే మినీ



స్టేడియంకు కోట్లాది రూపాయలతో అదనపు హంగులు చేకూర్చేందుకు నిధులు మంజూరు చేయడం, అర్ధాంతరంగా ఆగిపోయిన వంద పడకల ఆసుపత్రికి నిధులు మంజూరు చేయించి పునరుద్ధరించడం, రూ. 184 కోట్లతో చటాన్ పల్లి రైల్వే గేట్ వద్ద వై ఆకారంలో ఫ్లైఓవర్ ఏర్పాటుకు నిధులు, తాజాగా 4.38 కోట్ల ఆడిటోరియం నిధులు వంటి కార్యక్రమాలు ఆయన ప్రత్యేకతను చాటితే దాతల సహకారానికి తన సొంత ఖర్చులను పోగుచేసి కోట్లాది రూపాయలతో ప్రభుత్వ జూనియర్ కొత్త కళాశాలకు అత్యాధునిక భవనాన్ని నిర్మించడం చరిత్రలో చెరగని సాహసం. గ్రామీణ విద్యార్థుల కోసం ఆయన చేసిన ఈ కృషి ఎప్పటికీ హృదయాల్లో నిలిచిపోతుంది. రాష్ట్రంలోని వీర్లపల్లి శంకర్ పేరు ఈ విషయంలో మారుమ్రోగి పోతుంది. ఇవే కాకుండా అగ్నిమాపక కేంద్రానికి అదనంగా రెండు ఫైర్ ఇంజన్లు, రెండు పడకల ఇళ్ల కోసం అదనంగా 6 కోట్ల నిధులు, షాద్ నగర్ లో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు ఇలాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నాయి. జానమ్మ చెరువు అభివృద్ధి పనులకు కూడా రూ. రెండు కోట్లు మంజూరు చేసి ప్రస్తుతం అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇక ప్రత్యేకంగా మున్సిపాలిటీలో వార్డుల వారీగా అభివృద్ధిని పరిశీలిస్తే..

### దారులన్నీ రాజమార్గాలే..

ప్రస్తుత మున్సిపాలిటీలో వార్డుల వారీగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా మున్సిపాలిటీలో రహదారులు, కాలువల నిర్మాణ కోసం అధికారంలోకి రాగానే యూఎఫ్ఐడిసి ద్వారా రూ. 27 కోట్లు మంజూరు చేశారు. ఈ నిధులను అన్ని వార్డులకు పంచి కాలువలు, రహదారుల పనులు పెద్ద ఎత్తున చేపట్టారు. మున్సిపాలిటీలో సేకరించిన చెత్తను రీసైక్లింగ్ చేసేందుకు బయో మైనింగ్ పరికరాలను ఏర్పాటు చేశారు. తాజాగా వివిధ శాఖల ద్వారా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం మొత్తంగా రూ. 35 కోట్లు మంజూరు కాగా అన్ని వార్డులలో రహదారులు, అంతర్గత కాలువల పనులు చేపట్టారు. అదేవిధంగా 8 పార్కులను అభివృద్ధి చేసేందుకు ఈ నిధులను కేటాయించారు. ఇది మాత్రమే కాకుండా ఎమ్మెల్యే తన ప్రత్యేక నిధుల నుంచి, అలాగే మున్సిపాలిటీ ఫండ్ ద్వారా కూడా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. ఇక పట్టణంలో వార్డుల వారీగా విద్యుతీకరణ కార్యక్రమాలు చేపట్టి కొత్త స్తంభాలు, కాలం చెల్లిన వైర్లను తొలగించి కొత్త వైర్లు ఏర్పాటుచేసి విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపారు. ఇవి కాకుండా తాజాగా పరిగి రోడ్డు విస్తరణ కార్యక్రమం కూడా చేపట్టడం గమనార్హం. షాద్ నగర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో చిత్తశుద్ధితో ముందుకు సాగుతూ అనుకున్నది సాధించి ప్రగతి వెలుగులు పంచడంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముందున్నారు. ఈ క్రమంలో సర్వేలు కూడా ఆయనకు అనుకూలంగా వస్తూ కాంగ్రెస్ పవనాలు ఎక్కడ చూసినా వార్డుల్లో కనిపించడం విశేషం. ఈ ఘనత కచ్చితంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మాత్రమే దక్కుతుంది అనేది వాస్తవం. ప్రస్తుతం అభివృద్ధికి ఓటు వేయాలన్న ప్రజాసంకల్పం పటిష్టం అయింది..

## పోలింగ్ విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### పీ.ఓల శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్,అబ్జర్వర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 03 నేటి శుభోదయ: మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 11న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై ప్రిసైడింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ అంకిత్,ఎన్నికల పరిశీలకులు సీహెచ్.సత్యనారాయణ రెడ్డి సూచించారు.ఎలాంటి సందేహాలు ఉన్నా, ముందుగానే నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. ఆర్మూర్ లోని క్షత్రియ ఫంక్షన్ హాల్ లో ప్రిసైడింగ్,సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణ విధులపై మాస్టర్ ట్రైనర్ చే మంగళవారం అవగాహన కల్పించారు.శిక్షణ తరగతులను సందర్శించిన సందర్భంగా అదనపు కలెక్టర్,అబ్జర్వర్లు పీ.ఓ,ఏ.పీ.ఓలకు కీలక సూచనలు చేశారు.హ్యాండ్ బుక్ లో పొందుపర్చిన అంశాలను క్షుణ్ణంగా చదివి పోలింగ్ విధులపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు.ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పోలింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకోవాలని,ఎన్నికల సంఘం మార్గదర్శకాలు,నిబంధనల గురించి తెలుసుకోవాలని అన్నారు.పి.ఓలు చేపట్టాల్సిన చర్యలు,నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి క్లుప్తంగా వివరించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయాలని,తప్పులు జరిగితే క్రమ శిక్షణ చర్యలకు గురి కావాల్సి ఉంటుందని అన్నారు. ఓటరు జాబితాలో పేరు ఉంటేనే ఓటు హక్కు వినియోగించుకునేందుకు అనుమ తించాలని సూచించారు.సమయ పాలన పక్కాగా పాటించాలని,డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ మెటీరియల్ తీసుకునే సమయంలో జాగ్రత్తగా పరిశీలించుకోవాలని అన్నారు.పోలింగ్ స్టేషన్ వద్ద బి.ఎల్.ఓ సహాయక కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు.ఓటరు స్లిప్ ఐడి కాదని,ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 18 రకాల ఐడి కార్డులలో ఏదైనా ఒక దానిని ఓటరు తీసుకురావచ్చని తెలిపారు.ఈ విషయమై విస్తృత స్థాయిలో ఓటర్లకు అవగాహన



కల్పించాలని అన్నారు.రిపోలింగ్ కు ఆస్కారం లేకుండా,ప్రశాంత వాతావరణంలో సజావుగా పోలింగ్,కౌంటింగ్ ప్రక్రియలు పూర్తయ్యేలా జాగ్రత్తగా ఎన్నికలు జరపాలని సూచించారు.శిక్షణ తరగతులలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ,పీ.ఓలు,ఏ.పీ.ఓలు,స్థానిక అధికారులు పాల్గొన్నారు.అనంతరం పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్,కౌంటింగ్ హాల్,స్ట్రాంగ్ రూమ్ లను ఎన్నికల పరిశీలకులు సీహెచ్ సత్యనారాయణ రెడ్డి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

## రంప ఎర్రంపాలెంలో ప్రకృతి వ్యవసాయ భూమి నమోదు,అవగాహన



గోకవరం-నేటిశుభోదయం.: మండలం లోని రంప ఎర్రంపాలెం యూనిట్ పరిధిలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మంగళవారం రైతుల పొలాల వద్దకు వెళ్లి, వారి భూములను ప్రకృతి వ్యవసాయ సాగు కింద నమోదు చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది రైతులకు పలు సూచనలు చేశారు. ప్రధానంగా పంటలకు సకాలంలో అందవలసిన పోషకాల గురించి వివరించారు. రసాయన ఎరువులపై ఆధారపడకుండా, స్థానికంగా దొరికే వనరులతో తయారు చేసుకున్న సేంద్రియ ఎరువులను సరైన పద్ధతిలో, సరైన సమయంలో ఎలా అందించాలో రైతులకు అవగాహన కల్పించారు. భూమి సారాన్ని కాపాడుకుంటూ, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించేందుకు ప్రకృతి వ్యవసాయమే మార్గమని వారు తెలిపారు. యాప్ ద్వారా రైతుల భూమి వివరాలు, పంటల వివరాలను నమోదు ప్రక్రియను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ఇల్లపు సోమేశ్వరి, జాజుల సూరి కుమారి, ఆకుల దొరబాబు, కర్ణం మాధవి, కొండేపూడి సుష్మ, స్థానిక రైతులు పాల్గొన్నారు.




## ఫిబ్రవరి 10 లోపు క్రిస్టియన్ నిరుద్యోగ యువతకు ప్లంబర్ కోర్సు గడువు

### జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు

మంథని/పెద్దపల్లి, ఫిబ్రవరి -03 నేటి శుభోదయ: ఫిబ్రవరి 10 లోపు క్రిస్టియన్ నిరుద్యోగ యువతకు ఉచితంగా ప్లంబర్ కోర్సు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ ఆదేశాల మేరకు, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, ఎస్.సి.సి.ఎల్, స్కూల్ బిల్డింగ్ , ఎన్టిపిసి గోదావరిఖని ద్వారా నిరుద్యోగ క్రిస్టియన్ మైనారిటీ యువతకు 90 రోజుల పాటు ప్లంబర్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని అన్నారు. క్రిస్టియన్ / రోమన్ కాథలిక్ / ఆంగ్లో-ఇండియన్,సంబంధిత తహసిల్దార్ ద్వారా జారీ చేయబడిన బిసి-సి కుల ధృవీకరణ పత్రము తప్పనిసరిగా జత చేయాలని లేదా బాప్టిస్మ్ సర్టిఫికేట్ తో పాటు సెల్ఫ్ డిక్లరేషన్ రు.10/- ల బాండ్ పేపర్ తో తప్పనిసరిగా ఇవ్వాలని, అభ్యర్థుల వయసు 18 నుండి 45 లోపు ఉండాలని అన్నారు. దరఖాస్తుదారుల తల్లి తండ్రుల సంవత్సర అదాయం రూరల్ లో రూ.1,50,000/- లక్షలు, అర్బన్ లో 2 లక్షలకు మించ కూడదని, 7 వ తరగతి చదివి ఉండాలని, అధార్ కార్డు / వోటర్ ఐ.డి. కార్డు తప్పని సరిగా కలిగి ఉండాలని, ఏదైనా ప్రభుత్వ రంగ సంస్థలలో పైన తెలిపిన ప్లంబర్ కోర్సు లో ఇంతకుముందు శిక్షణ తీసుకొని ఉన్నవారు అర్హులు కారని అన్నారు .అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఫిబ్రవరి 10 సాయంత్రం ఐదు గంటల లోపు కలెక్టరేట్ లోని ఫస్ట్ ఫ్లోర్ రూమ్ నెంబర్ 232 నందు గల మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలని, నిరుద్యోగ క్రిస్టియన్ మైనారిటీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# పని ప్రదేశాలల్లో మహిళల పై లైంగిక వేదింపుల నిరోధక చట్టం కమిటీలు ఏర్పాటు చేయాలి

### జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ రావు

మంథని/పెద్దపల్లి,ఫిబ్రవరి 03 నేటి శుభోదయ: పని ప్రదేశాలల్లో మహిళల పై లైంగిక వేదింపుల నిరోధక చట్టం అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు రంగాలల్లో పని చేస్తున్నటువంటి మహిళల పై పని ప్రదేశాలల్లో లైంగిక వేదింపుల నివారణ కొరకు 10 మంది మహిళలలు అంతకు మించి పని చేస్తున్న ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలల్లో చట్ట ప్రకారం కమిటీలు ఏర్పాటు చేయాలని ,పని ప్రదేశంలో మహిళల పై లైంగిక వేదింపుల నిరోధక చట్టం - 2013 ప్రకారం అంతర్గత కమిటీలు ఏర్పాటు చేసి అట్టి కమిటీ సభ్యుల పేర్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వెబ్ పోర్టల్ http://she-box.tgwdcw.in నందు నమోదు చేసి ఫిబ్రవరి 20 లోగా కమిటీలు ఏర్పాటు చేయాలని. లేనియెడల సంబంధిత అధికారికి, సంస్థ యాజమాన్యానికి చట్ట ప్రకారం జరిమానా విధించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేపట్టిన 'మిషన్ 10వ తరగతి'పోస్టర్‌ను ఆవిష్కరించి వివరించిన డి.ఎం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 03 నేటి శుభోదయ: మంగళవారం ప్రభుత్వ పాఠశాల పీఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ డొంకేశ్వర్ లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన "మిషన్ 10వ తరగతి" కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించి దాని గురించి డిఎం వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన "మిషన్ 10వ తరగతి" కార్యక్రమం అభినందనీయమని డి ఎం నగేష్ తెలిపారు.చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని,ప్రతిభవంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు గొప్ప



ప్రోత్సాహమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నారు.రాష్ట్రంలో మొట్ట మొదటి స్థానాన్ని పొందిన విద్యార్థికి రూ.5 లక్షలు,రెండవ స్థానానికి రూ.3 లక్షలు,ప్రతి జిల్లా టాపర్‌కు రూ.2 లక్షలు,119 అసెంబ్లీ ప్రతి నియోజకవర్గ టాపర్లకు రూ.1 లక్ష చొప్పున,అలాగే 612 మండలాలలో టాపర్లకు రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 2026 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థిని విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు.సర్పంచ్ అనిత శ్రీనివాస్ మాట్లాడుతూ..ప్రభుత్వంతో పాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలు విద్యారంగానికి తోడ్పడటం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ డి ఎం నగేష్,గ్రామ సర్పంచ్ అనిత శ్రీనివాస్,స్కూల్ హెడ్మాస్టర్ సురేష్ కుమార్,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూతలపెట్టిన హైందవ భక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



గోకవరం-నేటిశుభోదయ.: జగ్గంపేట అభివృద్ధి ప్రదాత జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ ఇర్రిపాకలో హైందవ భక్తి కార్యక్రమం తలపెడుతున్నారని, ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు ఆహ్వానితులేనని ఆపార్టీ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఇర్రిపాక హైందవ భక్తి కార్యక్రమానికి ఊరురా పోస్టర్లు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ స్వగ్రామైన ఇర్రిపాక రాజకీయ కేంద్రంగానే కాకుండా ఆధ్యాత్మిక విరాజిల్లెటట్టు జ్యోతుల నెహ్రూ ఇర్రిపాకకు గుర్తింపు తీసుకువచ్చారని,ఏలేరు నది ఒడ్డున మరో బృహత్తరమైన హైందవ భక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ నెల 7, 8,9తేదీలలో తిరుపతి వేద పండితులచే శ్రీ శ్రీనివాస కళ్యాణం, అన్నవరం వేద పండితులతో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, శ్రీశైలం వేద పండితులచే శ్రీ శివపార్వతుల కళ్యాణం జరిపించేందుకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారన్నారన్నారుఇందులో భాగంగా నియోజవర్గంలోని ప్రతి గ్రామానికి పోస్టర్లు అతికించే



కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కుల, మత, ప్రాంత, రాజకీయ పార్టీలకు అతీతంగా తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర, మండల టిడిపి నాయకులు దాసరి సీతారామకృష్ణ, దేవస్థానం మాజీ చైర్మన్ బద్దిరెడ్డి బాబి, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మండిగ గంగాధర్, తంటికొండ మాజీ ఎంపీటీసీ గద్దం బాబు, గోకవరం మండల టిడిపి మీడియా కో..ఆర్డినేటర్, కృష్ణునిపాలెం పార్టీ అధ్యక్షులు కొంగరపు రాజు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బీ ఫారాల అందచేత



నారాయణఖేడ్ ఫిబ్రవరి 03 నేటి శుభోదయ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నారాయణఖేడ్ శాసనసభ్యుడు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్వగృహంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు పార్టీ బీఫారాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షేట్కార్, నారాయణఖేడ్ శాసనసభ్యుడు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు టిజిఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని అభ్యర్థులకు బీఫారాలను అందజేశారు.

**నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో**

**1వ వార్డు:** మేటి సంగోండా మాధవి ప్రసాద్
**2వ వార్డు:** సురేఖ విట్టల్
**3వ వార్డు:** మఠం శైలజ ఆనంద్
**4వ వార్డు:** దారం శంకర్ సెట్
**5వ వార్డు:** కర్ర మహేష్ చౌహాన్
**6వ వార్డు:** భగవాన్ లక్ష్మణ్
**7వ వార్డు:** సాగర్ శేట్కర్
**8వ వార్డు:** నగేశ్ కుమార్ షేట్కార్,**9వ వార్డు:** బాణాపురం రాజు,
**10వ వార్డు:** ఫర్హానా బేగం
**11వ వార్డు:** చీలపల్లి రుక్మిణి గోపాల్ రెడ్డి
**12వ వార్డు:** షారుక్ ఖాన్
**13వ వార్డు:** వివేకానంద
**14వ వార్డు:** షాజియా
**15వ వార్డు:** అస్మా ఫర్విన్

అభ్యర్థులకు పార్టీ బీఫారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగింపు వేడుకలో పాల్గొన్న కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి



గజ్వేల్ నియోజకవర్గం జనవరి 03 2026 నేటి శుభోదయ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని కైలాస పురం కాచారం గ్రామం లో శ్రీ రేణుక వాసవి బసవలింగేశ్వర దేవాలయం 29వ వార్షికోత్సవం మరియు అన్నపూర్ణ అన్న సత్రం 30వ వార్షిక మహోత్సవ ఫలహార పండుగ ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొనీ పూజా కార్యక్రమాలు నిర్వహించారు తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్పర్సన్ శ్రీమతి బండ్రు శోభారాణి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి గత మూడు దశాబ్దాలుగా దేవాలయ నిత్య పూజాకాంకర్యాలు నిర్వహిస్తూ సరైన మార్గం లేని ఈ దేవాలయానికి ఎంతో మంది భక్తులను ఆహ్వానిస్తూ అమ్మవారి ఆశీర్వాదాన్ని అందజేస్తున్న వారి సతీమణి శ్రీమతి విజయలక్ష్మినీ కూడా అభినందిస్తూ ఎంతో మహిమాన్వితమైన ఈ దేవాలయాన్ని నేను పలుమార్లు సందర్శించి ప్రతి మంగళవారం జరిగే ప్రత్యేక పూజా కార్యక్రమాలకు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఈ దేవాలయానికి వచ్చి కమ్మవారి పూజలో పాల్గొంటే కొంగుబంగారమై కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధిగాంచిందని భక్తుల నమ్మకం అని తెలిపారు . కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నీలం పద్మ , ×ు=జ× సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు సామా ప్రశాంతి, ఆలేరు మున్సిపాలిటీ ఏడవ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి బీజన బాలమణి భాస్కర్ , మాజీ ఎంపీపీ దడిగ యిస్తారి , యాదగిరిగుట్ట స్థానిక నాయకులు సిద్దంకి బాల్రెడ్డి , ధర్మారెడ్డి గూడెం సర్పంచి కొల్లూరు రాజయ్య, నాచారం లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం వాసవి కన్యక కన్యకా పరమేశ్వరి నిత్యానదాన సత్రం అధ్యక్షులు కొమురవెల్లి శంకరయ్య గుప్తా , గజ్వేల్ ఏఎంసీ మార్కెట్ డైరెక్టర్ సముద్రాల హరినాథ్ గుప్తా, ఆలేరు ఆర్యవైశ్య సంఘం నాయకులు బెజ్జాల విశ్వనాథం గుప్తా, మార్కండేయ భక్త బృందం సభ్యుడు పాండు మరియు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధి, ప్రజా సేవే లక్ష్యం

### కౌన్సిలర్ అభ్యర్థి గాజుల భారతమ్మ చంద్ర మౌళి

### 17వ వార్డ్ లో కాంగ్రెస్ అభ్యర్థి, నాయకులు ఇంటింటి ప్రచారం



గజ్వేల్ నియోజకవర్గం జనవరి 03 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గాజుల భారతమ్మ చంద్రమౌళి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను నేరుగా కలుసుకొని హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆశీర్వాదంతో, పార్టీ కార్యకర్తల మద్దతుతో 17వ వార్డు అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పాలన అంటేనే ప్రజా పాలన అని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజల విశ్వాసం గెలుచుకుందని గుర్తుచేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ వార్డులో ఎలాంటి అభివృద్ధి జరగలేదని,ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నది అన్న చందంగా తయారైందని, గజ్వేల్ పాతబస్తీ లో ఎన్నో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు మమ్మల్ని ఆదరించి గెలిపిస్తే ఆదర్శవంత వార్డ్ గా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు ఇన్చార్జిలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట మున్సిపల్ 10వ వార్డులో చైర్మన్ అభ్యర్థి గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ గారు కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవ విజయం



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 3 (నేటి శుభోదయ) యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ఆశీస్సులతో ఈ ఏకగ్రీవ విజయం సాధించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా మాట్లాడిన చైర్మన్ అభ్యర్థి గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ , మున్సిపాలిటీలోని 10వ వార్డుతో పాటు మిగతా 11 వార్డులను కూడా సమగ్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. బీర్ల ఐలయ్య సహకారంతో ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ శాలువా కప్పి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణంలోని అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో విజయం సాధించి, చైర్మన్‌గా పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడి అరెస్టు



శేరిలింగంపల్లి,ఫిబ్రవరి3(నేటి శుభోదయ):వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని పట్టపగలు గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని చందానగర్ పోలీసులు,సైబరాబాద్ ఎస్ఓటీ,సీసీఎస్ బృందాలతో కలిసి అరెస్ట్ చేశామని చందానగర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో శేరిలింగంపల్లి



ఏసీపీ సిహెచ్ వై.శ్రీనివాస్ కుమార్ తెలిపారు.చందానగర్ పోలీసులకు రెండు చైన్ స్నాచింగ్లకు సంబంధించి రెండు వేర్వేరు ఫిర్యాదులు అందాయన్నారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.ఈ నెల 31వ తేదీ మధ్యాహ్నం బీహెచ్ఈఎల్ ఓల్డ్ ఎంఐజీ కాలనీ పరిధిలోని రామాలయం టెంపుల్ రోడ్డులో నడుచుకుంటూ వెళ్తున్న 72 ఏళ్ల వృద్ధ మహిళ మెడలోని బంగారు గొలుసును తెంచుకుని నిందితుడు పరారయ్యాడన్నారు.అదే సమయంలో సమీపంలోనే మరో 73 ఏళ్ల వృద్ధ మహిళను అడ్డగించి ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కొని అక్కడి నుంచి పారిపోయాడు. సాంకేతిక ఆధారాల సాయంతో నిందితుడు రంగారెడ్డి జిల్లా లింగంపల్లి గోపినగర్‌కు చెందిన డి.రాజేష్ (32)గా గుర్తించామని తెలిపారు.నిందితుడిని అదుపులోకి తీసుకుని, చోరీకి గురైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.శేరిలింగంపల్లి జోన్ డీసీపీ సీహెచ్.శ్రీనివాస్,ఐపిఎస్.,ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్,క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి పర్యవేక్షణలో శేరిలింగంపల్లి జోన్ అడిషనల్ డీసీపీ ఉదయ్ రెడ్డి నేతృత్వంలో ఈ కేసును ఛేదించారు.అతి తక్కువ సమయంలో కేసును ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేయడంతో పాటు చోరీ సొత్తును రికవరీ చేసిన సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి మృతి



మంథని, ఫిబ్రవరి-03 నేటి శుభోదయ: మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి మంగళవారం ఉదయం కన్నుమూశారు. హైదరాబాద్ లో ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన తీవ్ర అస్వస్థతకు గురై తుదిశ్వాస విడిచారు.1994 లో మంథని ఎమ్మెల్యేగా టీడీపీ నుంచి పోటీ చేసి గెలిచారు. అప్పటికీ స్పీకర్ పదవిలో ఉన్న దుద్దిళ్ల శ్రీపాద రావుపై విజయం సాధించారు. స్వగ్రామమైన ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ సర్పంచిగా రాజకీయ అరంగేట్రం చేసిన ఆయన అక్కడి నుంచే ఎంపీటీసీగా గెలిచి ముత్తారం మండల పరిషత్ అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డారు. అనంతరం 1994 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం లభించింది. ఎన్టీఆర్ ప్రభంజనంలో గెలిచిన ఆయన 1999 ఎన్నికల్లో శ్రీపాద రావు తనయుడు ప్రస్తుత ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతిలో ఓటమి చవిచూశారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో టీడీపీ టికెట్ ఇవ్వకపోవడంతో రెబల్ గా పోటీ చేసి టీడీపీ అభ్యర్థి ఓటమికి కారకుడయ్యాడు. ఆ తరువాత వరుసగా మూడోసారి ఓటమి చవి చూసిన ఆయన టీఆర్ఎస్ పార్టీలో చేరినా, చివరి నిమిషంలో పార్టీ టికెట్ దక్కకపోవడంతో బీజేపీ లో చేరారు. ప్రస్తుతం బీజేపీలో ఆయన కుమారుడు చురుకైన భూమిక నిర్వర్తిస్తున్నారు. ఆయన మృతిపై మంత్రి శ్రీధర్ బాబు, పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం మంథని గోదావరి తీరంలో ఆయన అంతిమ సంస్కారం ఉంటుందని కుటుంబ సభ్యులు ప్రకటించారు.

## కాలేజీ అభివృద్ధిలో భాగస్వామ్యమైన పాలాది శ్రీనివాస్




కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలం కొత్తపేట జూనియర్ కాలేజీకి అవసరమైన సౌండ్ సిస్టాన్ని పాలాది శ్రీనివాస్ అందించి తన సేవాభావాన్ని చాటుకున్నారు. కాలేజీలో సభలు, విద్యా కార్యక్రమాలు, సాంస్కృతిక వేడుకల నిర్వహణకు సరైన సౌండ్ సిస్టం లేక యాజమాన్యం, అధ్యాపకులు ఎన్నో రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పాలాది శ్రీనివాస్ ముందుకు వచ్చి సౌండ్ సిస్టాన్ని అందజేయడంతో వారి ఎదురుచూపులకు ముగింపు లభించింది.ఆయన అందించిన సౌండ్ సిస్టంతో ఇకపై కాలేజీలో జరిగే అన్ని కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా, హుందాగా నిర్వహించుకునే అవకాశం ఏర్పడిందని కాలేజీ యాజమాన్యం పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో ఇటువంటి సౌకర్యాలు ఎంతో దోహదపడతాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పాలాది శ్రీనివాస్ గారికి యాజమాన్యం, అధ్యాపకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, విద్యార్థులు తట్టేపల్లి నరసింహ, దానగళ్ళ మహేష్, పారాసాని శివ, కాడెమోని నాగేష్, శివ నాగేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి

### స్వశక్తి మహిళా సంఘాలకు రుణాల పంపిణీ మరింత పెంచాలి

### బ్యాంకర్లతో డీసీసీ డీ.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/పెద్దపల్లి, ఫిబ్రవరి-03 నేటి శుభోదయ: ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బ్యాంకర్లతో డీసీసీ ,డీ.ఎల్.ఆర్.సి సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు రుణాల పంపిణీ పెంచాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్రింద విజయవంతంగా నడుస్తున్న వ్యాపార యూనిట్లకు ప్రచారం కల్పించాలని అన్నారు. వి హబ్ త్వరలో అందుబాటులో



వస్తుందని, మహిళలు మరింత వ్యాపార రంగంలో ఎదిగేందుకు బ్యాంకుల కూడా ముందుకు రావాలని అన్నారు. 2025-26 లో జిల్లాలోని రైతులకు పంట రుణాల క్రింద 1916 కోట్లు పంపిణీ లక్ష్యానికి గాను 1471 కోట్ల పంపిణీ చేశామని, వ్యవసాయ టర్మ్ రుణాల క్రింద 651 కోట్ల పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీ పై దృష్టి సారించాలని అన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ లకు. 2025-26 లో 1215 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా 926 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. 5 వేల 111 స్వశక్తి సంఘాలకు 361 కోట్ల 60 లక్షలు బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. మెప్మా క్రింద నిర్దేశించుకున్న లక్ష్యం కంటే అదనంగా 494 సంఘాలకు 63 కోట్ల 2 లక్షల రూపాయల రుణం పంపిణీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మహిళా సంఘాలకు పంపిణీ చేసిన రుణాలు రికవరీ పై కూడా శ్రద్ధ పెట్టాలని, ఎక్కడా ఎన్.పి.ఏ రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పీఎం స్వానిధి క్రింద వీధి వ్యాపారులకు రుణ పంపిణీ నిర్దేశిత లక్ష్యం ప్రకారం జరగాలన్నారు. రుణాలు చెల్లించిన వీధి వ్యాపారులకు మరో విడత రుణాలు అందించాలని కలెక్టర్ సూచించారు. యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో వాడుకోవాలని అన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద 8 కోట్ల 57 లక్షల సబ్సిడీతో 119 యూనిట్ల, స్టాండ్ అప్ ఇండియా క్రింద 5 కోట్ల 17 లక్షల సబ్సిడీతో 57 యూనిట్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ముద్ర రుణాల కింద 14,718 మందికి 173 కోట్ల రూపాయలు అందించామన్నారు. చిన్న ఆహార శుద్ధి కేంద్రాల ఏర్పాటులో భాగంగా జిల్లాలో 74 దరఖాస్తులను ఆమోదించి రుణాలు పంపిణీ చేశామని, మరో 37 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని వీటిని పరిశీలించి అర్హులకు రుణాలు పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. పీఎం విశ్వకర్మ స్కీం క్రింద జిల్లాలో 1270 మంది అర్హులైన అభ్యర్థులకు 11 కోట్ల 43 లక్షల రుణాలు పంపిణీ చేశామని అన్నారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్ , వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్ లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఉద్యమ పార్టీ మా విజయాన్ని ఆపలేరు

### శుభప్రద పటేల్




నేటి శుభోదయ వికారాబాద్ 03 ఫిబ్రవరి : వికారాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ నేతలు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఉద్యమకారుడు శుభప్రద్ పటేల్ తీవ్ర ఆరోపణలు చేశారు. వికారాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభ్యర్థులను బయటకు పిలిచి ప్రలోభాలకు గురి చేయడమే కాకుండా, భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. విజయ్ కుమార్ సతీమణి బిఆర్ఎస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా లేరు అని గుర్తుచేసిన శుభప్రద్ పటేల్, ఎవరెక్కడికి వెళ్లినా చివరికి వికారాబాద్ మునిసిపల్‌పై బీఆర్ఎస్ పార్టీ జెండానే ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, ఎంతగా అడ్డంకులు సృష్టించినా బీఆర్ఎస్ విజయాన్ని ఆపలేరని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌లో ఉద్యమ భావనతో పని చేసే అనేక మంది నాయకులు, కార్యకర్తలు ఉన్నారని, బీఆర్ఎస్ అనేది కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాకుండా ప్రజల కోసం పోరాడిన ఉద్యమ పార్టీ అని ఆయన పేర్కొన్నారు. వికారాబాద్ ప్రజలు ఈ విషయాన్ని గమనించి, మరోసారి బీఆర్ఎస్‌కే పట్టం కడతారని శుభప్రద్ పటేల్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు బీ ఫామ్ లను అందజేసిన మాజీ ఎమ్మెల్యే



### గెలుపు గుర్రాలను రంగంలోకి దించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఎన్నికల ఇన్చార్జ్ మాజీ జిల్లా: పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి

నారాయణఖేడ్ ఫిబ్రవరి 03 నేటి శుభోదయ ప్రతినిధి : మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కెసిఆర్) ఆదేశాల మేరకు నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి బీ ఫామ్ లను మంగళవారం అందజేశారు.

1వవార్డు అభ్యర్థిగా ర్యాకల అంజలి గోపాల్.
2వ వార్డు అభ్యర్థిగా మంజుల దుర్గయ్య,
3వ వార్డు అభ్యర్థిగా స్వప్న అభిషేక్ షెత్కార్.
4వ వార్డు అభ్యర్థిగా అభిషేక్ షెత్కార్.
5వ వార్డు అభ్యర్థిగా శేఖర్.
6వ వార్డు అభ్యర్థిగా సతీష్ కుమార్.
7వ వార్డు అభ్యర్థిగా విజయ్ బుజ్జి.
8వ వార్డు అభ్యర్థిగా నాగరాజు.
9వ వార్డు అభ్యర్థిగా జ్యోతి సత్యం చారి.
10వ వార్డు అభ్యర్థిగా సనా సుల్తానా సయ్యద్ ఆసిఫ్.
11వ వార్డు అభ్యర్థిగా వర్ష నగేష్.
12వ వార్డు అభ్యర్థిగా పరశురాం.
13వ వార్డు అభ్యర్థిగా మిట్టు.
14వ వార్డు అభ్యర్థిగా అమీన్ ముజామిల్.
15వ వార్డు అభ్యర్థిగా రుబిన బేగం నజీబ్.
గార్లకు బీ ఫామ్ లను అందజేశారు.

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ ప్రజలు కారుగుర్తుపైన ఓట్లు వేసి మా యొక్క అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

## గడ్కోల్ గ్రామంలో తొలి గ్రామసభ ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి03.: సిరికొండ మండలం గడ్కోల్ గ్రామ పంచయతీలో నూతన పాలకవర్గం ఎన్నికైన తరుణంలో తొలి గ్రామ సభ సర్పంచ్ లతశంకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కావున ఉపసర్పంచ్ సంపత్ రెడ్డి, గ్రామసెక్రెటరీ ముక్తుం వార్డ్ మెంబర్లు, గ్రామ అటవీ శాఖ ఆఫీసర్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యయులు, జీపివో, మరియు హెల్త్ డిపార్ట్మెంట్, అంగన్వాడీ కేంద్రల టీచర్స్, ఐకెపి సిఓలు ఇతర శాఖల ఉద్యోగస్తులు, గ్రామ పెద్ద మనుషులు, పెద్ద ఎత్తున గ్రామప్రజలు ఈ గ్రామసభకు అందరు హాజరై సానుకులంగ భాగస్వాములై విజయవంతంగా సభ జరిగిందిని సర్పంచ్ లతశంకర్ తెలిపారు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఆహార కల్తీని కట్టడి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




మంథని/ భూపాలపల్లి, ఫిబ్రవరి-03 నేటి శుభోదయ:: జిల్లాలో ఆహార కల్తీని కట్టడి చేసి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఆహార తనిఖీ అధికారులు నిరంతర తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో ఆహార తనిఖీ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, వైద్య, విద్యా, పంచాయతి రాజ్, సంక్షేమ శాఖల అధికారులతో జిల్లా స్థాయి ఆహార భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా సంస్థలు, వసతి గృహాలు, హోటళ్లు, భోజనశాలలు తదితర ప్రాంతాల్లో ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలని సూచించారు.ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా ఎక్కడా కల్తీ ఆహారం విక్రయించ బడకుండా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తనిఖీల సందర్భంగా తీసిన ఫోటోలను జిల్లా అధికారుల వాట్సాప్ గ్రూప్‌లో తప్పనిసరిగా పోస్ట్ చేయాలని, తద్వారా పర్యవేక్షణ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. నమూనాలు సేకరించి పరీక్షించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం, అన్ని సంక్షేమ వసతి గృహాల్లో మెనూ తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆహార తనిఖీ అధికారి వరుణ్ రెడ్డి, ఆర్డీఓ హరికృష్ణ, వైద్యాధికారి డా మధుసూదన్, డీఈఓ రాజేందర్, డిపిఓ శ్రీలత, మహదేవపూర్ సీడీపీఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.



## కొత్వాల్ గూడ ఎల్లమ్మ తల్లికి చీర సారే నైవేద్యంగా సమర్పించిన త్రినేత్ర ఫౌండేషన్ చైర్మన్ మాడపతి పరమేశ్వరి నరేందర్






రాజేంద్రనగర్,ఫిబ్రవరి03(నేటి శుభోదయ): కొత్వాల్ గూడ గ్రామంలో ఎల్లమ్మ తల్లికి ప్రత్యేకంగా బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించిన్న దానికి అమ్మవారికి చీర సారే నైవేద్యంగా సమర్పించడం జరిగిందని త్రినేత్ర ఫౌండేషన్ చైర్మన్ మడపతి పరమేశ్వరి నరేందర్ తెలిపారు.అంతేకాకుండా బోనాలు సమర్పించిన మహిళా మణులకు ప్రత్యేకంగా పసుపు బొట్టు ఇచ్చి ఆశీర్వాదం పొందడం జరిగిందన్నారు.ఎల్లమ్మ తల్లి కొత్వాల్ గూడ డివిజన్ గ్రామం ప్రజలందరికీ ఎల్లవేళలా సుభిక్షంగా చూడాలని ఆమె వారిని ప్రార్థించడం జరిగిందన్నారు.

## మండలాధికారులను కలిసిన పంచాయతీ పాలకవర్గం




నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 03.: సిరికొండ మండలం ముషీర్ నగర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఎంపీడీవో మనోహర్ రెడ్డిని, మరియు తహసీల్దార్ ని మర్యద పూర్వకంగ కలిసి శాలువలతో సన్మానించరు. అలగే మా గ్రామ ఆభివృద్ధిలో మాతో పాటు తోడ్పడలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిపావత్ లస్కర్ నాయక్, ఉప సర్పంచ్ ధోనిమోహన్, వార్డు సభ్యులు గురిజెల నరేందర్, బట్టు పిరు, గుగ్లోత్ భూపాతి, గ్రామ కార్యదర్శి మెగావత్ మోహన్ పాల్గొన్నారు.

# నగర అభివృద్దే ధ్యేయంగా బిజెపి సర్కార్ పనిచేస్తుంది

### అధికార దాహం కోసం కాంగ్రెస్ పార్టీ ఎంత నీచానికైనా పాల్పడుతుంది
### 34వ డివిజన్లో మున్సిపల్ కార్పొరేషన్ తొలి ప్రచారాన్ని ప్రారంభించిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 03 నేటి శుభోదయ: నగర అభివృద్దే ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో తన శక్తి వంచన లేకుండా పనిచేస్తుందని ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు.నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో



భాగంగా 34 వ డివిజన్లో ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం బిజెపి పార్టీ పనిచేస్తుందని అన్నారు.ఒక్కసారి ఇందూరు ప్రజలు బిజెపికి ఎందుకు ఓటెయ్యాలి కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేయొద్దో ఆలోచించుకొని మరీ ఓటు వేయాలన్నారు.ఎన్నికల ముందు దేవతలపై ఒట్టేసి గెలిచిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత హిందూ దేవతలపై అవమానకరంగా మాట్లాడడం ఆయన విజ్ఞతకే వదిలి వేస్తున్నామని అన్నారు.రాబోయే ఎన్నికల్లో ఆ దేవతలే కాంగ్రెస్ పార్టీకి తగిన విధంగా బుద్ధి చెప్తారని ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు.కాంగ్రెస్ పార్టీ గతంలో అసెంబ్లీ ఎన్నికల్లో ముందు ఇచ్చిన హామీల్లో 2000 వచ్చే పింఛన్ దారులకు 4000 చేస్తామని,4000 వచ్చే పెన్షన్దారులకు 6000 ఇస్తామని ప్రకటించి ఆ పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు వేయడానికి వచ్చే కాంగ్రెస్ అభ్యర్థులను నిలదీయాలని అన్నారు.చదువుకునే వారికి స్కూటీలు అందిస్తామని చెప్పి కనీసం సైకిల్ కూడా కొని ఇవ్వలేని దుర్మార్గపు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన దుయ్యబట్టారు.కేంద్రం నుంచి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను పేర్లు మార్చి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్టుగా ప్రజలతో నమ్మబలుకుతున్నారని వారి మాటలను నమ్మకూడదని అన్నారు.కాంగ్రెస్ రెండు సంవత్సరాల పరిపాలనలో నిజామాబాద్ అభివృద్ధికి ఏ రకంగా కృషి చేశారో సమాధానం చెప్పి మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడగాలని విమర్శించారు.ఇందూరు అనగానే కొందరిలో వణుకు పుట్టుకొస్తుందని ఆయన అన్నారు.తాను ఎమ్మెల్యేగా గెలిచి రెండు సంవత్సరాలు అవుతున్న ఏ ఒక్క రోజు కూడా విశ్రాంతి తీసుకోకుండా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి ఎవరికి ఏ కష్టం వచ్చినా వారి సమస్యలు పరిష్కరిస్తూ వచ్చానని ఆయన అన్నారు.రాజకీయాల్లో మొఖం కూడా తెలియని ఒక అభ్యర్థి మేయర్ పీఠం కోసం ఏకంగా 8 కోట్ల పై చిలుకు ఆస్తి పన్ను కట్టి ఇన్ని రోజులు ఈ ప్రభుత్వ సొమ్మును కాజేసి ఇప్పుడు కేవలం మేయర్ పదవి కోసం మాత్రమే ఈ పన్ను కట్టడం వెనక కాంగ్రెస్ నేతలకు పదవులపై ఉన్న వ్యామోహాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ బిజెపి అభ్యర్థి శ్రీమతి బంటు ప్రీతి,బంటు ప్రవీణ్,వనిత,ముందడ పవన్,డివిజన్ నాయకులు పెద్ద ఎత్తున డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## పాలమూరు నుంచే జాతీయ అధ్యక్షుడి తెలంగాణ తొలి పర్యటన


### నితిన్ నబిన్ పర్యటన ఏర్పాట్లపై కీలక చర్చ
### రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుతో బీజేపీ నాయకుడు శ్రీధర్ యాదవ్ భేటీ



రాజేంద్ర నగర్,ఫిబ్రవరి3(నేటి శుభోదయ):భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తెలంగాణ రాష్ట్రంలో తొలి పర్యటనగా పాలమూరు జిల్లాకు రానున్న నేపథ్యంలో ఏర్పాట్లపై కీలక చర్చ జరిగింది. నేడు జరిగే ఈ పర్యటన ఏర్పాట్ల విషయమై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుతో బీజేపీ నాయకుడు శ్రీధర్ యాదవ్ సమావేశమై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడి పర్యటన షెడ్యూల్,సభల నిర్వహణ,కార్యకర్తల సమన్వయం,భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.పాలమూరు జిల్లా నుంచి ప్రారంభమయ్యే ఈ పర్యటనను చారిత్రాత్మకంగా విజయవంతం చేయాలనే లక్ష్యంతో పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేయాలని నాయకులు నిర్ణయించినట్లు వెల్లడించారు.తెలంగాణలో బీజేపీ బలోపేతానికి ఈ పర్యటన కీలకమని,ప్రజల్లో పార్టీ విధానాలను మరింత బలంగా తీసుకెళ్లేందుకు ఈ పర్యటన దోహదపడుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. జాతీయ అధ్యక్షుడి పర్యటనను విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని పార్టీ శ్రేణులకు సూచనలు ఇచ్చినట్లు సమాచారం.

## ‘రైతుల భూమి హక్కులకు భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది..’

### ‘ప్రభుత్వ రాజముద్రతో క్యూఆర్ కోడ్స్ తో కూడిన పాస్ బుక్స్ అందజేత’
### 654 మంది రైతులకు కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ
### రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం బొల్లెద్దుపాలెం, గరగళంపాలెం గ్రామంలో రీ సర్వే చేయబడి ప్రభుత్వం నూతనంగా జారీచేసిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను గ్రామ సచివాలయం వద్ద రెవెన్యూ అధికారులతో కలిసి 654 మంది రైతులకు రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అందజేశారు. టిడిపి జిల్లా అధ్యక్షులు, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి తో కలిసి రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజా సంక్షేమమే ముఖ్య లక్ష్యంగా పాలన సాగిస్తుందన్నారు..రెవెన్యూ సంబంధిత సమస్యలను తగ్గించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే పూర్తయిన గ్రామాల్లో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు ను పంపిణీ చేయడమైంది. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కృషి చేస్తోందని తెలిపారు. రైతుల భూమి హక్కులకు భరోసా కల్పించడమే లక్ష్యంగా, పూర్తి పారదర్శకతతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. గతంలో ఉన్న లోపాలను సరిదిద్దుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,జనసేన, తెలుగుదేశం,బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆర్మూర్ ను అవినీతి అడ్డాగా మార్చిన కాంగ్రెస్,బిజెపి

### - మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 03 నేటి శుభోదయ: కాంగ్రెస్,బీజేపీల మధ్య అక్రమ సంబంధం ఉందని,ఢిల్లీలో కుస్తీ గల్లీలో దోస్తీ అన్నట్లుగా ఈ రెండు పార్టీల వైఖరి ఉందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం ఆర్మూర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కేసీఆర్ పాలనలో అభివృద్ధిలో దూసుకెళ్లిన ఆర్మూర్‌ను కాంగ్రెస్,బీజేపీ నేతలు అవినీతి అడ్డాగా మార్చారని ఆరోపించారు.బీఆర్ఎస్ పథకాలను తమవిగా చెప్పుకోవడం సిగ్గుచేటని పేర్కొన్న ఆయన,నిధులు తెచ్చే దమ్ము లేని కత్తెర బ్యాచ్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.కేసీఆర్ హయాం ఆర్మూర్‌కు స్వర్ణయుగమైతే,ప్రస్తుత కాంగ్రెస్ పాలనతో రాతియుగం వచ్చిందని వ్యాఖ్యానించారు.తాను ఎమ్మెల్యేగా ఉన్న పదేళ్లలో వందల కోట్ల నిధులతో ఆర్మూర్ అభివృద్ధి చేశానని,మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కారు గుర్తే ప్రజల ఎంపిక అవుతుందని జీవన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రతినిధిగా గన్ రాజ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 03 నేటి శుభోదయ: టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు నిజామాబాద్ కాంగ్రెస్ కమిటీ తరపున ఎలక్షన్ కమిషన్‌కు వారధిగా కాపుకర్ గన్‌రాజ్ ను నియమించారు.కాంగ్రెస్ పార్టీ ప్రతినిధిగా ఎన్నికలకు సంబంధించిన అధికారిక వ్యవహారాలు,ఎలక్షన్ కమిషన్‌తో సంప్రదింపులు,ఎన్నికల ప్రక్రియలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం సహా అన్ని అంశాలను ఆయన పర్యవేక్షించనున్నారు.

## మున్సిపల్ పీఠంపై గులాబీ జెండా ఎగరడం ఖాయం

### గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుంది.
### 7వ వార్డు అభ్యర్థి ఎన్.సీ. సంతోష్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించండి.



గజ్వేల్ నియోజకవర్గం 03 ఫిబ్రవరి 2026: నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించి, మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఎన్.సీ. రాజమౌళి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు (ఎర్రవల్లి, సింగారం) లో జరిగిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి ఎన్.సీ. సంతోష్ కుమార్ కు తమ అమూల్యమైన ఓటును ‘కారు’ గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని, ముఖ్యంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని రాజమౌళి గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రతి వార్డులో నాణ్యమైన సీసీ రోడ్లు, ఇంటింటికి నల్లా కనెక్షన్, విద్యుత్ దీపాలు, గజ్వేల్ రింగ్ రోడ్, మోడ్రన్ బస్టాండ్. విద్యార్థులకు మెరుగైన విద్య కోసం ఎడ్యుకేషనల్ హబ్, మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు, కెసిఆర్ కిట్, బీసీ బంధు. మహతి ఆడిటోరియం నిర్మాణం. ఇలా ఎన్నో పథకాలు అందించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ప్రజలంతా ఏకమై కారు గుర్తుకు ఓటు వేసి, మున్సిపాలిటీలోని 20 మంది కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరం




నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 03.: సిరికొండ మండలంలోని కొండపుర్ గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధి పరీక్షల శిబిరం నిర్వహించడం జరిగింది. గ్రామంలోని గేదెలు మరియు ఆవులకు గర్భ నిర్ధారణ పరీక్షలు పశువైద్య అధికారి డాక్టర్ అభిషేక్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మానసశ్రీధర్, ఉపసర్పంచ్ రాజేశ్వర్ గౌడ్, విడిసి అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, గోపాల మిత్ర సూపర్ వైజర్ కృష్ణ, గోపాల మిత్ర రంజిత్, వెటర్నరీ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఆఫీస్ సబర్డినేట్ సతీష్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## “మన ఇసుక” వెబ్ సైట్ లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ) ఫిబ్రవరి 03.: ధర్పల్లి మండల ప్రజలకు ఇక నుంచి ఇసుక లబ్ధిదారులు ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన “మన ఇసుక” వెబ్ సైట్ ద్వార లాగిన్ చేసి ఇసుక పొందాలని మండల ప్రజలకు ధర్పల్లి మండల తహసిల్దార్ శాంత సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 612 రూపాయలు, ఇతరులకు 1173 రూపాయలు ఆన్ లైన్ ద్వార చెల్లించి ఇసుకను బుక్ చేసుకోవలన్నారు. లబ్ధిదారులకు ఏమైన సందేహాలు ఉంటే తహసిల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. అక్రమ ఇసుక తరలింపుకు చెక్ పెట్టడమే లక్ష్యమన్నారు. ఎవరైన అక్రమంగా ఇసుక, మొరం తవ్వకాలు చేపట్టినయెడల చట్టరీత్యా చర్యలు తీసుకొనబడును అని తెలిపారు.

# పరమేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి..

**ఔరాది రమేష్ ముదిరాజ్**



రాజేంద్రనగర్,ఫిబ్రవరి03 నేటి శుభోదయ: పరమేశ్వరుని కరుణ,కటాక్షాలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం భవానీకాలనీకి చెందిన ఔరాది రమేష్ ముదిరాజ్ అన్నారు.శివస్వాములు దీక్షలో భాగంగా పాదయాత్రగా నారాయణఖేడ్ జరాసంగం తుర్కవాడగామా నుంచి శ్రీశైలంకు సుమారు 300 మంది స్వాములు బయలుదేరారు.ఈ పాదయాత్ర బాలానగర్ లోని అమ్మపల్లి దేవాలయానికి చేరుకుంది.అక్కడ అమ్మవారిని,ఆ పరమేశ్వరుడిని స్వాములు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఔరాది రమేష్ ముదిరాజ్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శివ స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని తన సొంత నిధులతో ఏర్పాటు చేశారు.





ఈ శివదీక్షను గురుస్వామి వెంకటరమణరెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్రగా ప్రతియేడు కొనసాగుతుందన్నారు. శివస్వాములు, భక్తులు సుమారు 400 కిలో మీటర్ల పాదయాత్రను పది రోజుల పాటు కొనసాగిస్తారని,శ్రీశైలంలో స్వామిని దర్శించుకున్న అనంతరం పాదయాత్ర ముగుస్తుందన్నారు.ఈ పాదయాత్రలో శివ దీక్ష స్వాములు,భక్తులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా పంపిణీ

**– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో యూరియా పంపిణీ ఫర్టిలైజర్ యాప్ ద్వారా విజయవంతంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జనవరి, 29వ తేదీ నుండి యూరియా పంపిణి యాప్ ద్వారా జరుగుతుందని, ఈ వారం రోజుల్లో 25252 మంది రైతులు 108721 యూరియా సంచులను యాప్ ద్వారా బుక్ చేసుకున్నారని, 87350 సంచులను కొనుగోలు చేయడం జరిగిందని కలెక్టర్ అన్నారు. రైతులు ఈ యాప్ ద్వారా జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియాను వారి యొక్క పంట రకమును బట్టి, వారికున్న విస్తీర్ణాన్ని బట్టి జిల్లాలో ఏ డీలర్ వద్ద అయినా, ఏ సొసైటీలో అయినా అందుబాటులో ఉన్న యూరియాను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఒకసారి బుక్ చేసుకున్న తర్వాత 24 గంటల లోపు ఆ రైతు బుక్ చేసుకున్న డీలర్ దగ్గరికి వెళ్లి కొనుగోలు చేయవచ్చని అన్నారు. ఏదైనా పరిస్థితులలో 24 గంటల లోపు యూరియాను తీసుకోనట్లయితే ఆ యొక్క బుకింగ్ రద్దు అవుతుందని, మళ్లీ రైతులు బుక్ చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఇందులో పట్టాదారులు, పట్టా పుస్తకాలు లేని వారు, కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే వెసులుబాటు ఉందని కలెక్టర్ తెలిపారు. కౌలుదారులు అయితే వాళ్ళు ఎవరి దగ్గర అయితే కౌలుకు తీసుకున్నారో వారి యొక్క పట్టాదారు పాస్ బుక్ నెంబరు ద్వారా బుక్ చేసుకోవచ్చని, అయితే ఆ పట్టాదారు ఓటీపీ చెప్పాల్సి ఉంటుందని అన్నారు. ఈ యాప్ ను రైతులకు అలవాటు చేయటానికి, అవగాహన కల్పించడానికి ప్రతి ఔట్లెట్ దగ్గర వ్యవసాయ శాఖ ద్వారా ఒక వ్యక్తి ని నియమించడం జరుగుతుందని లేదా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి రైతులకు సహాయం చేయడం జరుగుతుందని అన్నారు. రైతులందరూ ఈ యాప్ ను వినియోగించుకొని యూరియాను కొనుగోలు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. డీలర్లు, సహకార సంఘాల వారు యాప్ లో మాత్రమే యూరియా అమ్మకాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రైతులు తమ యొక్క ఆండ్రాయిడ్ ఫోన్లో యాప్ ను ప్లే స్టోర్లో సులభంగా డౌన్లోడ్ చేసుకోవచ్చని, తద్వారా రైతులు ఏ విధమైన ఆందోళన, శ్రమ లేకుండా తమ విలువైన సమయాన్ని ఆదా చేసుకొని యూరియా కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. యాప్ అందుబాటులోకి రావడం ద్వారా జిల్లాలో ఏ ప్రాంతంలో ఎంత యూరియా అందుబాటులో ఉందనే సమాచారం రైతులందరికీ తెలియటం వల్ల రైతులు తమ ఇంటి వద్ద నుండే యూరియా ను బుక్ చేసుకొని 24 గంటల్లో కొనుగోలు చేస్తున్నారన్నారు. యాప్ తో క్యూ లైన్ లలో నిలబడే అవసరం లేదని, సమయం ఆదా అవుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రముఖులకు డైరీ అందజేత





ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా డైరీ ని జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కి , అడిషనల్ డిసిపి అడ్మిన్ రామనుజం కి, అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు కి, కమిషనరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చంద్రకళ కి , సిఐ స్వామి కిఅందజేయడం జరిగింది. అదే విధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నేలకొండపల్లి నందు ప్రిన్సిపాల్ పరంజ్యోతి కి, డిగ్రీ కళాశాల అధ్యాపకులు శ్రీనివాసరావు, వెంకటేశ్వర రెడ్డి, వెంకన్న, కళాశాల అధ్యాపకులు ఆచార్యులు అందరికీ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టిజిఓస్ ' రాష్ట్ర అధ్యక్షులు, టిజిజేఏసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులకు సంబంధించిన బకాయిలు పిఆర్ సి, హెల్త్ కార్డుకు,సిపి ఎస్ కు సంబంధించిన అంశాల పురోగతిని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేషు ప్రసాద్, జిల్లా కోశాధికారి సూరంపల్లి రాంబాబు, హౌస్ బిల్డింగ్ కోపరేటివ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.







# రాజానగరం నియోజకవర్గం దివాన్ చెరువు గ్రామ పరిసరాల్లో 'పెద్ద పులి' సంచారం..!!

**మంగళవారం రాత్రి ప్రయాణికులకు కనిపించిన 'పులి'..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం దివాన్ చెరువు గ్రామ పరిసరాల్లో పెద్దపులి సంచారం కలకలం రేపింది..! మంగళవారం రాత్రి స్థానిక కళ్యాణ మండపం వద్ద పులి రోడ్డు దాటుతున్న వీడియో వైరల్గా మారింది. గత 5రోజులుగా పులి భయంతో స్థానికులు బెంబేలెత్తిపోతున్నారు. కాగా అటవీశాఖ, పోలీసు అధికారులు పులిని పట్టుకునేందుకు గాలింపు ముమ్మరం చేసి, బోన్లు ఏర్పాటు చేస్తున్నారు. బీజాపూర్ సిటీ వైపు వెళ్లినట్లు గుర్తించిన అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఎప్పటికప్పుడు ప్రజలను, అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. స్థానిక ప్రజలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు కూడా తమ తమ సోషల్ మీడియాల్లో ఈ విషయంపై అలెర్ట్ గా స్పందిస్తున్నారు..







# రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొని రైతులతో ముఖాముఖి ముచ్చటించిన మంత్రి తుమ్మల

**యూరియా యాప్ పై సంతృప్తి వ్యక్తం చేసిన రైతులు**

**తేనెటీగల పెంపకంతో అధికాదాయము పొందుతున్న రైతులను, ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను అభినందించిన మంత్రి**

**రైతుల అవసరాల మేరకు రైతునేస్తంలో అంశం నిర్ణయము, దానికి తగ్గ రైతు అనుభవాలు, పొలాల నుండి ప్రత్యక్షంగా రైతులు వాటిని చూసేటట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించిన మంత్రి తుమ్మల**



హైదరాబాద్, నేటి శుభోదయ ::: మంగళవారం జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని రైతులతో ముఖాముఖి ముచ్చటించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన రైతులు తమ వ్యవసాయ అనుభవాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ పథకాల వల్ల పొందుతున్న ప్రయోజనాలను మంత్రితో పంచుకున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా రైతు శివ సమగ్ర వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించారు. అలాగే ఇఫ్కో కంపెనీ స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ కృపా శంకర్ నానో యూరియా వినియోగం, దాని ప్రయోజనాలు, సరైన వాడక విధానంపై రైతులకు సమగ్రంగా వివరించారు. పీజేటీఎస్ఏయూ నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ కిరణ్ బాబు, డాక్టర్ అరుణశ్రీ యాసంగి వరిలో వచ్చే పురుగులు, తెగుళ్లు, వాటి సమర్థవంతమైన యాజమాన్యంపై రైతులకు శాస్త్రీయంగా వివరించారు. కార్యక్రమంలో భాగంగా యూరియా యాప్ అమలుపై మంత్రి స్వయంగా రైతులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. యాప్ ద్వారా ఎరువుల సరఫరా పారదర్శకంగా, సులభంగా జరుగుతుండటంపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా యూరియా లభ్యత, సమయానికి సరఫరా వంటి అంశాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వారు తెలిపారు. తేనెటీగల పెంపకం చేస్తూ అధిక ఆదాయం సాధిస్తున్న జగిత్యాల జిల్లా పూడూరు గ్రామానికి చెందిన రైతు రామక్రిష్ణని, అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా లాభాలు పొందుతున్న రంగారెడ్డి జిల్లాకు చెందిన రైతు శివని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి వినూత్న వ్యవసాయ విధానాలను మరింత మంది రైతులు అనుసరించేలా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన కంది కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి రైతులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేంద్రాల వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభిస్తోందని, మధ్యవర్తుల బెడద తగ్గిందని రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో రైతుల అవసరాల మేరకు అంశాలను ముందుగానే నిర్ణయించాలి అని అధికారులకు సూచించారు. నిర్ణయించిన అంశాలకు అనుగుణంగా రైతుల అనుభవాలు, విజయగాథలను క్షేత్రస్థాయిలో -- పొలాల నుంచే ప్రత్యక్షంగా ఇతర రైతులు చూసేలా ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతు నేస్తం కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతున్న తీరును, రైతులకు చేరువయ్యేలా అధికారులు, శాస్త్రవేత్తలు చేస్తున్న కృషిని మంత్రి ప్రశంసించారు. అదే సమయంలో రైతుల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి, ఎక్కువ సంఖ్యలో రైతులు పాల్గొనేలా ముందస్తు ప్రచారం, సమన్వయం చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు రైతు నేస్తం వేదిక మరింత బలోపేతం కావాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ లో మరో అతి పెద్ద ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం

## పూర్తయిన పనులు, త్వరలోనే ప్రారంభం..?



అమరావతి, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం త్వరలోనే అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం విశాఖపట్నంలో మాత్రమే అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఉంది. త్వరలో రాష్ట్ర రాజధాని అమరావతిలో మరో పెద్ద క్రికెట్ స్టేడియం ప్రారంభం కానుంది. ఇప్పటికే పనులు పూర్తి కావొచ్చాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అమరావతిని విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం మరో చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. అమరావతిలో కొత్తగా ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంను అందుబాటులోకి తీసుకొస్తుంది. అమారావతిలోని నలలూరు దగ్గర అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం నిర్మాణం వేగంగా పూర్తవుతోంది. ప్రస్తుతం 90 శాతం పనులు పూర్తవ్వగా త్వరలో దీనిని ప్రారంభించనుంది.

### 24 ఎకరాల్లో స్టేడియం

24 ఎకరాల్లో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం నిర్మిస్తున్నారు. 34 వేల మంది ఇక్కడ ఒకేసారి కూర్చోవచ్చు. తాజాగా ఏపీ మున్సిపల్ శాఖ ఈ స్టేడియం నిర్మాణంపై కీలక అప్డేట్ ఇచ్చింది. ఏసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం పనులు వేగంగా జరుగుతున్నాయని, గుంటూరుకు 16 కిలోమీటర్లు, విజయవాడకు 13 కిలోమీటర్ల దూరంలో నవలూరు వద్ద స్టేడియం నిర్మాణం జరగుతుందని, 24 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుందని తెలిపింది. ఇందులో 34 వేల సీటింగ్ సామర్థ్యం ఉంటుందని స్పష్టం చేసింది. 90 శాతం పనులు పూర్తయ్యాయని, త్వరలోనే స్టేడియం ప్రారంభోత్సవం జరుగుతుందని పేర్కొంది.

### రూ.110 కోట్ల ఖర్చు

ఈ ఇంటర్నేషనల్ స్టేడియం నిర్మాణం కోసం రూ.110 కోట్లు ఖర్చు చేన్నట్లు ఏపీ మున్సిపల్ శాఖ తెలిపింది. ఈ స్టేడియంలో అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఇండోర్ నెట్స్ తో పాటు ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థ ఉంటుంది. వర్షం కురిసినా గంటలోనే మళ్లీ మ్యాచ్ నిర్వహించేలా లేటెస్ట్ డ్రైనేజీ వ్యవస్థ ఉంటుంది. ఇక సీటింగ్ పనులు ఇప్పటికే దాదాపుగా పూర్తయ్యాయి. ఇక ఫ్లడ్ లైట్లు, సెంట్రల్ ఏసీ, రంగులు, టైల్స్, ఎలక్ట్రిక్ పనులు పూర్తయ్యాయి. ఇక స్టేడియం బయట డ్రైనేజీ, ప్రహరీ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. త్వరలోనే మిగతా చిన్న చిన్న పనులు కూడా పూర్తి కానున్నాయి. ఆ తర్వాత అంతర్జాతీయ స్టేడియం అమరావతిలో అందుబాటులోకి వస్తుందని ఏపీ మున్సిపల్ శాఖ తెలిపింది. రంజీ మ్యాచ్ లతో పాటు ఇంటర్నేషనల్ మ్యాచ్ లు కూడా ఇక్కడ నిర్మించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం ఏపీలోని విశాఖపట్నంలో మాత్రమే ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం అందుబాటులో ఉందనే విషయం తెలిసిందే.

# తీర్థాల జాతరకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలి


**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఫిబ్రవరి 14 నుంచి ఫిబ్రవరి 18 వరకు 5 రోజుల పాటు మహాశివరాత్రి తీర్థాల జాతర నిర్వహణ**

**పారిశుధ్య నిర్వహణను ప్రాధాన్యతగా తీసుకోవాలి**

**భక్తుల కోసం అవసరమైన మేర సహాయక కేంద్రాలు ఏర్పాటు**

**మహాశివరాత్రి సందర్భంగా తీర్థాలలో నిర్వహించు జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా జాతర నిర్వహణకు విస్తృతంగా ఏర్పాటు చేయాలని, ప్రణాళిక ప్రకారం నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మంగళవారం తీర్థాల మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఫిబ్రవరి 14 నుంచి ఫిబ్రవరి 18 వరకు 5 రోజుల పాటు మహా శివరాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా తీర్థాలలో నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధ మయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా దాదాపు నాలుగు లక్షల మంది భక్తులు ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో ఉన్న సంగమేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకునే అవకాశం ఉందని, గతం కంటే భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైన మేర పారిశుధ్య కార్మికులను నియమించి ఆలయ ప్రాంగణం, జాతర పరిసరాలను నిరంతరాయంగా శుభ్రం చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్య కార్మికులకు డ్రెస్ కోడ్ ఉండాలని, మండల పంచాయతీ అధికారి పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షించాలని కలెక్టర్ అన్నారు. తగినంత బ్లీచింగ్ అందుబాటులో ఉంచాలన్నారు. జాతర సమయంలో, జాతర తర్వాత పారిశుధ్య చర్యలు చేపట్టాలని అన్నారు. జాతర సందర్భంగా ఉన్న 30 టాయిలెట్స్ బ్లాకులను రన్నింగ్ వాటర్ తో సహా అందుబాటులో ఉంచాలని, నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. తీర్థాల దేవాలయం వద్ద ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కలెక్టర్ తెలిపారు. భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న దృష్ట్యా అవసరమైన మేర బస్సుల సంఖ్య పెంచాలని, రద్దీగా ఉండే రూట్లలో అదనంగా బస్సులు నడపాలన్నారు. దేవస్థానం వద్ద క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, స్నాన ఘట్టాల వద్ద రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ ద్వారా భక్తులకు త్రాగునీటి వసతి కల్పించాలని కలెక్టర్ సూచించారు. జాతర సందర్భంగా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో 4 ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి వైద్య శిబిరంలో వైద్యాధికారులు పారామెడికల్ సిబ్బందినీ సరిపోను ఓఆర్ఎస్, అత్యవసర మందులతో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. రెండు 108 వాహనాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఫైర్ ఇంజన్ కావాల్సిన పరికరాలు, సిబ్బందితో జాతరలో అందుబాటులో ఉంచాలన్నారు. పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. అన్ని శాఖల అధికారులు సిబ్బంది సహాయ సహకారంతో విధులు నిర్వహించాలని, భక్తులకు ఇబ్బందులు కలకుండా అవసరమైన మేర సైన్ బోర్డులు, ఎంట్రీ, ఎగ్జిట్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. అన్ని శాఖల అధికారులతో కంట్రోల్ రూం ఏర్పాటుచేయాలని, తప్పిపోయిన, భక్తులకు సూచనలకు మంచి పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటుచేయాలని అన్నారు. మహాశివరాత్రి జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ఆయా శాఖలకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జాతరలో వసతుల కల్పనకు కలెక్టరేట్ నుండి 10 లక్షల రూపాయల చెక్కును ఆలయ ఏవో కు కలెక్టర్ అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, తీర్థాల ఆలయ ఏవో కె. వేణుగోపాల్, విద్యుత్ డి ఇ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# చిన్నారుల కంటికి.. ప్రభుత్వ రక్ష

## ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం, ఫిబ్రవరి 3 :పాఠశాల విద్యార్థులు చిన్న వయసులోనే కంటి సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని, దృష్టి లోపాలను ఆదిలోనే గుర్తిస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. మంగళవారం స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహించిన కంటి పరీక్షల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువులో వెనుకబడకుండా ఉండాలంటే కంటి చూపు ప్రధానమని, ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత వైద్య సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం 'విద్యార్థులను చేర్పించండి - వారి తలరాతలు మార్చండి' అనే గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమ వివరాలను జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ ఎస్. పుష్పలత వెల్లడించారు. జిల్లాలోని 30 మండలాల్లో గల 855 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 1.08 లక్షల మంది విద్యార్థులకు స్క్రీనింగ్ పూర్తి చేసినట్లు తెలిపారు. 18 ప్రత్యేక బృందాల ద్వారా నిర్వహించిన ఈ పరీక్షల్లో 5,595 మందికి దృష్టి లోపాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ ప్రక్రియలో 1,082 మంది ఉపాధ్యాయులకు ముందస్తుగా శిక్షణ ఇవ్వడం వల్ల క్షేత్రస్థాయిలో పరీక్షలు వేగంగా సాగాయని వివరించారు. దృష్టి లోపాలు ఉన్నట్లు తేలిన 5,550 మంది విద్యార్థులకు ఈ నెలాఖరులోగా ఉచితంగా నాణ్యమైన కళ్లద్దాలను పంపిణీ చేస్తామని జిల్లా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. అనిత తెలిపారు. తీవ్ర సమస్యలు ఉండి శస్త్రచికిత్స అవసరమైన 11 మంది విద్యార్థులకు 'ఎన్టీఆర్ వైద్య సేవ' ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేయించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎం.ఈ.ఓలు ఎన్. కృష్ణ, సుజాత, అర్బన్ మెడికల్ ఆఫీసర్ ప్రత్యూష, ప్రధానోపాధ్యాయులు డి.ఎస్.వి. భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీముఖలింగేశ్వరుని ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

## ఫిబ్రవరి 15 నుంచి 18 వరకు మహాశివరాత్రి వేడుకలు




శ్రీకాకుళం,ఫిబ్రవరి 03: శ్రీముఖలింగ క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తితో కలిసి ఆయన ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జలుమూరు మండలం శ్రీముఖలింగంలో ఫిబ్రవరి 15 నుంచి 18 వరకు నాలుగు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయని, చివరి రోజు చక్ర తీర్థ స్నానాలు మధ్యాహ్నం 12 గంటల నుంచి నిర్వహిస్తామన్నారు. గతంలో జరిగిన లోపాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి ఏర్పాట్లు పక్కాగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భక్తుల దర్శనానికి సంబంధించి క్యూలైన్లు, బారికేడ్ల ఏర్పాటులో ఎక్కడా జాప్యం జరగకూడదని సూచించారు. వంశధార నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు వీలుగా తగినంత నీటి నిల్వ ఉంచాలి. తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, జనరేటర్ల సౌకర్యం ఉండాలి. విద్యుత్ వైరింగ్‌ను ముందే తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉత్సవాల సమయంలో పారిశుధ్యం ప్రధాన సమస్యగా మారకుండా తగినంత మంది కార్మికులను నియమించాలని జిల్లా పంచాయతీ అధికారికి కలెక్టర్ సూచించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న తుప్పలను తొలగించాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. అత్యవసర వైద్య సేవల కోసం 104, 108 వాహనాలను సిద్ధంగా ఉంచాలని, ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ.. చక్రతీర్థ స్నానాల రోజు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎస్పీ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. క్షేత్ర పరిసరాల్లో సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేస్తున్నామని, నదిలో గజ ఈతగాళ్లను నియమిస్తున్నామని చెప్పారు. భారీ సంఖ్యలో పోలీసు బలగాలను మోహరిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లక్ష్మణమూర్తి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్, ఆలయ ఈవో ఏడుకొండలు, డీపీఓ భారతి సౌజన్య, ఇన్చార్జి ఆర్డీవో జయదేవీ, ఆర్ అండ్ బి ఎస్ఈ సత్యనారాయణ సత్యనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనిత, ఫైర్ ఆఫీసర్ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# సిక్కోలు నీటి పారుదల ప్రాజెక్టులకు మహర్దశ : అరవల రవీంద్ర



శ్రీకాకుళం, ఫిబ్రవరి 04 : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు పక్షపాతి అని వంశధార ప్రాజెక్ట్ కమిటి చైర్మన్ అరవల రవీంద్ర తెలిపారు. గురువారం నాడు అమరావతిలో జరగనున్న నీటి సంరక్షణ, భద్రత, భవిష్యత్తు అంశాలలో సాగునీటి సంఘాల పాత్ర అనే కార్యక్రమంలో పాల్గొనేందుకు శ్రీకాకుళం జిల్లా నుండి అరవల రవీంద్ర ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యవర్గ సభ్యులు, అధికారులు పయనమయ్యారు. ఈ నేపథ్యంలో మీడియాతో వంశధార ప్రాజెక్ట్ కమిటి చైర్మన్ అరవల రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో మాదిరిగానే.. శ్రీకాకుళం జిల్లాలో సైతం గత ప్రభుత్వ పాలనలో నీటిపారుదల వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిందని.. రైతు పక్షపాతి చంద్రబాబు ముఖ్యమంత్రిగా భాధ్యతలు తీసుకున్న తరువాత ప్రస్తుతం పరిస్థితులు కుదుటపడ్డాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడుల సహకారంతో.. నిరంతరం.. జిల్లాలో ప్రాజెక్టుల పరిస్థితులను జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్తున్నామని అన్నారు. తద్వారా ఇప్పటికే పలు ప్రాజెక్టులకు సంబంధించి భారీగా నిధుల కేటాయింపు, నిర్వహణ సంబంధ సహకారాలు అందుతున్నాయని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో తన పరిధిలోని వంశధార ప్రాజెక్ట్ కమిటితో పాటు, వివిధ సాగునీటి సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున గురువారం జరిగే కార్యక్రమానికి హాజరుకానున్నామని అన్నారు. జిల్లాలో ప్రాజెక్టుల గత, ప్రస్తుత పరిస్థితులను వివరిస్తూ.. భవిష్యత్ లో రాష్ట్ర ప్రభుత్వం నుండి అందాల్సిన తోడ్పాటును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సమీక్షలో వివరిస్తామని తెలిపారు. గురువారం జరగబోయే ఈ సమావేశానికి శ్రీకాకుళం జిల్లా నుండి వంద మందికి పైగా సాగునీటి సంఘాల ప్రతినిధులు, అధికారులు హాజరు కానున్నట్టు స్పష్టం చేశారు.

# వాతావరణ పర్యవేక్షణకు ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలు

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, ఫిబ్రవరి 03: ఖచ్చితమైన, రియల్ టైమ్ వాతావరణ పర్యవేక్షణ కోసం ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలు నిరంతర డేటాను అందిస్తాయని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. మంగళవారం ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలోని ఏపీ ట్రాన్స్ కో కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాన్ని (ఏడబ్ల్యూఎస్) కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలు ఆర్టీజీఎస్ కు అనుసంధానం అయ్యాయన్నారు. ఈ కేంద్రం ద్వారా వర్షపాతం, నేలలో తేమ, వాతావరణ పీడనం, గాలి, ఉష్ణోగ్రత వంటి వివరాలు ఆటోమేటిక్ గా ఆన్లైన్ లో నమోదు అవుతాయని తెలిపారు. తుఫాను లాంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ముందస్తు హెచ్చరికలు జారీ చేయడానికి, వ్యవసాయ ప్రణాళికలు రూపొందించడానికి సంబంధిత వాతావరణ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కేంద్రానికి సంబంధించిన యంత్రాల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని, ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సిపిఓ భారతి, డివైఎస్ఓ భాస్కర్, రామాంజనేయులు, ఏ ఎస్ ఓ సరళ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# "సంపూర్ణత అభియాన్ - 2.0" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్. చెరుకూరి "సంపూర్ణత అభియాన్ - 2.0" కార్యక్రమ ప్రారంభోత్సవంలో పోస్టర్ల ఆవిష్కరణ

## ఫిబ్రవరి నుండి ఏప్రిల్ వరకు మూడు నెలల పాటు వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు




వై ఎస్ ఆర్ కడప, ఫిబ్రవరి 3 : ఆకాంక్ష జిల్లాల లక్ష్య సాధనలో భాగంగా.. "సంపూర్ణత అభియాన్ - 2.0" నిర్దేశించిన ఇండికేటర్లను అన్ని ప్రామాణికాల్లో వంద శాతం సాధించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబందిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సభాభవన్ క్యాంప్ కార్యాలయంలో ఆకాంక్షిత జిల్లా,బ్లాకు స్థాయికి సంబంధించి మూడు నెలల పాటు నిర్వహించే "సంపూర్ణతా అభియాన్ 2.0" కార్యక్రమ ప్రారంభోత్సవ సన్నాహాలు,ఆకాంక్ష జిల్లా, బ్లాకులలో కార్యాచరణ ప్రణాళికపై సంబంధిత శాఖల అధికారులతో




జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... "సంపూర్ణతా అభియాన్ 2.0" ఫోకస్ ఇండికేటర్లయిన ఆరోగ్యం, పోషణ,విద్య,వ్యవసాయం మరియు సంబంధిత రంగాల సేవలలో మెరుగుదల కోసం ఆయా ఇండికేటర్లపై ప్రత్యేక దృష్టి సారించాలల్సి ఉంటుందన్నారు. నీతీ ఆయోగ్ చేపట్టిన "సంపూర్ణత అభియాన్ 2.0" ముఖ్య ఉద్దేశ్యం మేరకు 6 అంశాల్లో రానున్న మూడు నెలల కాలంలో (28 జనవరి 2026 నుండి 14 ఏప్రిల్ 2026 వరకు) 100% సంతృప్తికర స్థాయిలో జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలలో ఆకాంక్ష జిల్లా మరియు ఆకాంక్ష బ్లాకుల స్థాయిలో ఆయా ఇండికేటర్లలో సేవల మెరుగుపై విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన సదస్సులలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సంబందిత శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలను తప్పకుండా భాగస్వామ్యం చేయాలన్నారు.

గత ఏడాది జిల్లాలో చేపట్టిన "సంపూర్ణతా అభియాన్ 1.0" కార్యక్రమాన్ని నీతీ ఆయోగ్ సూచించిన...

1) వైద్యం మరియు ఆరోగ్య రంగంలో ప్రెగ్నంట్ ఉమెన్ సమస్యలు

2) బాలింత తల్లుల పోషకాహర సమస్యలు.

3) ఎడ్యుకేషన్ లో మౌలిక సదుపాయలు.

4) వ్యవసాయములో సాయిల్ హెల్త్ కార్డులు పంపిణి.

5) గ్రామీణాభివృద్ధి రంగాలలో సా౦ఘా గ్రూపులకు బ్యాంకు రుణాలు అందజేయుట...

మొదలైన ప్రామాణికాలలో జిల్లాలో 100% పైగా ఆకాంక్ష జిల్లాల లక్ష్యాన్ని సంతృప్తి కరంగా అధిగమించ గలిగామన్నారు. నీతీ ఆయోగ్ ఎంపిక చేసిన అన్ని ఇండికేటర్లలోని అన్ని ప్రామాణికాల్లో జాతీయ స్థాయిలో వైఎస్ఆర్ కడప జిల్లా 76.3 పాయింట్లు అధిక్యతలో 100% లక్ష్యాన్ని అధిగమించడం జరిగిందని, ఈ విషయాన్ని మనం గుర్తుచేసుకోవడం అభినందనీయం అన్నారు. అదే స్ఫూర్తితో "సంపూర్ణతా అభియాన్ 2.0" కార్యక్రమాన్ని కూడా విజయవంతంగా నిర్వహించేందుకు.. ఆకాంక్ష జిల్లా, బ్లాకుల పరిధిలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది లక్ష్య సాధన దిశగా అడుగు లేయాలని సూచించారు. 4వ తేదీన ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం, 11వ తేదీన ఇంటర్నేషనల్ గర్ల్ చైల్డ్ డే.. ఇలా ఈ మూడు నెలల్లో వచ్చే ప్రత్యేక రోజుల సందర్భాలను పురస్కరించుకుని సంబందిత శాఖలు సంపూర్ణతా అభియాన్ 2.0 కార్యక్రమంలో సూచించిన ఇండికేటర్లలో 100% లక్ష్యాన్ని సాధించేలా ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు.

యాస్పిరేషన్ డిస్ట్రిక్ట్ లెవల్స్ లో సూచించిన ఇండికేటర్లు..

1. పుట్టినప్పుడు శిశువుల బరువు నిష్పత్తిని గుర్తించడం

2. పిల్లలకు తల్లిపాలు ఇస్తున్న తల్లులకు తగినంత ఆహారం అందించే అంశం (6 నుండి 23 నెలలు)

3. ఒక నెలలో కనీసం ఒక సారి ఎసూచీణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నివేదించబడిన అంగన్‌వాడీ కేంద్రాల సంఖ్య

4. జిల్లాలోని మొత్తం పాఠశాలలలో.. తగిన సంఖ్యలో బాలికల టాయిలెట్ సౌకర్యాలున్న పాఠశాలల శాతం

5. పశువులు, పెంపుడు, పోషణ టీకాలు వేసిన జంతువుల శాతం

యాస్పిరేషన్ బ్లాక్ లెవల్స్ లో సూచించిన ఇండికేటర్లు..

1. ఐసిడిఎస్ కార్యక్రమం కింద క్రమం తప్పకుండా అనుబంధ పోషకాహారాన్ని తీసుకుంటున్న (6 నెలల నుండి 6 సంవత్సరాల వయస్సు) పిల్లల శాతం

2. రిపోర్టింగ్ నెలలో ~ాఔజలో చేరిన పిల్లల సామర్థ్యాన్ని కొలవడం

3. క్రియాత్మక టాయిలెట్‌తో పనిచేసే ~ాఔజ శాతం

4. తాగునీటి సౌకర్యంతో పనిచేసే ~ాఔజ శాతం

5. మొత్తం పాఠశాలల సంఖ్యతో పోలిస్తే బాలికల టాయిలెట్ సౌకర్యం ఉన్న పాఠశాలల శాతం

6. పశువుల టీకాలు వేసిన జంతువుల శాతం

ఆరోగ్యం, పౌష్టికాహారం గురించి ప్రస్తావిస్తూ... ప్రపంచంలోనే అత్యంత పోషక విలువలున్న మునగ చెట్టు ఆకును ప్రతి ఇంటిలోను రోజువారీ ఆహారంలో భాగస్వామ్యం అవ్వాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం "సంపూర్ణతా అభియాన్ 2.0" కార్యక్రమాల నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పించే పోస్టర్లను జిల్లా కలెక్టర్... జేసీ, సంబందిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా, రాష్ట్ర రైతు సేవా కేంద్రాలు, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్ బాబు, సిపిఓ హజరతయ్య, జడ్పీ సిఈఓ ఓబులమ్మ, డిఎంఅండ్ హెచ్ఓ డా. నాగరాజు, ఐసిడిఎస్ పిడి రమాదేవి, డిఈఓ శంషుద్దీన్, ఎల్డిఎం జనార్దనం, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల జిల్లా అధికారులు చంద్రా నాయక్, శ్రీనివాసులు, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మీ, సంబంధిత శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు, ఎడిపి యంగ్ ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొన్నారు.

# తీరని ద్రోహం చేసిన జగన్ రెడ్డి నేడు దీక్షల పేరుతో డ్రామాలు

## కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భూపేష్ సుబ్బరామిరెడ్డి



కడప జిల్లా/జమ్మలమడుగు ఫిబ్రవరి 03: మైలవరం జలాశయంలో నీటిని పరిశీలించిన భూపేష్ సుబ్బరామి రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమకు ఐదేళ్ల పాటు తీరని ద్రోహం చేసిన జగన్ రెడ్డి నేడు దీక్షల పేరుతో డ్రామాలకు తెరతీశారు. 19 నెలల చంద్రబాబు పాలనలో దాదాపు 8 వేల కోట్లు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం ఖర్చు చేశారు. రూ.3,780 కోట్లు ఖర్చు చేసి హంద్రీనీవా పనులు పూర్తి చేశారు. దాదాపు 190 రోజుల్లో 40 టీఎంసీల నీటిని తరలించి రికార్డు సృష్టించారు. దాదాపు 6 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే హంద్రీనీవాను రూ.3870 కోట్లతో పూర్తి చేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాయలసీమలోని



అన్ని సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు జలకళతో కళకళలాడుతున్నాయి. దాదాపు 464 టీఎంసీల నిల్వ సామర్థ్యానికి గాను నేడు 366 టీఎంసీల నీరు రాయలసీమ ప్రాజెక్టుల్లో నిల్వచేసి రికార్డ్ సృష్టించారు. 1983లో అన్న ఎన్టీఆర్ సీఎంగా రాయలసీమ కరువు సమస్యకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా చర్యలు ప్రారంభిస్తే... ఆ లక్ష్యాన్ని పూర్తి చేసే దిశగా చంద్రబాబు ప్రాజెక్టులను రూపకల్పన చేసి, అమలు చేశారు. తెలుగు గంగ ప్రాజెక్టు, హంద్రీ నీవా సుజల ప్రవంతి, గాలేరు నగరి సుజల ప్రవంతి, వెలుగోడు రిజర్వాయర్, కేసీ కెనాల్, ఎస్ఆర్బీసీ, అవుకు, బ్రహ్మసాగర్ వంటి ప్రతి ప్రాజెక్టు వెనుక ఎన్టీఆర్, చంద్రబాబు గార్ల సంకల్పం నిబద్ధతే కనిపిస్తాయి.రాయలసీమకు వైఎస్ఆర్, జగన్ చేసింది శూన్యం:

కృష్ణా నదిలో మిగులు జలాలు కోరబోమని వైఎస్ఆర్ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు లేఖ రాసి రాయలసీమ రైతుల గొంతు కోస్తే... అప్పర్ భద్ర నిర్మిస్తున్నా జగన్ పట్టించుకోలేదు. కృష్ణా జలాల్లో 512 టీఎంసీల నీటిని కేసీఆర్ తో ఒప్పించి సంతకం చేయించి చంద్రబాబు సాధిస్తే... సెక్షన్ 3పై చర్చించేలా జగన్ రెడ్డి అపెక్స్ కౌన్సిల్ లో వాదనలు వినిపించకుండా రాష్ట్రానికి ద్రోహం చేశారు. నేడు తెలంగాణ ప్రభుత్వం నీటి కేటాయింపులపై డిమాండ్ చేస్తుందంటే జగన్ నిర్లక్ష్యపు దోరణే కారణం. ఐదేళ్ల పాలనలో 102 సాగునీటి ప్రాజెక్టులను జగన్ రెడ్డి రద్దు చేసి సీమన ఎడారి చేశాడు. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి ఎలాంటి అనుమతులు లేకపోయినా రూ.3,825 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించి రూ.900 కోట్ల మట్టి పనులు చేసుకొని బిల్లులు చెల్లించుకున్నారు. 2020లో ఎన్‌జిటి ఆదేశాలు పనులు నిలిచిపోయాయి. జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో రూ.12 లక్షల కోట్ల బడ్జెట్ లో సీమకు రూ.2 వేల కోట్లే ఖర్చు చేశారు. 2014-19 లో చంద్రబాబు ప్రభుత్వం రూ.12,011 కోట్లు, ఈ 19 నెలల్లో రూ.8 వేల కోట్లు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేస్తోంది. జగన్ ఇసుక దోపిడీకి అన్నమయ్య ప్రాజెక్టుకు కొట్టుకుపోయి 39 మంది ప్రాణాలు కోల్పోయారు. ఫించా డ్యామ్ దెబ్బతింది. అలగనూరు బ్యాకేజీ జలాశయం గట్టు క్రిందికి కుంగి పోయింది. సెప్టెంబర్ 2021 నుండి నీటి విడుదల ఆపివేయబడింది. గాలేరు-నగరి ప్రాజెక్టుకు కీలకమైన గోరుకల్లు జలాశయం నిర్వహణ ప్రమాదంలో పడింది. 5 సంవత్సరాలలో ఒక రూపాయి కూడా జగన్ రెడ్డి విడుదల చేయలేదు. అవుకు జలాశయం నిర్వహణను గాలికొదిలేశారు. ప్రాజెక్టు మరమ్మతులకు నిధులు ఇవ్వకపోవడంతో తుంగభద్ర డ్యామ్ 19వ క్రెస్ట్ గేట్లు కొట్టుకుపోయాయి.కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు గారి చొరవతో క్రాష్ ప్రోగ్రామ్ లాగా పనులు చేసి కేవలం 5 రోజుల్లో గేట్లను మరమత్తు చేయించారు. ఈ చర్య ద్వారా సుమారు 40 టీఎంసీల నీటిని కాపాడగలిగాం. ప్రస్తుత తుంగభద్ర క్రెస్ట్ గేట్ల రిమోట్ కంట్రోల్ సిస్టమ్ పనులు రూ.54.42 కోట్లతో కొనసాగుతున్నాయి.



ప్రతి సంవత్సరం గోదావరిలో సముద్రంలో కలిసిపోతున్న సుమారు 3000 టీఎంసీల నీటిలో నుండి 200 టీఎంసీల నీటిని ఎత్తిపోయడం ద్వారా రాయలసీమ శాశ్వత అవసరాలను తీర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. బొల్లాపల్లి జలాశయానికి 173 టీఎంసీల నీటిని నిల్వ చేయగల సామర్థ్యం కలిగి ఉండి, రాయలసీమ భవిష్యత్ అవసరాలను తీర్చడమే కాకుండా, రాయలసీమను రతనాల సీమగా చేయడమే చంద్రబాబు లక్ష్యం అన్నారు.

# పశు వసతి గృహాలకు స్థల సేకరణ చేపట్టాలి

నంద్యాల, ఫిబ్రవరి 03 :- జిల్లాలో ప్రమాదాల వల్ల గాయపడిన జంతువుల సంరక్షణ కోసం అవసరమైన పశు వసతి గృహాల ఏర్పాటుకు తగిన స్థల సేకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జిల్లా జంతు సంరక్షణ చట్టం కింద ఏర్పాటైన డిస్ట్రిక్ట్ సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రూయెల్టీ టు యానిమల్స్ (డీఎస్పీసీఏ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గోవింద నాయక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, డిపిఓ లలితాబాయి, డిఈఓ జనార్దన్ రెడ్డి, జంతు సంరక్షణ కమిటీ సభ్యులు లక్ష్మినారాయణ, అఖిల, బసవరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పశువుల ఆహార సరఫరా, గోశాలల నిర్వహణ, వీధి శునకుల నియంత్రణకు అవసరమైన నిధుల సమీకరణపై సమగ్ర, వ్యూహాత్మక ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో సుమారు 30 వేల వీధి కుక్కలు ఉన్నాయని, వీటి కారణంగా నందికొట్కూరు, బనగానపల్లె, బేతంచర్ల మండలాల్లో కుక్కల కాటుతో చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జంతువుల జనన నియంత్రణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని, ముఖ్యంగా వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ మరియు వాక్సినేషన్ కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జంతు సంరక్షణ కమిటీ సభ్యులు లక్ష్మినారాయణ, అఖిల మాట్లాడుతూ, వాక్సినేషన్ కోసం పట్టుకున్న కుక్కలను తిరిగి అదే వీధిలో వదిలేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే స్టెరిలైజేషన్ గన్స్ వినియోగం, వాక్సినేషన్ ప్రక్రియ వేగవంతం చేయడం, అక్రమ గోవధశాలల



నిర్మూలన దిశగా కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్, అక్రమ కార్యకలాపాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కమిటీ సభ్యుడు బసవరాజు మాట్లాడుతూ, నంద్యాల పట్టణంలో వివిధ ప్రాంతాల్లో అక్రమ గోవధ మరియు నందుల వధశాలలు కొనసాగుతున్నాయని తెలిపారు. మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గాంధీనగర్ నుంచి రైల్వే లైన్ వరకు ప్రతి శనివారం ఉదయం ఐదు అక్రమ వధశాలలు పనిచేస్తున్నాయని, రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జోసెఫ్ కాన్వెంట్ సమీపంలో ప్రతి శనివారం రాత్రి అక్రమ గోవధ జరుగుతోందని వివరించారు. అలాగే ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని నడిగడ్డ ప్రాంతంలో సుమారు 12 అక్రమ వధశాలల్లో గర్భంతో ఉన్న గోవులను కూడా బహిరంగంగానే వధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాంద్ బాడ ప్రాంతంలో రోజూ రోడ్డుపై గోమాంసం విక్రయం జరుగుతోందని, ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో, ప్రభుత్వ ఆసుపత్రి పక్కన, పెద్ద కూరగాయల మార్కెట్ వద్ద కూడా అక్రమ వధశాలలు కొనసాగుతున్నాయని, వీటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. స్వయంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అంతకుముందు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి జంతు సంరక్షణ చట్టం కింద ఏర్పడిన కమిటీ యొక్క నియమ నిబంధనలు, విధి నిర్వహణ వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభ్యులకు వివరించారు.

## వెస్ట్‌బ్యాంక్‌లో కొనసాగుతున్న హింసాకాండపై యుఎన్ఆర్‌డబ్ల్యుఎ ఆగ్రహం



జెరూసలెం : వెస్ట్‌బ్యాంక్‌లో కొనసాగుతున్న భయంకరమై హింసాకాండపై ఐక్యరాజ్యసమితి ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ ప్రాంతంలో నిశ్శబ్ద యుద్ధం జరుగుతోందని సోమవారం హెచ్చరించింది. 2023 అక్టోబర్ నుండి వెయ్యిమందికి పైగా ప్రజలు, వారిలో మూడవ వంతు మైనర్లు మరణించారని ఐక్యరాజ్యసమితి పాలస్తీనా శరణార్థుల సహాయ సంస్థ (యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ) కమిషనర్ జనరల్ ఫిలిప్పి లాజారినీ పేర్కొన్నారు. ఇజ్రాయిల్ స్థిరనివాసులు ఈప్రాంతంలో దాడులను కొనసాగిస్తున్నారని హెచ్చరించారు. ప్రపంచవ్యాప్తంగా గాజాపై దృష్టి కేంద్రీకరించినప్పటికీ, వెస్ట్ బ్యాంక్‌లో అంతర్జాతీయ మానవతా చట్టం పట్ల తీవ్ర నిర్లక్ష్యం సాధారణీకరించబడిందని, మరింత తీవ్రతరం కాకముందే దీన్ని ఆపాలని ఎక్స్‌లో పేర్కొన్నారు. తూర్పు జెరూసలెంలోని తమ కార్యాలయాన్ని ఇజ్రాయిల్ సైన్యం కూల్చివేయడం, నిప్పుపెట్టడంతో పాటు అదనంగా ప్రాథమిక అవసరాలైన నీరు, విద్యుత్‌ను నిరోధించిందని మండిపడింది. ఆ ప్రాంతంలో తమ సేవలు కొనసాగిల్సిన అవసరం ఉందని సంస్థ ఉద్ఘాటించింది. జెరూసలెం గవర్నరేట్‌లోని అల్-ఐజరియా నగరం చుట్టూ బైపాస్ రోడ్ నిర్మాణాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించడం .. ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో ఇజ్రాయిల్ దాడి క్రమంగా పెరగాన్ని సూచిస్తుందని పాలస్తీనియన్ నేషనల్ అథారిటీ జనవరి 28న హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈ వలసవాద చర్య ప్రాదేశిక విచ్ఛిన్నతను మరింత తీవ్రతరం చేయడానికి మరియు పాలస్తీనా ప్రజలను ఒంటరిగా చేయడానికి బెదిరించే విస్తృత ప్రణాళికలో భాగమని అధికారులు హెచ్చరించారు. పాలస్తీనా ప్రజలపై కొనసాగుతున్న యుద్ధం చట్రంలో ఈ విధానాలు ప్రమాదకరమైన వ్యూహాన్ని కలిగి ఉన్నాయని పాలస్తీనా నేత నబిల్ అబు రుదెనెహ్ ఖండించారు. పాలస్తీనియన్ కమ్యూనిటీలను వేరు చేయడం, వేర్వేరు మార్గాలను వినియోగించాలని వారిపై ఒత్తిడి తీసుకురావడం మరియు ప్రధాన రవాణా మార్గాలను అడ్డుకోవడం ఈ రహదారి నిర్మాణం ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు.

## ప్రధాని మోడీ రాజీపడ్డారు : రాహుల్‌గాంధీ




న్యూఢిల్లీ : అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంది. ఈ విషయంపై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ప్రధాని మోడీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన అమెరికాతో రాజీపడ్డారని, అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం ద్వారా దేశాన్ని అమ్మేస్తారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. 'మోడీ గారు కంగారుపడ్డారు. గత కొన్ని నెలలుగా నిలిచిపోయిన (అమెరికా -- భారతదేశం) వాణిజ్య ఒప్పందంపై నరేంద్ర మోడీ నిన్న రాత్రే సంతకం చేశారు. ఈ ఒప్పందం గురించి ఆయనపై తీవ్ర ఒత్తిడి ఉంది. ఈ ఒప్పందం వల్ల నరేంద్ర మోడీ ఇమేజ్ దెబ్బతినే అవకాశం ఉంది. ఇక్కడ ప్రధాన విషయం ఏమిటంటే.. మన ప్రధానమంత్రి రాజీ పడ్డారు. దీనిపై ప్రజానీకం ఆలోచించాలి' అని అన్నారు. అలాగే సభలో మొదటిసారి.. లోక్‌సభ ప్రతిపక్షనేతని రాష్ట్రపతి ప్రసంగంపై మాట్లాడటానికి అనుమతించలేదు. నరేంద్రమోడీ ఈ వాణాజ్య ఒప్పందంలో మీ కష్టాన్ని అమ్మేశారు. ఎందుకంటే ఆయన రాజీపడ్డారు. ఆయన దేశాన్ని కూడా అమ్మేశాడు. ఇప్పుడు నరేంద్రమోడీజీ భయపడుతున్నాడు. ఎందుకంటే ఆయన ఇమేజ్‌ని రూపొందించినవారే.. ఇప్పుడు ఆ ఇమేజ్‌ను బద్దలు కొడుతున్నారు అని రాహుల్ మీడియాతో అన్నారు. ఈ విషయంపై మీడియా.. 'మోడీ ఎందుకు రాజీపడ్డారని' మీరు భావిస్తున్నారు అని మీడియా రాహుల్‌ని ప్రశ్నించగా.. అమెరికాలో అదానీజీపై ఓ కేసు ఉంది. నిజానికి అది మోడీ జీ మీద కూడా ఉంది. ఎపిస్టిన్ ఫైల్స్ అమెరికా ఇంకా విడుదల చేయని మరిన్ని విషయాలు ఉన్నాయి. దానివల్ల కూడా మోడీపై ఒత్తిడి ఉంటుంది. ఈ రెండు విషయాల వల్ల మోడీ ఒత్తిడికి గురై రాజీపడ్డారని నా అభిప్రాయం. దేశం దీనిని అర్థం చేసుకోవాలి' అని రాహుల్ అన్నారు.

## తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరిగాయి ..!



అమరావతి : తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. యూఎస్ ఫెడ్‌కు కొత్త ఛైర్మన్ నియామకం, సీఎంఈ మార్జిన్‌ను పెంచడం, గరిష్ఠాల వద్ద భారీ ప్రాఫిట్ బుకింగ్ కారణంగా ఈ రెండు లోహాల ధరలు భారీగా పతనమైన సంగతి తెలిసిందే. దీన్ని అవకాశంగా తీసుకుని మదుపర్లు దీర్ఘకాలిక వ్యూహంతో కొనుగోళ్లకు దిగడంతో వీటికి మళ్లీ డిమాండ్ ఏర్పడింది. దీంతో అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో బంగారం ఔన్సు 4,887 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. వెండి 85.98 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దీంతో దేశీయంగానూ ఈ రెండు లోహాల ధరలు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 10 గ్రాముల మేలిమి పసిడి ధర రూ.1.56 లక్షల వద్ద కొనసాగుతుండగా.. కిలో వెండి ధర రూ.2.74 లక్షలు పలుకుతోంది. సోమవారం ధరలతో పోలిస్తే బంగారం దాదాపు రూ.6 వేలు పెరగ్గా.. వెండి రూ.20 వేలకు పైగా పెరిగింది. కమొడిటీల ట్రేడింగ్ జరిగే ఎంసీఎక్స్‌లోనూ 10 గ్రాముల బంగారం ఏప్రిల్ కాంట్రాక్టు ధర రూ.1.51 లక్షల వద్ద ట్రేడవుతుండగా.. కిలో వెండి రూ.2.60 లక్షల వద్ద కొనసాగుతోంది.

## 'ఏపీలో రాష్ట్రపతి పాలన విధించండి'




ఢిల్లీ: ఏపీలో కూటమి ఆటవిక పాలనను వ్యతిరేకిస్తూ వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ ఎదుట ధర్నా చేపట్టింది. మంగళవారం ఉదయం వైఎస్సార్‌సీపీ ఎంపీలు ఫ్లెక్సీలతో ఆందోళనకు దిగారు. ఏపీ శాంతి భద్రతల వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని.. అవసరమైతే రాష్ట్రపతి పాలన విధించాలని నినాదాలు చేశారు. ఏపీలో ఆటవిక పాలన కొనసాగుతోంది. ప్రతిపక్ష నేతల ఇళ్లపై దాడులు పరిపాటిగా మారాయి. కేంద్రం వెంటనే జోక్యం చేసుకోవాలి. శాంతి భద్రతలను పరిరక్షించాలి. రాష్ట్రపతి పాలన విధించాలి అని వైఎస్సార్‌సీపీ ఎంపీలు కేంద్రాన్ని కోరారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో ప్రతీకార రాజకీయాలు మొదలయ్యాయి. వైఎస్సార్‌సీపీ నేతలను లక్ష్యంగా చేసుకుని.. అక్రమ కేసులు, అరెస్టులు చేయించడమే కాదు.. హత్యలకూ పాల్పడుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా వదలడం లేదు. ఈ క్రమంలోనే.. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ నివాసాలపై అధికార టీడీపీ దాడులు చేసింది. ఈ జంగిల్ రాజ్‌పై చట్టబద్ధంగా, అహింసా పద్ధతుల్లో వైస్సార్‌సీపీ పోరాటాన్ని ప్రారంభించింది. ఇప్పటికే ఈ పరిస్థితులను కేంద్ర హోం శాఖ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లింది వైఎస్సార్‌సీపీ. త్వరలో హోంమంత్రి అమిత్ షాను కలసి పరిస్థితులను ఆయనకు వివరించాలని భావిస్తోంది.

# ఏ రంగు ఉప్పు మంచిది?

### రంగు మారినా ఉప్పదనం మారదు!
### పింక్, బ్లాక్, వైట్.. సాల్ట్ ఏదైనా ఒకటే
### ఏదైనా తగిన మోతాదులోనే తీసుకోవాలి
### జాతీయ పోషకాహార సంస్థ చెబుతున్నదిదే




తెల్ల ఉప్పు.. లేత గులాబీ రంగు.. నల్ల ఉప్పు.. ఇలా ఇప్పుడు మార్కెట్లో అనేక రకాల ఉప్పులు వస్తున్నాయి. వీటిలో ఏది మంచిది? ఏది ఎక్కువ తీసుకోవాలి? ఏది తక్కువ తీసుకోవాలి? సగటు మనిషి రోజూ ఎంత ఉప్పు తింటే మంచిది? సోడియంతో పాటు పొటాషియం ఎంత నిష్పత్తిలో తీసుకోవాలో తెలుసా? ఈ అంశాలపై జాతీయ పోషకాహార సంస్థ ఏం చెబుతోంది? సాధారణంగా మనకు మార్కెట్‌లో అందుబాటులో ఉండే ఉప్పు రెండు రకాలు. సముద్రపు నీటి ద్వారా తయారయ్యేది ఒకటి. భూగర్భ నిక్షేపాల నుంచి సేకరించినది రెండోది. ఇదే రాక్ సాల్ట్. సముద్రపు నీటిని తీరప్రాంతాల్లోని ఉప్పు కయ్యల్లో నిల్వచేసి ఎండగడితే నీరు ఆవిరై ఉప్పు తయారవుతుంది. ఈ ముడి ఉప్పును 'ఉప్పు కల్లు' అంటారు.

### ఉప్పు ఏదైనా ఒకటే -- ఎన్ఐఎన్

భారతీయ వైద్య పరిశోధనా మండలికి చెందిన జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) జారీ చేసిన ఆహార మార్గదర్శకాల ప్రకారం ఉప్పు ఏదైనా ఒకటే. సముద్రపు తెల్లని ముడి ఉప్పుతో ఎడిబుల్ సాల్ట్, టేబుల్ సాల్ట్ లేదా సోడియం క్లోరైడ్ తయారు చేస్తారు. వీటిలో ఏ ఉప్పు అయినా పోషక విలువల్లో పెద్ద తేడా ఉండదు. శుద్ధి చేసిన ఉప్పు, శుద్ధి చెయ్యని ఉప్పు.. ఈ రెండు రూపాల్లో మనకు ఉప్పు దొరుకుతుంది. శుద్ధి చేసిన ఉప్పులో దాదాపు 99% స్వచ్ఛత ఉంటుంది. ముడి కల్లు ఉప్పు సుమారు 96% స్వచ్ఛతతో ఉంటుంది. తెల్లని ముడి ఉప్పును శుద్ధి చేసి సన్నటి రవ్వగా మార్చి, అయోడిన్ చేర్చి, గడ్డకట్టకుండా ఉంచే పదార్థాన్ని కలిపితే టేబుల్ సాల్ట్ సిద్ధమవుతుంది. ఉప్పులో సాధారణంగా సోడియంతో పాటు మెగ్నీషియం, కాల్షియం, ఇనుము, గంధకం, నత్రజని వంటి సూక్ష్మపోషకాలు ఉంటాయి.

### ఇలా తయారుచేస్తారు

సాధారణ తెల్లని శుద్ధి చేసిన లేదా శుద్ధి చెయ్యని ముడి ఉప్పుతో పాటు ప్రత్యేక వంటకాలకు లేదా ప్రత్యేక సందర్భాల్లో రాక్ సాల్ట్‌ను ఉపయోగిస్తుంటారు. రాతి నుంచి తయారయ్యే రాక్ సాల్ట్‌లో రెండు రకాలు ఉన్నాయి: లేత గులాబీ రంగు ఉప్పు, నల్ల ఉప్పు. వీటిలో స్ఫటికాల పరిమాణం, రంగు, వాసన వేరుగా ఉంటాయి. పింక్ సాల్ట్‌ను వివిధ రకాల సుగంధ ద్రవ్యాలు, బొగ్గు, విత్తనాలు, చెట్ల బెరడు వంటి వాటిని కలిపి ఎక్కువ కాలం నిల్వ చేస్తే నల్ల ఉప్పు తయారవుతుంది. ఏ రకమైన ఉప్పులోనైనా సోడియం స్థాయి దాదాపు ఒకేలా ఉంటుంది. రక్తపోటు తగ్గాలంటే అది ఏ ఉప్పు అయినా సరే పరిమితంగానే వాడుకోవటం ఉత్తమం.

### రోజుకెంత తీసుకోవాలి?

ఎన్ఐఎన్ ఆహార మార్గదర్శకాల ప్రకారం..

ఒక వ్యక్తి రోజుకు 5 గ్రాములకు మించకుండా అయోడిన్ కలిపిన ఉప్పు తీసుకోవచ్చు.

మనం రోజుకు 400 గ్రా. కూరగాయలు, 100 గ్రా. పండ్లు తింటే 0.5 గ్రా. వరకు సోడియం వస్తుంది. కాబట్టి, రోజుకు 4.5 గ్రాములకు మించకుండా ఉప్పు తీసుకుంటే సరిపోతుంది.

### శాస్త్రీయంగా నిరూపితం కాలేదు

పింక్ సాల్ట్ ఖేవ్రా సాల్ట్ మైన్ నుంచి వస్తుంది. బ్లాక్ సాల్ట్ అగ్నిపర్వత మూలాల నుంచి వస్తుంది. వీటి నాణ్యత ప్రాసెసింగ్ స్థితిగతులపై ఆధారపడి ఉంటుంది. వాటి ఉత్పత్తి మూలాలు వేరు కాబట్టి సముద్రపు నీటి ద్వారా ఉత్పత్తి అయ్యే సాధారణ తెల్ల ఉప్పుతో పోల్చితే వాసన, రుచి మాత్రమే భిన్నంగా ఉంటాయి. అన్ని రకాల టేబుల్ సాల్ట్‌లో కనీసం 97--99% సోడియం క్లోరైడ్ ఉంటుంది. పోషకాహార దృక్కోణం నుంచి చూస్తే అన్ని రకాల లవణాలు సాధారణ ఉప్పుతో సమానంగానే ఉంటాయి. పింక్, బ్లాక్ సాల్ట్ వల్ల అదనపు ఆరోగ్య ప్రయోజనాలుంటాయన్న వాదనలు ఇప్పటివరకు శాస్త్రీయంగా నిరూపితం కాలేదు.


# పోరాటానికి సిద్ధం చేసే సైకో ఆంకాలజీ

## వరల్డ్ క్యాన్సర్ డే

'నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ ప్రివెన్షన్ అండ్ రీసెర్చ్'2024 అధ్యయనం ప్రకారం మన దేశంలో 25 లక్షల మంది క్యాన్సర్‌తో పోరాడుతున్నారు. గత ముప్పై ?ప ఏళ్లలో క్యాన్సర్ బాధితుల సంఖ్య 24 శాతం పెరగడమే ఇంత భారీ సంఖ్యకు కారణం. అయితే క్యాన్సర్ నయం చేయడంలో వైద్యంతో పాటు మనసును దృఢం చేయడం కూడా చాలా ముఖ్యం అంటున్నారు సైకో అంకాలజిస్ట్‌లు. క్యాన్సర్ పోరాటంలో బాధితునికి సైకో ఆంకాలజిస్ట్‌లు అందించే సహాయం ఏమిటి? 'ఇటీవల మా అధ్యయనం ఏం చెబుతున్నదంటే క్యాన్సర్ ట్యూమర్‌తో పాటు మనసుకు కూడా వైద్యం చేయడం వల్ల క్లినికల్‌గా మంచి ఫలితాలు వస్తాయని. ఆంకాలజీ విభాగంలో సైకాలజీ ఇక ఎంత మాత్రం ఆప్షనల్ కాదు. తప్పనిసరి అవసరం' అన్నారు న్యూఢిల్లీలోని ఎంఓసి క్యాన్సర్ కేర్ సెంటర్ వైద్యుడు డాక్టర్ నిఖిల్ హింతాని. 'అందుకే దేశంలోని క్యాన్సర్ సెంటర్లలో సైకో ఆంకాలజిస్ట్‌ల సంఖ్య క్రమంగా పెరుగుతోంది' అన్నారాయన. క్యాన్సర్ బారిన పడటం ఎవరికైనా కుంగదీసే విషయమే. క్యాన్సర్ నిర్ధారణ అయ్యాక ప్రతి పేషంట్‌కు తనవైన భావోద్వేగ సవాళ్లు ఉంటాయి. వాటిని ఎదుర్కొనడంతో పాటు వ్యాధిని ఎదుర్కొనాలి... ఈ రెంటి సమన్వయానికి కౌన్సిలింగ్ తప్పనిసరి అంటున్నారు క్యాన్సర్ నిపుణులు. అందుకే ఇప్పుడు క్యాన్సర్ మీద పోరాటంలో సైకో ఆంకాలజిస్ట్‌ల ప్రాధాన్యం పెరిగింది.

### ఎవరీ సైకో ఆంకాలజిస్టులు?

క్యాన్సర్ వ్యాధికి చికిత్స అందించే నిపుణులను 'ఆంకాలజిస్టు' అంటారని తెలిసిందే. ఆ విభాగంలోనిదే ఈ 'సైకో--ఆంకాలజీ'. సైకాలజీలో మాస్టర్స్ లేదా పిహెచ్‌డి చేసి, సైకో ఆంకాలజీని ప్రత్యేకంగా అధ్యయనం చేసిన వారు 'సైకో ఆంకాలజిస్ట్‌లు'గా విధులకు సిద్ధమవుతారు. ఆంకాలజిస్ట్‌లతోటి, పేషంట్స్‌తోటి సమన్వయం చేసుకుంటూ పేషంట్ మనసుకు స్వాంతన ఇస్తూ వారిలో ధైర్యం నూరి పోయడం, క్యాన్సర్‌ను గెలవగలననే భరోసాను ఇవ్వడం వీరి ప్రధాన పని.



### క్యాన్సర్ నయమైన వారికీ అండగా..

క్యాన్సర్ నయమైన తర్వాత కూడా క్యాన్సర్ విజేతలకు అనేక ఆందోళనలు ఉంటాయి. చికిత్స వల్ల వారి శరీరంలో అనేక మార్పులు వస్తాయి. వాటిని తట్టుకోలేక కొందరు కుంగి పోతుంటారు. అటువంటి వారికీ 'సైకో--ఆంకాలజీ' అండగా ఉంటుంది. తిరిగి మేలైన జీవితాన్ని ఎలా ప్రారంభించాలో, ఎలా సహజంగా జీవించాలో నేర్పుతుంది. మానసిక ప్రశాంతత, ఆరోగ్య సూత్రాలు, ఒత్తిడి లేని జీవనాన్ని పాటించేలా సూచనలు చేస్తారు సైకో--ఆంకాలజిస్టులు. క్యాన్సర్ నయం కాగానే అంతా మామూలై పోయిందని చాలామంది భావిస్తుంటారు. అక్కడి నుంచే అసలైన సవాళ్లు మొదలవుతాయని నిపుణులు అంటున్నారు. ఆ మార్పులకు అనుగుణంగా వారిని సంసిద్ధం చేయడం అత్యవసరమని, దానికి 'సైకో-- ఆంకాలజీ' తోడ్పడు తుందని అంటున్నారు.

### దశాబ్ద కాలంగా 'సైకో--ఆంకాలజీ'పై పెరుగుతున్న అవగాహన

మనదేశంలో ఎక్కువగా రొమ్ము, గొంతు, ఊపిరితిత్తుల క్యాన్సర్ బాధితులు ఉన్నారు. ఇందులో పురుషులు, స్త్రీలు బాధితులుగా ఉంటారు. వీరిలో ఒక్కొక్కరి ఒక్కో నేపథ్యం. పేద, మధ్యతరగతి ప్రజలు క్యాన్సర్ బారిన పడితే ఇక ఆ కుటుంబంలో నెలకొనే ఆందోళన గురించి చెప్పనక్కర్లేదు. ఈ క్రమంలో క్యాన్సర్‌కు గురైన వారు ధైర్యంగా ఉంటే మిగిలినవారూ ధైర్యాన్ని కూడగట్టుకుంటారు. అందుకు 'సైకో--ఆంకాలజీ' కీలక భూమిక పోషిస్తుంది. గత పదేళ్లుగా దీనిపై అవగాహన పెరుగుతోంది. 'క్యాన్సర్‌ని ఎదుర్కొవడం మాత్రమే కాదు, జీవితంలో ఎదురయ్యే ప్రతి సవాలునూ ఎదుర్కునేలా వారిని సిద్ధం చేయడమే మా బాధ్యత' అంటున్నారు 'సైకో-- ఆంకాలజిస్టులు'.

### మానసిక ధైర్యమే కొండంత అండ

సైకో ఆంకాలజీలో పేషంట్‌కు అవసరాన్ని బట్టి 'కాగ్నిటివ్ బిహేవియరల్ థెరపీ', 'స్ట్రెస్ రిడక్షన్ టెక్నిక్స్', 'యాక్సెప్టెన్స్ అండ్ కమిట్‌మెంట్ థెరపీ', 'స పోర్టివ్ ఎక్స్‌ప్రెసివ్ థెరపీ', 'సైకో థెరపీ', 'ఫ్యామిలీ అండ్ కపుల్స్ థెరపీ', 'ట్రామా ఇన్‌ఫార్మ్‌డ్ థెరపీ'... వంటి అనేక థెరపీలు సైకో ఆంకాలజిస్ట్‌లు అందిస్తారు. ఎన్ని మందులు ఉన్నా వైద్యులు ఇచ్చే భరోసా వారిలో కొండంత బలాన్ని నింపుతుంది. క్యాన్సర్ మీద ఉన్న అనేక అ పోహల కారణంగా ఈ వ్యాధికి గురైన వారు తీవ్ర మానసిక వేదనతో పాటు చుట్టూ ఉన్న వారి జాలిచూపులు, చికిత్స సమయంలో నొప్పి, తమకేమవుతుందోనన్న ఆందోళన, డబ్బు కోసం కుటుంబ సభ్యులు పడే ఆరాటం.. వీటన్నింటితో సతమతం అవుతుంటారు. సైకో--ఆంకాలజిస్టులు వారితో మాట్లాడి బతుకు మీద ఆశ కలిగించేందుకు ప్రయత్నిస్తారు.

# అనిశ్చితిలో ఆచితూచి...

ప్రపంచమంతటా అనిశ్చితి అలుముకున్న తరుణంలో పెద్దగా జనాకర్షణల జోలికి పోకుండా, ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలకు పెద్ద పీట వేసే గత సంప్రదాయాలకు భిన్నంగా, ఆచితూచి వేసిన అంచనాలతో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం 2026--27 బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. వరసగా తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టి రికార్డు సృష్టించిన ఆమె... స్థిరంగా ముందుకు సాగుతున్న ఆర్థిక వృద్ధిని అదే స్థాయిలో ముందుకు నడిపించేందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకూ, తయారీరంగ పరిశ్రమల పెంపునకూ తోడ్పడే ప్రతిపాదనలు తీసుకొచ్చారు. ఈ బడ్జెట్‌లో కూడా ఏవో అద్భుతాలుంటాయని ఎప్పటిలాగే మధ్యతరగతి, వ్యాపార వర్గాలు ఆశించిన మాట వాస్తవమే అయినా ఇప్పుడున్న పరిస్థితుల్లో నేల విడిచి సాము మంచిది కాదన్న ధోరణినే కనబరిచారు. అవసరమైనచోట్ల వెసులుబాట్లకు కూడా చోటిచ్చారు. 17 రకాల క్యాన్సర్ ఔషధాలపై కస్టమ్స్ సుంకాన్ని పూర్తిగా ఎత్తివేయటం అందులో ఒకటి. వ్యక్తిగత వినియోగానికి దిగుమతి చేసుకునే వస్తువుల కస్టమ్స్ సుంకాన్ని 10 శాతం మేర తగ్గించటం కూడా మంచి నిర్ణయం. మూలధన వ్యయం ఈసారి రూ. 12.22 లక్షల కోట్ల వరకూ ఉండాలన్నది బడ్జెట్ లక్ష్యం. నిరుటి ప్రతిపాదన రూ. 10.96 లక్షల కోట్లతో పోలిస్తే ఇది ఎక్కువే. మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో దీన్ని వ్యయం చేయటానికి సంకల్పించారు. పర్యవసానంగా హైవేలూ, సరుకు రవాణా కారిడార్లూ, ఓడరేవులు, జాతీయ జల రవాణా మార్గాలు, పట్టణప్రాంత ప్రజా రవాణా తదితర రంగాలు బహుముఖంగా విస్తరిస్తాయి. ఇదంతా దక్షిణాది రాష్ట్రాల్లో పరిశ్రమల విస్తరణకూ, ఉద్యోగాల కల్పనకూ ఎంతగానో దోహద పడుతుంది. పెంచిన ఈ మూలధన వ్యయాన్ని రాష్ట్రాలు వడ్డీరహిత రుణాలు పొంది, పెట్టుబడులు పెట్టడానికి వినియోగిస్తామని చెప్పారు. దానికే పరిమితమైతే లక్ష్యసాధనకు ఎంతమాత్రం సరిపోదు. తయారీ రంగంలో ఫార్మా, సెమీ కండక్టర్లు, రసాయనాలు, రేర్ ఎర్త్ మ్యాగ్నెట్లు, భారీ యంత్రాలు, క్రీడా పరికరాలు, రసాయనాలు తదితరాల ఉత్పత్తి సామర్థ్యం పెంపునకు చేసిన ప్రతిపాదనలు సైతం మెచ్చదగ్గవే. అయితే ప్రస్తుతం అన్ని రంగాలనూ ఏలుతున్న ఏఐ ఆధారిత సాంకేతికత ఇక్కడ కూడా గణనీయంగా ఉంది. అందువల్ల ఈ రంగాలు తీసుకు రాబోయే ఉద్యోగకల్పనపై మరీ ఆశ



పెట్టుకోనవసరం లేదు. విచక్షణారహితంగా సుంకాలు విధించే అమెరికా ధోరణి వల్ల ప్రైవేటు మదుపుదారులు ఉత్సాహంగా ముందుకొచ్చే అవకాశాలు తక్కువ. ఈ బడ్జెట్‌లో మెచ్చదగ్గ ప్రతిపాదన కర్బన ఉద్గారాల నియంత్రణకు దోహదపడే సాంకేతికతలకై వచ్చే అయిదేళ్లలో రూ. 20,000 కోట్ల వ్యయం చేస్తామని చెప్పటం! స్వచ్ఛ ఇంధనానికి తోడ్పడే ఈ ప్రతిపాదనకు మరింత కేటాయిస్తే బాగుండేది. అలాగే కార్బన్ డై ఆక్సైడ్ తొలగింపునకూ, దాన్ని నిల్వ చేసి ఉత్పత్తులకు తోడ్పడటానికీ అవసరమైన పరిశోధనలకు ప్రోత్సాహం ఇవ్వటంపై కూడా దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. మన వృద్ధి రేటు దాదాపు 7 శాతం ఉంది. ద్రవ్యోల్బణం సైతం అదుపులో ఉంది. విదేశీ మారక నిల్వలకు కూడా లోటు లేదు. కానీ దాదాపు అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలూ పడుతూ లేస్తూ సాగుతున్న క్రమంలో, అంతర్జాతీయంగా అంత సానుకూల వాతా వరణం కనబడని స్థితిలో జాగ్రత్తగా అడుగులేయటం మంచిదే. ద్రవ్యలోటు జీడీపీలో 4.4 శాతం మించనీయరాదన్న గత బడ్జెట్ లక్ష్యాన్ని సాధించటంలో విజయం సాధించి నట్టేనని గణాంకాలు చెబుతున్నాయి. దీన్ని ఈ ఆర్థిక సంవత్సరంలో మరింత తగ్గించి 4.3 శాతానికి పరిమితం చేస్తామని నిర్మలా సీతారామన్ చెబుతున్నారు. కానీ అంతర్జాతీయంగా పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో పొదుపు మంత్రాన్ని పఠించటం అంత సులభం కాదు. తయారీరంగ పరిశ్రమల విస్తరణ ఉపాధి కల్పనకు తోడ్పడి,ప్రజల్లో కొనుగోలుశక్తిని పెంచుతుంది. ఆ దిశగా ప్రయత్నించటానికి ఈ బడ్జెట్ ప్రతిపాద నలు దోహదపడతాయనే చెప్పాలి. ఎంతో ఆచితూచి, జాగ్రత్తగా అడుగులేసిన ఈ బడ్జెట్ చూడటానికి నిరాశ కలిగించవచ్చుగానీ... ఈ అనిశ్చితిలో దూకుడుగా పోకుండా భయ భక్తులతో మెలగటమే క్షేమదాయకం.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620